మొజాయిక్ (గత వారం పత్రికల్లో విశేషాలు)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం



మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం




: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 277 పేజీలు: 16 వెల: 6.50


# రాష్ట్రంలో 3 మెగా సిటీలు



### క్లస్టర్‌వారీ విధానంలో పారిశ్రామికాభివృద్ధి

### 15 ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధికి చర్యలు

### పెట్టుబడుల సదస్సుకు ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపనలు

### 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సిఎం చంద్రబాబు

### రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు, 85,870 ఉద్యోగాలకు ఎస్ఐపిబిలో ఆమోదం

**విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు తీసుకోవడంతో పాటు అవి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పరిశ్రమల కోసం అవసరమైన భూములు, విద్యుత్ లభ్యత కూడా ఉండేలా చూడాలని సిఎం సూచించారు. శుక్రవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 26 పరిశ్రమలకు సంబంధించిన ప్రతిపాదనల్ని ఎస్ఐపిబి ఆమోదించింది. వీటి ద్వారా రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా 85,570 ఉద్యోగాలు దక్కనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 16 నెలల్లో జరిగిన 12 ఎస్ఐపిబి సమావేశాల ద్వారా మొత్తంగా రూ.8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05,870 ఉద్యోగాలు రానున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చేలా చూడటం అధికారుల బాధ్యత. పెట్టుబడిదారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుని సమయం వృధా కాకుండా తక్షణం ఆమోదం తెలియచేయాలి. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన పరిశ్రమలు, ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిశ్రమల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండాచూడాలి. క్షేత్రస్థాయిలో ఆయా పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులను త్వరిత గతిన వచ్చేలా శ్రద్ధ పెట్టాలి. గతపాలకులు భూమి కేటాయించినా ఇప్పటికీ ప్రారంభంకాని ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయో సమీక్షించాలి. ఏ ప్రాజెక్టులైనా నిర్మాణ పురోగతి లేకపోతే అనుమతులు

>>2



శుక్రవారం వందేమాతరంగీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక స్టాంపును విడుదల చేసిన ప్రధాని మోడీ

## భరతమాత ఆరాధన మంత్రం 'వందేమాతరం'

### 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక స్టాంపును విడుదల చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 7:** వందేమాతరం గేయం మన చిరకాలస్వప్నం లాంటిదని, ఒక ధృఢ సంకల్పానికి బీజం వేసిందని, ఒక నిత్యపఠనమే పరమావధిగా ఉన్న మంత్రమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భరత మాత ఆరాధన సాధన అని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని ఇవి దేశప్రజలకు ఎంతో ప్రేరణనిస్తాయని మోడీ అన్నారు. వందే

>>2

## వి.కావేరి ట్రావెల్స్ యజమాని అరెస్టు

### బస్సు దగ్ధం కేసులో ఎ2 ముద్దాయిగా వినోద్ కుమార్

**కర్నూలు, నవంబరు 7, ప్రభాతవార్త :** ట్రావెల్స్ బస్సు దగ్ధం కేసులో వేమూరి కావేరి ట్రావెల్స్ యజమాని వేమూరి వినోద్ కుమార్‌ను శుక్రవారం కర్నూలు పోలీసులు అరెస్టుచేశారు. 2025 అక్టోబర్ 24వ తేదీ తెల్లవారుజామున 3 గంటల సమయంలో కర్నూలుజిల్లా ఉలిందకొండ పీఎస్ పరిధిలోని కల్లూరు

>>2

## ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా

### సాస్కి నిధుల సాయంతో పల్లెపండుగ-2: డి.సిఎం పవన్

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన మంచి నీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాల న్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని పవన్ కల్యాణ్ వెల్లడించారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటా యని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పను ల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటిం చాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు.జియో రూరల్ రోడ్ మేనే జ్మెంట్ సిస్టం ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమా చారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కి నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని



శుక్రవారం పల్లె పండగ 2.0, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకాలపై సమీక్షిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

>>2

## అమరావతికి రూ.7,500 కోట్ల భారీ ఆర్థిక సహకారం

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, నవంబరు 7:** ప్రజారాజధాని అమరావతి అభివృద్ధి పనులు శరవేగంగా జరిగేలా "నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ సంస్థ (ఎన్ఎబిఎఫ్ఐడి) సంస్థ రూ.7,500 కోట్ల రుణాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(ఏపీ సిఆర్డిఏ)కు మంజూరు చేసింది. ఈ రుణం ద్వారా రాజధాని నగరంలోని ముఖ్యమైన నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయి.రుణం మంజూరుకు సంబంధించిన పత్రాలను శుక్రవారం అమరావతిలో నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సామ్యూల్ జోసెఫ్, ఎన్ఎబిఎఫ్ఐడి బ్యాంకు అందించే రుణాలు ప్రాజెక్ట్ ఫైనాన్స్ విభాగ వైస్ ప్రెసిడెంట్ కె.దినేష్, ఏపీ సిఆర్డిఏకమిషనర్ కె.కన్నబాబుకు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి డా.పొంగూరు నారాయణ పాల్గొన్నారు. అమ రావతి నిర్మా ణానికి లభించిన ఈ యొక్క ఆర్థిక సహకారం ద్వారా రాజధాని నిర్మాణ అభివృద్ధి పనులు వేగంగా జరగనున్నాయి.ప్రజారాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి మోలిక సదుపాయాలతో తీర్చిదిద్దడంలో ఎన్ఎబిఎఫ్ఐడి అందజేసిన ఆర్థిక సహకారం ముఖ్యమైనదిగా పరిగణించబడుతోంది.




ఇక్కడ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.
376 నాణ్యతా చెక్ పాయింట్లు
ధృవీకరించబడిన కారు వివరాలు*
1 సంవత్సరం వరకు వారంటీ మరియు 3 ఉచిత సేవలు*
*నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి. Verified Car History మరియు Warranty కేవలం True Value చే ధృవీకరించబడిన కార్లపై మాత్రమే వర్తిస్తుంది. ఉచిత సేవలు లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తాయి. గ్లాస్ పై నలుపు ఛాయలు లైటింగ్ ప్రభావం వలన కలిగింది. ఉపయోగించిన చిత్రాలు కేవలం ఉదాహరణ లక్ష్యాలు కోసం మాత్రమే.
TRUE VALUE CERTIFIED
సందేహాలు కోసం 1800 102 1800కి కాల్ చేయండి | లేదా www.marutisuzukitruevalue.comని సందర్శించండి.
**Visakhapatnam: Varun Motor - Siripuram**: 9966739777, **Pendurthi:** 7799224440 **Gajuwaka:** 8886020044, **Muralinagar:** 9052267733 | **Jayabheri Automotives Maddilapalem** : 8008333557, **Gopalapatnam** :7780636899 | **Srikakulam: Varun Motor** : 8886521999 | **Vizianagaram: Jayabheri Automotives** : 8886662205 | **Rajahmundry: SB Motor(Auto nagar)** : 9885173738 | **Varun Motors(Hukumpeta)** : 8886616717 | **Kakinada: SB Motor** : 8886661920.

8-11pg2exHMNWJQER.qxd:8-11pg2exHMNWJQER.qxd 1/1/02 7:48 AM Page 1



# రాష్ట్రంలో 3 మెగాసిటీలు

>> రద్దు చేయాలి. ఎల్రక్ట్రానిక్ పార్కు ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలి. భవిష్యత్తులో ఎల్రక్ట్రానిక్ రంగంలో విస్తృతమైన అవ కాశాలు ఉన్నాయి. చిప్, సెమీ కండక్టర్లు, డ్రోన్ వంటి పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో సుమారు 15 పారిశ్రా మిక జోన్లను ఏర్పాటు చేసుకుని క్లస్టర్ వారీ విధానంతో పారిశ్రామి కాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సా హకాలు ఇస్తుంది. ఇలాంటి వాటిని గుర్తించి ప్రమోట్ చేయాలి. కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలు కొంచెం ఆల స్యమైనా రాష్ట్ర ప్రభుత్వం వైపు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించగలమని చూడాలి. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సా హకాలను సంప్రదింపులు జరి పుదాం. పారిశ్రామిక అవసరాల నిమిత్తం పరిశ్రమలకు విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. కేంద్రంతో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలించాలి. ఇక ప్రభుత్వం కూడా పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేసి కోవాలి. అలాగే ఎపిఐఐసి ప్రైవేట్ ల్యాండ్ ఓనర్లు తమ భూములను పరిశ్రమలకు, కంపెనీలకు ఇవ్వడానికి ముందుకు వస్తే.. అలాంటి వారిని ప్రోత్సహించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**మెగా సిటీలు... మాస్టర్ ప్లాన్లు:** రాష్ట్రంలో మూడు మెగా సిటీలు అభివృద్ధి చేయాలి. అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను మెగా సిటీగా అభివృద్ధి చేయాలి. అలాగే తిరుపతి, అమరావతి నగరాలను కూడా మెగా సిటీలు చేయాలి. ఇప్పటికే అమరావతికి మాస్టర్ ప్లాన్ ఉంది. విశాఖ, తిరుపతి మెగా సిటీలకు కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చూడాలి. ఈ మేరకు టూరిజం, ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖలు సమన్వయం చేసుకుని ఈ మెగా సిటీలు అభివృద్ధి జరిగేలా చూడాలి. అలాగే వీటికి టౌన్ షిప్స్ ఇంటిగ్రేషన్ జరగాలి, నివాసయోగ్యమైన నగరాలుగా తీర్చిదిద్దాలి. గూగుల్ డేటా సెంటర్ వల్ల విశాఖకు మరిన్ని కంపెనీలు, పరిశ్రమలు రానున్నాయి. భవిష్యత్తులో విశాఖకు వచ్చే కంపెనీలకు భూ లభ్యత ఉండేలా చూసుకోవాలి. టూరిజం అభివృద్ధికి ఆతిథ్య రంగాన్ని ప్రోత్సహించాలి. ప్రముఖ బ్రాండ్లకు చెందిన హోటళ్లు నిర్మించేలా చూడాలి. రాష్ట్రంలో మూడు ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయి. దీనికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు చేసుకోవాల్సి ఉంది. ఈ మేరకు మూడు కారిడార్లకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తాం. బీచ్ టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేయాలి" అని సీఎం చెప్పారు.

**పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించాలి:** ఈ నెల, 14, 15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను సూచించారు. ప్రస్తుతం ఎస్ఐపిబి ఆమోదించిన పరిశ్రమల్లో వేగంగా శంకుస్థాపనలు జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. దీనితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖల మంత్రులు ఆయా జిల్లాల్లో పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తామని తెలిపారు. ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇక ఇటీవల తాను జరిపిన విదేశీ పర్యటనల్లో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులను భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించినా.. వారు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారు.. అలాగే భాగస్వామ్య సదస్సుకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని వివరించారు.

విశాఖలో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టిజి భరత్, నారా యణ, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, బిసి జనా ర్ధన్ రెడ్డి, వాసం శెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **12వ ఎస్ఐపిబి సమా వేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు:** రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ రూ.202 కోట్లు, 436 మంది ఉద్యోగాలు, ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్లు, 1,000 మందికి ఉద్యోగాలు, ఎన్ఎపిఎస్ఏపిఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,081 కోట్లు, 600 మందికి ఉద్యోగాలు, క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ రూ.1,154 కోట్లు, 1500 మందికి ఉద్యోగాలు,ఎస్ఏఐఎస్ వెంచర్స్ ఎల్ఎల్పీ రూ.550కోట్లు, 1130 మందికి ఉద్యోగాలు,ఇండిఛిప్ సెమీ కండక్టర్స్ లిమిటెడ్ రూ.22,976 కోట్లు, 1241 మందికి ఉద్యో గాలు, ఫ్లూయంట్‌గ్రిడ్ లిమిటెడ్ రూ.150 కోట్లు, 2,000 మందికి ఉద్యోగాలు,మధర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ రూ.110 కోట్లు, 700 మందికి ఉద్యోగాలు, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.115 కోట్లు, 2000 మందికి ఉద్యోగాలు,కె.రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,172 కోట్లు, 9,681 మందికి ఉద్యోగాలు,విశాఖ రియల్టీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,200 కోట్లు, 30వేల మందికి ఉద్యోగాలు,ఎ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూ షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.119కోట్లు, 2,000 మందికి ఉద్యోగాలు,ఎస్ఏఇఎల్ సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ రూ.1728 కోట్లు, 860 మందికి ఉద్యోగాలు,నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ రూ.7972 కోట్లు, 2,700 మందికి ఉద్యోగాలు,మైరా బే వ్యూ రిసార్ట్స్ రూ.157 కోట్లు, 980 మందికి ఉద్యోగాలు, విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.51 కోట్లు, 750 మందికి ఉద్యోగాలు, సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1247 కోట్లు, 1,100 మందికి ఉద్యోగాలు, సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ రూ.8570 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు, వాల్యున్ ల్యాబ్స్ ప్రైవేట్‌లిమిటెడ్ రూ.1682 కోట్లు, 415 మందికి ఉద్యోగాలు,ఎవిఎమ్ మెటల్స్ అండ్‌మెటీరియల్స్ లిమిటెడ్ రూ.44,000 కోట్లు, 3000మందికి ఉద్యోగాలు, వాసంగ్ ఎం టర్ ప్రైస్ రూ.898 కోట్లు, 17,645 మందికి ఉద్యోగాలు,విల్లాను లిమిటెడ్ రూ.240 కోట్లు, 588 మందికి ఉద్యోగాలు, సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.1,090కోట్లు, 1250 మందికి ఉద్యోగాలు, భారత్ డైనమిక్స్ రూ.489 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు, డాక్లో ప్రైవేట్ లిమిటెడ్ రూ.1234 కోట్లు, 1454 మందికి ఉద్యోగాలు, శ్రీవెన్ ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.12 కోట్లు, 1500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు.



శుక్రవారం సీఎం చంద్రబాబుతో సమావేశమైన మహిళా క్రికెటర్లు మిథాలీ రాజ్, శ్రీచరణి, మంత్రి లోకేష్

## మహిళా క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల ప్రోత్సాహకం

### ఇంటి నిర్మాణం కోసం వెయ్యి చ.గ స్థలం

### గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం

**విజయవాడ,నవంబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణ యించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకు నేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటా యిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభు త్వంలో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీచరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్‌కప్ గెలుచుకున్న ఆనం దక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచు కున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకో వడం ద్వారా భారత దేశ మహిళల సత్తాచాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధిం చాలని ఆకాంక్షి ంచారు. ఆమెకు వీణ బొమ్మను జ్ఞాపికగా అందజేసారు.శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టుమాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘనస్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాల యంలో మంత్రి నారా లోకేష్ శ్రీచరణికి స్వాగతం పలికారు.

## ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా


>> ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. డీసీఎం పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అటవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాస్కి నిధులకు అనుమతుల స్టేటస్ గురించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ అంశంపై తక్షణం ఆర్థిక శాఖతో చర్చించాలని పవన్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ టెక్నాలజీ ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో అటువంటి వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో దీనికి సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి. ఈ అంశంలో ఆర్టీజీఎస్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. అడవి తల్లి బాటను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంచుకుని ఈ వ్యవస్థకు అనుసంధానించండి. తద్వారా ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల్లో జరుగుతున్న పనుల పరోగతిని పరిశీలించే అవకాశం ఉంటుంది. ఏ పని చేసినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశం" అని పవన్ కల్యాణ్ అన్నారు. గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని పవన్ కల్యాణ్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని, పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి 1,158 కోట్ల రూపాయలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించామని తెలిపారు. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయాలని, ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని పవన్ సూచించారు. పల్లె పండగ పల్లె పండగ 2.0 కోసం సాస్కి నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలని పవన్ అన్నారు. రూ.2,123 కోట్ల సాస్కి నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షి ంచాలని అన్నారు. సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, సర్వే విభాగం కార్యదర్శి శ్రీ కూర్మనాథ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన చీఫ్ ఇంజినీర్ శ్రీ బాలూ నాయక్, శ్రీమతి గాయత్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎపిలో మైక్రోసాఫ్ట్ భారీ క్వాంటమ్ కంప్యూటర్

### రూ.1,772 కోట్ల పెట్టుబడి ప్రతిపాదన

### విట్‌వర్సిటీలో క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి

**విజయవాడ,నవంబరు 7,పభాతవార్త ప్రతినిధి:**ఏపీలో మైక్రోసాఫ్ట్ భారీ క్వాంటమ్ కంప్యూటర్ అందుబాటులోకి రానున్నది.ఈ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటుకు ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్...రాష్ట్రంలో రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిక్ సామర్థ్యమున్న (50 లాజికల్ కూ ్యబిక్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులతో అధికారులు జరిపిన సంప్రదింపులు ఫలవంతం కానున్నాయి. మైక్రోసాఫ్ట్ కోసం క్వాంటమ్ వ్యాలీలో 4వేల చదరపు అడుగుల .విస్తీర్ణంలో భవనాన్ని నిర్మించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అమరావతిలో 133 క్యూబిక్ సామర్థ్యంతో ఐబీఎం సంస్థ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టేందుకు మరిన్న సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. జపాన్‌కు చెందిన పుజిసు 64 క్యూబిక్ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం....రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ కింద అందించే నిధులకు మరో 50 శాతం వెచ్చించి ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదించింది. క్వాంటమ్ వ్యాలీలో పరిశోధనలు నిర్వహించే సంస్థలకు దశల వారీగా 90 లక్షల చదరపు అడుగుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం నిర్మించనున్న ఐకానిక్ టవర్ వల్ల 40 వేల చదరపు అడుగులు అందుబాటులోకి వస్తాయి. టవర్ నమూనాను ఎల్అండ్‌టీ సంస్థ రూపొందించింది.రాష్ట్రాన్ని క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా ప్రభుత్వం ఇప్పటికే 50 ఎకరాలను "క్వాంటమ్ వ్యాలీ" కోసం సీఆర్డీఏ కేటాయించింది. ఈ క్వాంటమ్ వ్యాలీలో దేశీయ, అంతర్జాతీయ యూనివర్సిటీలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు, ఇండస్ట్రీలు అందరికీ అత్యాధునిక కంప్యూటింగ్ సేవలను అందించనుంది. దీనిని పర్యవేక్షి ంచేందుకు ప్రత్యేకంగా అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ) అనే ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేశారు. ఇప్పటికే బోర్డు నిర్ణయాల ప్రకారం వివిధ కంపెనీల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ పత్రాలు (ఇవోఐ) ఆహ్వానించారు.ఇక అమరావతిలోని విట్ యూనివర్సిటీలో కూడా క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. బెంగళూరుకు చెందిన క్యూపై ఏఐ సంస్థ అభివృద్ధి చేసిన చిన్న క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. దాని కోసం అయ్యే సుమారు రూ.6 కోట్ల ఖర్చును విట్ స్వయంగా భరిస్తుంది. ఈ ప్రాజెక్టుకు అద్దె లేదా వినియోగ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది.రాష్ట్రాన్ని డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యం. ఈ క్రమంలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు కీలక మలుపు కానుంది. క్వాంటమ్ వ్యాలీ ద్వారా సైంటిఫిక్ రీసెర్చ్‌కు కొత్త అవకాశాలు, స్టార్టప్‌లకు ఆధునిక టెక్నాలజీ యాక్సెస్, పరిశ్రమలకు పోటీ శక్తికి పెంపొందించడంతో పాటు, ప్రపంచ టెక్నాలజీ మ్యాప్‌లో అమరావతి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.



శుక్రవారం అమరావతిలో ఎన్‌బిఎఫ్ఐడి కార్యక్రమంలో బ్యాంక్ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణ

## బనకచర్లపై ఎపి వెనక్కి

### డిపిఆర్ టెండర్లు రద్దు: పోలవరం అథారిటీ సమావేశంలో వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్7:** బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి డిపిఆర్ కోసం చేపట్టిన టెండర్ల ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన పోలవరం అథారిటీ సమావేశంలో ఈ అంశాన్ని వెల్లడించింది. అంతరాష్ట్ర నదీ జలాల ఒప్పందాలకు విరుద్ధంగా ఏపీ ఈ ప్రాజెక్టును చేపడుతోందని తెలంగాణ రాష్ట్రం మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వచ్చింది. దీనిపై కేంద్రానికి,సిడబ్ల్యుసికి ఫిర్యాదు చేసింది. న్యాయ పోరాటానికి సిద్ధమైంది. దీంతో ఏపీ ఈ ప్రకటన చేసినట్లు సమాచారం. ఫలితంగా పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ఇప్పట్లో లేనట్లేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ప్రాజెక్టుపై ఇరు రాష్ట్రాలకు ఎలాంటి వివాదం లేకుండా మరో ప్రణాళికతో కూడా ఏపీ ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు చెబు తున్నారు.

### వారం - వర్జ్యం

08-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
తదియ ఉ.7.33, చవితి తె.4.26
మృగశిర రా.10.06, విశాఖ కార్తె
వర్జ్యం : తె.5.50-7.18
దు.ఉ.6.09-7.43
శుభసమయం : ఉ.10.45-11.15
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** ఆప్తులనుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**వృషభం :** కుటుంబ సమస్యలు కొంత వరకు తీరతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. ఆర్థికపరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**మిథునం:** బంధువులతో వ్యక్తిగత విషయాలపై సంప్రదిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**కర్కాటకం :** భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు. కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** ఒర్పుతో నేర్పుతో ముందుకు సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పెట్టుబడులకు అనుకూలం.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**తుల :** ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి.ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు.

**వృశ్చికం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన సంస్థలనుండి ఉద్యోగావకాశాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితులకు మాట సహాయం అందిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మకరం:** సంఘసేవా సంస్థలకు డబ్బు రూపేణా మీ వంతు సహాయాన్ని అందిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.వాహనసౌకర్యం కలదు.

**కుంభం:** భూమి, ఇళ్ల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక పరమైన లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

**మీనం :** నూతన కార్యక్రమాలను ప్రారంభించాలో నిర్ణయించుకొనడం కష్టతరమవుతుంది. వివాదాలకు దూరంగా వుండండి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఆరాధన మంత్రం 'వందేమాతరం'

>> మాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదలచేసామని, ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుందని అన్నారు. మన వందేమాతరం మూలభావం భారత్, తల్లి భారతి అని అన్నారు. ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్‌స్టేడియంలో వందేమాతరం 150వ సంస్మరణ దినోత్సవంలో పాల్గొని మాట్లాడిన మోడీ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తినింపిందని గుర్తుచేసారు. 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలునిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. వందేమాతరం గీతం 1875 నవంబరు ఏడోతేదీ బంకింగ్ చంద్ర ఛటర్జీ రచించారు. ఈ గీతం తొలిసారిగా ఛటర్జీ రాసిన ఆనంద్‌మఠ్ నవలలో ప్రచురించారు. అప్పటినుంచి జాతీయ గీతంగా ఆలాపనలోకి వచ్చింది.

**వందేమాతరం చరణాలు తొలగించేసారు!**

వందేమాతం జాతీయ గీతానికి 150 యేళ్లు నిండాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సం స్మరణ ఉత్సవంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ.. వందే మాతరం గీతంలోని కొన్ని ముఖ్యమైన చరణాలను 1937లో తొలగించినట్లు ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ మోడీ ఆ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. విభజనకు చెందిన కొన్ని చరణాలను ఆ గేయం నుంచి తొలగించారని, ఇప్పటికీ లాంటి విభజన మైండ్‌సెట్ దేశానికి సవాల్‌గా మారిందని ప్రధాని మోడీ అన్నారు.ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియం లో జరిగిన కార్యక్రమంలో వందేమాతరం 150 ఏళ్లకుచెందిన సంస్మరణ స్టాంపు, నాణాన్ని ప్రధాని రిలీజ్ చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ఈ దేశ స్వరంగా మారిందన్నారు. ప్రతిభారతీయుడు తమ మనోభావాలను ఆ గేయం ద్వారా వ్యక్తపరి చారన్నారు. కానీ 1937లో దురదృష్టవశాత్తు, వందేమాతరం గేయంలోని కొన్ని చరణాలను తొలగించారని, వందేమాతర గీత విభజన దేశ విభజనకు బీజం వేసిందన్నారు.

## వి.కావేరి ట్రావెల్స్ యజమాని అరెస్టు

>> మండలం చెట్ల మల్లాపురం గ్రామం వద్ద 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకున్న వి.కావేరిట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 19మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బస్సు డ్రైవర్ మరియు యజమాని మీద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు,విచారణలో భాగంగా మొదటినిందితుడు మిరియాల లక్ష్మయ్యను అక్టోబర్ 28న అరెస్ట్ చేశారు.విచారణాధికారి పత్తికొండ డీఎస్పీ వెంకట రామయ్య నేతృత్వంలో దర్యాప్తు కొన సాగగా, ఈ కేసులో రెండవ ముద్దాయి అయిన వి కావేరి ట్రావెల్స్ బస్సుయజమాని వేమూరి వినోద్ కుమార్‌ను శుక్రవారం ఉదయం 7.30 గం.లకు పోలీసులు అరెస్ట్‌చేశారు.దర్యాప్తు కొనసాగు తన్నదని, మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు కర్నూలు పోలీసులు పేర్కొన్నారు.



శుక్రవారం వెలుగొండ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

## వెలుగొండ ఆయకట్టుకు 2026 కల్లా నీరు

### యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టు పనులు

### నిపుణులతో కలిసి పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

**పెద్దదోర్నాల, ప్రభాతవార్త:** వెలిగొండ ప్రాజెక్టు పనులు వచ్చే సంవత్సరానికి పూర్తి చేసి ఆయకట్టు రైతాంగానికి పూర్తి స్థాయిలో నీరు అందిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో కలిసి శుక్రవారం ఆయన వెలుగొండ ప్రాజెక్టు పరిశీలించారు. మొంథా తుఫాన్ వర్షాలకు వెలుగొండ ఫీడర్ కెనాల్ 850 మీటర్ వద్ద, వంద అడుగుల పొడవున 30 అడుగుల లోతులో పడిన గండిని చూశారు. జంట సొరంగాలలోకి 9కి.మీ చొచ్చుకు వచ్చిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో కూడా వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని ఫీడర్ కెనాల్ సీసీ వాల్ లైనింగ్ నిర్మాణంలో డిజైన్స్ అప్రూవల్ చేయమని సూచించారు. ఈ సందర్భంగా వెలిగొండ క్యాంప్ ఆఫీసర్‌లో ప్రాజెక్టు పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 30 ఏళ్ల కిందట తన భూమి పూజ చేసిన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన చెందినట్లు రామానాయుడు చెప్పారు. అందువల్లనే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెలిగొండపై ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులను పరుగులు తీయిస్తున్నారు అన్నారు. ఈ నేపథ్యంలోనే మేమంతా రేయింబవళ్లు శ్రమించి వెలిగొండ పూర్తికి కంకణం కట్టుకున్నామన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన జగన్, తన అబద్దాల వేదిక సాక్షి మీడియాలో వెలిగొండపై అవాకులు చవాకులు పేలడం ఆశ్చర్యం గొలుపుతోందన్నారు ఏడాదిన్నరగా ప్రాజెక్టు పనులు కుంటుపడ్డాయని విమర్శలు చేయడం విడ్డూరం కాక మరేమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా, ఫ్లోరైడ్ బాధిత జిల్లా అయిన ప్రకాశం జిల్లా వాసులను మోసం దగా చేశాడు అన్నారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన అతనికి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాకపోవచ్చన్నారు. నిర్వాసితులకు రూ.900 కోట్లకు పైగా పరిహారం అందించాల్సి ఉండగా తన ఐదేళ్ల హయాంలో ఒక్క రూపాయి అందించలేదని దుయ్యబట్టారు. నాడు2014-19లో టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు రూ.1373 కోట్లు నిధులు కేటాయించి రూ.1319 కోట్లు అనగా 96 శాతం ఖర్చు చేశారని చెప్పారు. పూర్తి కాకుండానే పూర్తయిపోయింది అని జాతికి అంకితం చేసిన జగన్ జమానా తరువాత కూడా.. టన్నెల్ -2లో ఇంకా 4.2 కి.మీ లైనింగ్ పనులు, బెంచింగ్ పనులు చేయడంతో పాటు, టీబీఎం మెషిన్ తొలగించాల్సి ఉందన్నారు. ఫీడర్ కెనాల్ లైనింగ్ 3 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం ఇటీవలే రూ.456 కోట్లతో టెండర్లు పిలిచామని రామానాయుడు వివరించారు. ఈ నెలలోనే ఫీడర్ కెనాల్ పనులు మొదలు పెట్టబోతున్నట్లు చెప్పారు. టన్నెల-2లో బీటీఎం మెషిన్ తొలగించడానికి సాంకేతిక నిపుణుల కమిటీని నియమించామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు 2026 కల్లా వెలిగొండ పూర్తి చేసి, ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో రేయింబవళ్లు పని చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఇటీవలే హంద్రీనావా కాలువల ద్వారా రాయలసీమకు కృష్ణా జలాలను తరలించి చూపించామన్నారు. అలాగే వెలిగొండకు కూడా 2026 నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి నీరందించటం ఖాయమన్నారు. అలోగానే నిర్వాసితుల కాలనీలు పూర్తి చేయటం, పరిహారం పంపిణీ తదితర సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గత హయాంలో ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఏడు కాలనీలలో నాలుగు కాలనీలు నిర్మించినట్లు చెప్పారు. ఆ పనులు తాలూకు బిల్లులు ప్రభుత్వం వచ్చిన తర్వాతే చెల్లించామన్నారు. ఈ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధమైన కృషి జరుగుతుందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. జగన్ హయాంలో చిల్లిగవ్వ కూడా ఇవ్వని కారణంగా వెలిగొండ నిర్వాసితులకు ఇంకా 900 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందన్నారు. 2026 సంవత్సరం చివరికి ప్రాజెక్టు పూర్తితో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని రామా నాయుడు చెప్పారు.

# అమరావతి వెంకటపాలెంలో శ్రీవారి ఆలయం విస్తరణ


తిరుమలలో డయల్ యువర్ ఇఒ కార్యక్రమం

- ఆలయ ప్రాకారం, కళ్యాణోత్సవమండపం, రాజగోపురం పనులు
- డిసెంబర్ 30నుండి పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు - టిటిడి ఇఒ ఎకెసింఘాల్

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వెంకటపాలెంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం విస్తరణ పనులు చేపడుతున్నట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ వెల్లడించారు. ఆలయంలో ఆలయ ప్రాకారం, కళ్యాణోత్సవమండపం, రాజగోపురం తదితర అభివృద్ధి పనులు ఈనెల 27వతేదీ నుండి ప్రారంభవుతాయన్నారు. భక్తుల సూచనల మేరకు శ్రీవారి దర్శనాలకు సంబంధించి శ్రీవాణి,ఇతర దర్శన టోకెన్లు జారీచేసే విధానంపై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు టిటిడి ధర్మకర్తలమండలి ఒక కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబర్ 30వతేదీ నుండి 2026 జనవరి 8వతేదీ వరకు పది రోజులు వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్నామని, టిక్కెట్లు, టోకెన్లు జారీ విధానం త్వరలోనే ప్రకటిస్తామన్నారు. శుక్రవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం మీడియాతో భక్తులు సూచనలు, సలహాలు, ఇంకా చేపట్టే పలు అంశాలపై వివరించారు. ప్రతినెలా ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, దివ్యాంగులు,వృద్దుల దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకోవడంలో ఇబ్బందులను అధిగమించి ఒక స్పష్టమైన విధానం అమలుచేయనున్నామని ఇఒ సింఘాల్ తెలిపారు. ఇక అంగప్రదక్షణకు సంబంధించి ఆన్‌లైన్ లక్కీడిప్‌లో జారీచేసే టోకెన్లను ఇకనుండి ముందువచ్చిన వారికి ముందన్నట్లు ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి నెలకోటా కేటాయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుమలలో ఏటిసి(ఆళ్వార్ ట్యాంక్ విశ్రాంతి భవనం)నుండి గోగర్భమ్ డ్యామ్ కూడలి వరకు శాశ్వత షెల్టర్లు, క్యూలైన్లు, స్టీల్ ఫుట్‌వేర్‌బ్రిడ్జిలు, మరుగుదోడ్లు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో 750 కోట్ల రూపాయలతో శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఐదువేల భజనమందిరాలు నిర్మాణం చేపడతామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ఆలయాల్లో భక్తుల రద్దీకి తగ్గట్లు అన్నప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇఒ చెప్పారు. ఇక ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి దళారులను నమ్మి మోసపోవద్దని, భక్తులు ఆన్‌లైన ద్వారానే దర్శన టిక్కెట్లు పొందాలని ఇఒ విజ్ఞప్తి చేశారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీవిధివిధానాలు త్వరలోనే తెలియజేస్తామని ఆయన వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్ణయం తీసుకుని పాదర్శకంగా టోకెన్లు కేటాయించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఎస్వీబిసి సిఇఒ ఫణికుమార్‌నాయుడు ,పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.



## భారతదేశ ప్రేమ, ఐక్యతకు ప్రతీక 'వందేమాతరం'

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** 1875లో రచించిన వందేమాతరం గేయం భారతదేశ ప్రేమ, ఐక్యతకు, భక్తి భావానికి చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిందని పలువురు వక్తలు కొనియాడారు. భారతీయ సంప్రదాయం,చేనేతను ప్రోత్సహించాలనే సంకల్పంతో కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, ఆచార్యులు, హ్యాండ్లూమ్ చీరలు ధరించారు. చేనేత వస్త్రాలను ధరించాలనే సామూహిక ప్రతిజ్ఞ చేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా శుక్రవారం పద్మావతి మహిళ వర్సిటీ ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలో పండుగవాతావరణంలా నిర్వహించారు. పద్మావతి వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజని, వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనదే: డిసిఎం పవన్



**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ రణ నినాదంలా నిలిచింది వందేమాతరం అని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ గారు రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించింది. స్వతంత్ర సమరయోధులకు మనో బలాన్ని ఇచ్చింది. బ్రిటిషర్లను వందేమాతరం అనే మాటే భయపెట్టింది. భారతీయుల నోట మంత్రంలా మారిన వందేమాతరాన్ని పలికితే జైళ్ల పాల్జేశారు. ఈ రోజుకీ వందేమాతరం ఆలపించినా, విన్నా నరనరాన దేశభక్తి నిండుతుంది. ఒళ్ళు పులకరిస్తుంది. శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ గారు మన జాతికి అందించిన ఆ గేయంలో ఉన్న శక్తి అది. పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావి తరాలకు ఘనంగా తెలియచేయాలి. ఈ గేయం శుక్రవారం నాటికి 150 ఏళ్ళు పూర్తి చేసుకొంటుంది. దేశవ్యాప్తంగా నిర్దేశిత సమయంలో ప్రజలందరూ వందేమాతరం ఆలపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వర సన్నిధిలో ముగిసిన చండీహోమం



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కపిలేశ్వర ఆలయంలో ప్రముఖ శైవాలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా శుక్రవారం చండీహోమం ముగిసింది. గతనెల 30వతేదీనుండి శుక్రవారం వరకు ఈ హోమాలు జరిగాయి. శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా యాగశాలలో చండీయాగం సమాప్తి, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాభిషేకం, అమ్మవారి మూలవర్లకు కలశాభిషేకం, అలంకరణ, నివేదన హారతి చేపట్టారు. సాయంత్రం కలశస్థాపన పూజ, జపం, హోమం, నివేదన జరిపించారు. 500 రూపాయలు చెల్లించి గృహస్థభక్తులు ఈ హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## అనూహ్యంగా పెరిగిన వారాంతపు రద్దీ



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలదివ్యక్షేత్రం భక్తులతో జనసంద్రంగా మారింది. వారాంతం సెలవులు,రెండవ శనివారం, ఆదివారం రావడంతోబాటు కార్తీకమాసంతో తిరుమలలో లక్షలాదిమంది భక్తులు ఉన్నారు. ఏకంగా వీరంతా ఆ దేవదేవుని దర్శనానికి సర్వదర్శనం క్యూలైన్లలో నారాయణగిరి ఉద్యానవనాల షెడ్ల వద్దనుండి నిరీక్షిస్తున్నారు. శనివారం మరింతమంది భక్తులు తమిళనాడు, కర్నాటక నుండి తరలివచ్చారు.. ఆలయానికి ఎదురుగా అఖిలాండం వద్ద కొబ్బరికాయకొట్టి ఏడుకొండలస్వామీ గోవిందా గోవింద నామస్మరణతో పునీతులవుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమలకు కాలినడకన భారీగా భక్తులు చేరుకున్నట్లు టిటిడి సమాచారం. దీంతోబాటు తిరుమలలో యాత్రికుల వసతి సముదాయం వెంకటాద్రినిలయం అందుబాటులోకి రావడంతో నాలుగువేలమంది సామాన్యభక్తులకు వసతి కల్పించేందుకు సులభమైంది. సామాన్యభక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 16గంటలుపాటు నిరీక్షించాల్సిన అవసరం ఉంది. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ శ్రీవారి సేవకులతో నిరంతరాయంగా అన్నప్రసాదాలు,తాగునీరు,కాఫీ, పాలు అందించేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ,,విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర,సోమాన్నారాయణ పర్యవేక్షిస్తున్నారు. సాయంత్రంవరకు 41వేలమంది భక్తులు మహాలఘులో గోవిందుని దర్శనం చేసుకున్నారు.

## 30 యేళ్లు దాటిన మహిళలు స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలి

### ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్

**విజయవాడ.నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ఇంటింటికీ వచ్చి చేసే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను చేసుకునేందుకు మహిళలు ముందుకు రావాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారంనాడు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశాతో కలిసి మహిళలకు ప్రత్యేక క్యాన్సర్ పరీక్షకు ఆహ్వానం పేరుతో రూపొందించిన ఇన్విటేషన్ కార్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నాలుగో విడత ఎన్సీడీ(నాన్ కమ్యునకబుల్ డిసీజెస్) స్క్రీనింగ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 17న ప్రారంభించారని, ప్రత్యేకించి ఇది క్యాన్సర్ స్క్రీనింగ్ ఉద్దేశించినదని తెలిపారు. శుక్రవారం నుండి క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని విజయవాడ నుంచి ప్రారంభిస్తున్నమన్నారు. మూడవ విడత ఎన్సీడీ స్క్రీనింగ్ లో ఎదురైన అనుభవాలు, సవాళ్లను పరిశీలించిన అనంతరం 4వ విడతలో ప్రత్యేకించి క్యాన్సర్ స్క్రీనింగ్ పై దృష్టిపెట్టాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారన్నారు. 4వ విడత ఎన్సీడీ స్క్రీనింగ్ పై అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున ప్రచారాన్ని చేపట్టామని, ఇందుకోసం ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్(ఐఈసి) కార్యక్రమం కింద పోస్టర్లు, కరపత్రాల్ని ప్రచురించి జిల్లాలకు పంపించామన్నారు.

## హైకోర్టు ఆదేశాల మేరకే క్రీడా కోటా ఎంబిబిఎస్ అభ్యర్థుల తుది జాబితా

- బెంగాల్ ఐపిఎస్ అధికారి కుమార్తెకు సీటు కేటాయింపుపై శాప్ స్పష్టత

**విజయవాడ,నవంబరు 7,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు మార్గదర్శకాలను అనుసరించి క్రీడా కోటా ఎంబీబీఎస్(నీట్) అభ్యర్థుల తుది జాబితాను రూపొందించి సంబంధిత విశ్వవిద్యాలయానికి సమర్పిస్తామని శాప్ తెలిపింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ ఐపీఎస్ అధికారి కుమార్తెకు నిబంధనలకు విరుద్ధంగా ఏపీ క్రీడా కోటాలో ఎంబీబీఎస్ సీటు కేటాయించినట్లు కొన్ని ప్రసార మాధ్యమాల్లో తప్పుడు వార్తలు వచ్చాయని పేర్కొంది. గురువారం ఓ ప్రకటనలో వాటిని ఖండించింది. కేటాయింపులో శాప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రమేయం ఉందని వచ్చిన ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేసింది. 2025-26 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ ప్రవేశాలకు సంబంధించి క్రీడా కోటా కింద అభ్యర్థుల ప్రాధాన్య క్రమ జాబితా(టెంటేటివ్ ప్రయారిటీ లిస్టు)ను గత నెల 9న ప్రకటించాం. దీనిపై అభ్యంతరాల స్వీకరణకు ఏడు రోజులు గడువిచ్చాం. తన కుమార్తె పద్మావతికి ఏపీ క్రీడా కోటా కింద సీటు మంజూరు చేయాలని ఐపీఎస్ అధికారి వీఎస్ఆర్ అనంతనాగ్...శాప్‌నకు అర్జీ పెట్టారు. ఈ మేరకు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఆమెకు సీటు కేటాయించాలని ఏపీ హైకోర్టు బుధవారం ఉత్తర్వులిచ్చింది'.

## భారతీయ జాతి గౌరవానికి ప్రతీకగా నిలిచిన గీతం వందేమాతరం : వైఎస్ జగన్



**విజయవాడ.నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జాతి గౌరవానికి ప్రతీకగా నిలిచిన ˆవందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా వేదిక ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.ˆవందేమాతర౦ 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం. భరత జాతి నఖశిఖ పర్యంతం, నరనరాల్లో ఉప్పొంగిన ఉద్యమ గీతమే వందేమాతరమని, సామాన్యులను సమరయోధులుగా మలచి, స్వాతంత్ర్య స్ఫూర్తికి సంకల్ప బలాన్ని అందించిన సాత్విక సాయుధ శరమే వందేమాతరమన్నారు.బంకిం చంద్ర ఛటర్జీ గారు రచించిన ఈ పవిత్ర గీతం మన స్వాతంత్ర్య సమరయోధులలో రగిలించిన ఐక్యతా భావనే మనందరికీ ఆదర్శం. ఆ స్ఫూర్తితో మన భావితరాల కోసం, వారి అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాంఅని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

## స్టేట్ బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కారమ్స్,చెస్ పోటీలు

కార్యక్రమాన్ని ప్రారంభించనున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

బహుమతులను పంపిణీ చేయనున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్త** తొలి సారిగా ఏపీ స్టేట్ బార్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఫెడరేషన్ అధ్యక్షులు,బెజవాడ బార్ అధ్యక్షులైన ఎకె భాషా (అబ్దుల్ ఖుద్దూస్ భాషా),గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు,బార్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వై.శివ సూర్యనారాయణ తదితరుల నేతృత్వంలో నేడు,రేపు కారమ్స్,ఛెస్ పోటీలను బెజవాడ బార్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ ప్రారంభించనుండగా, గెలుపొందిన విజేతలకు బహుమతులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య పంపిణీ చేయనున్నారు. తొలి సారిగా అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర స్థాయిలో జరుగనున్న ఈ పోటీలు బెజవాడ బార్ అసోసియేషన్‌లో జరగనుండటం విశేషం. ఈ కార్యక్రమంలో బార్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులైన,నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.అయ్యప్పరెడ్డి,విశాఖపట్నం బార్ అధ్యక్షులు ఎంకె శ్రీనివాస్,కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.హరినాథ్‌చౌదరి,ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీలుగా వ్యవహరిస్తున్న ఏలూరు బార్ అధ్యక్షులు కె.సీతారామారావు,ఒంగోలు బార్ అధ్యక్షులు బి.భాస్కరరావులు కూడ ఈ పోటీలకు సహకారం అందించనున్నారు. ఈ పోటీల వలన బెజవాడ బార్ గౌరవం మరింత ఇనుమడించనుందని పలువురు న్యాయవాదులు పేర్కొంటున్నారు. గౌరవ అతిథులుగా కృష్ణాజిల్లా జడ్జి గుట్టల గోపి,విజయవాడ రెండవ అదనపు జిల్లా,సెషన్స్ న్యాయమూర్తి ఎ.సత్యానంద్,ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సూరాబత్తుల మల్లేశ్వరరావు,సుంకర రాజేంద్రప్రసాద్,చలసాని అజయ్‌కుమార్,కె.చిదంబరం,విడి సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ దివాకరబాబు,విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖరబాబులు పాల్గొననున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగనున్న ఈ పోటీలు నేడు,రేపు ఉదయం 10 గంటలకు బెజవాడ బార్ అసోసియేషన్ ప్రాంగణంలో జరుగనున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల మధ్య జరిగే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పోటీలకు బెజవాడ బార్ వేదిక కానుంది.

## 11,12,13 తేదీల్లో టిడిపి మండల, క్లస్టర్,యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రమాణస్వీకారం : రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు 'పల్లా'

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 7:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోని మండలం, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈనెల 11,12,13 తేదీల్లో ఆయా నియోజకవర్గ పార్టీ కార్యాలయాల్లో జరుపుకోవాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

కార్యకర్తల ఆమోదంతో పార్టీ అధిష్ఠానం ఖారారు చేసిన తుది జాబితాను పంపిచటం జరిగిందన్నారు. అందరికీ సమాచారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 'పల్లా' పేర్కొన్నారు.

## 26 మంది పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

**విజయవాడ,నవంబరు 7,ప్రభాత వార్తప్రతినిధి:** స్వర్ణ పంచాయతీల డేటా సేకరణలో తీవ్ర నిరక్ష్యం వహించిన 26మంది పంచాయతీ కార్యదర్శులపై ఆ శాఖ కమిషనర్ సస్పెన్షన్ వేటువేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా స్వర్ణ పంచాయతీ పోర్టల్ తీసుకురాగా, కొందరు పంచాయతీ కార్యదర్శుల నిర్వాకంతో ఈప్రక్రియలో తప్పిదాలు జరిగాయి. దాదాపు మూడు వేల పంచాయతీల పరిధిలో వీటిని గుర్తించారు. ఒక్కో పంచాయతీలో ఒకే ఫోన్ నంబర్‌ను వందల అసెసమెంట్‌లకు లింక్ చేసినట్టు అధికారులు గుర్తించారు. దీంతో తీవ్రనిరక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులను..

.జిల్లాకు ఒకరి చొప్పున గుర్తించి వారందరిపైనా ప్రభుత్వం వేటు వేసింది.

## 2023లో నోటిఫికేషన్‌పై ఇంజనీరింగ్ నియామకాలు జరగలేదు

### -'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు ఫిర్యాదులు

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ఆలయంలోనికి వచ్చిన భక్తులను క్యూలైన్లలో సిబ్బంది తోస్తున్నారని ,దీనివల్ల భక్తులు అసహనం చెందుతున్నారని అనంతపురంకు చెందిన మణికంఠ ఫిర్యాదు చేశారు. ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు బుకింగ్‌పై ఓటిపి రావడానికి ఆలస్యమవుతోందని తెలిపారు. దీనిపై టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సమాధనంగా భక్తుల సలహాలు, సూచనల మేరకు ఓటిపి విధానం తీసుకురావడం జరిగిందని, సమస్యను పరిష్కరిస్తామన్నారు. దర్శన క్యూలైన్‌లోభక్తులతో మెలిగే విధానంపై శ్రీవారి సేవకులకు శిక్షణనిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. హైదరాబాద్‌నుండి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ మూడునెలల అడ్వాన్స్‌గా టిక్కెట్లు బుక్‌చేసుకునే విధానం ఇబ్బందిగా ఉందని, ప్రతిరోజూ టిక్కెట్లు బుక్‌చేసుకునే విధానం బావుంటుందని తెలిపారు. దీనిపై ఇఒ స్పందిస్తూ భక్తులందరికీ ఇబ్బంది లేకుండా అడ్వాన్స్ బుకింగ్ విధానం తీసుకురావడం జరిగిందన్నారు. కడపనుండి గణేశ్ మాట్లాడుతూ 2023లో ఇంజనీరింగ్‌విభాగంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, కానీ నియామకాలు జరగలేదని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన ఇఒ ఈ విషయం తనవరకు వచ్చిందని, 15రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. గంటసమయం నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి 19మంది భక్తులు తమతమ ఫిర్యాదులు,అభిప్రాయాలు, సూచనలు చేశారు. వాటన్నిటికీ టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సమాధానాలిచ్చారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ భాస్కర్(ఆర్1), సోమన్నారాయణ(ఆరోగ్యం), రాజేంద్ర(అన్నదానం),ఉద్యానవనవిభాగం డిడి శ్రీనివాసులు, ఎస్వీబిసి సిఇఒ ఫణికుమార్‌నాయుడు ,క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు. ఖమ్మంనుండి సాయిచరణ్ మాట్లాడుతూ శ్రీవారి దర్శనం టిక్కెట్లు పొందే సమయంలో డెబిట్,క్రెడిట్ కార్డులు బదులుగా ఆర్‌బిఐ సూచించిన యూపిఐద్వారా చెల్లించే సౌలభ్యం కల్పించాలని కోరారు. ఇందుకు ఇఒ సింఘాల్ సమాధానంగా ఐటివిభాగం అధికారులతో చర్చించి అమలుచేసేలా చూస్తామన్నారు. బెంగుళూరునుండి రమేశ్ మాట్లాడుతూ శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహించే మండపంలో ఇకచోట మాత్రమే తాగునీరు ఉందని, మరోచోట ఏర్పాటుచేయాలని కోరారు.దీనిపై ఇఒ స్పందిస్తూ సమస్య అర్థమైందని, భక్తుల సౌకర్యాలపై ఇచ్చిన సూచనను పాటించి అమలుచేస్తామన్నారు. అనంతపురం నుండి ఈశ్వర్ మాట్లాడుతూ కొంతమంది ప్రజాప్రతినిధుల పిఆర్ఒలు అధిక ధరలకు దర్శనం టిక్కెట్లు అమ్ముతున్నారని, కట్టడిచేయాలని సూచించారు. ఈ ప్రశ్నకు ఇఒ సింఘాల్‌స్పందిస్తూ ప్రజాప్రతినిధులకు టిటిడి సౌకర్యం కల్పించిందని, కొంతమంది దళారులు డబ్బులు తీసుకుని భక్తులను మోసగిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు.


తిరుమలలో డయల్ యువర్ ఇఒలో అధికారులు

## పరకామణి కేసులో సిఐడి పక్కాఆధారాల కోసం వ్యూహాం!

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 2023లో జరిగిన చోరీ కేసులో నిందితుడు రవికుమార్ పట్టుబడిన తీరు, ఆ తరువాత పోలీసులు కేసు నమోదు, విచారణ, చివరకు లోక్‌అదాలత్‌లో రాజీచేసుకున్న అంశాల వరకు సిఐడిపక్కా ఆధారాల కోసం వ్యూహాత్మకంగా అడుగులేస్తోంది. ఇప్పటికే నిందితుడు రవికుమార్ కూడబెట్టిన అక్రమ ఆస్తులపై తెలిసిన విషయాలు చెప్పాలని సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ మీడియా సమావేశంలో విజ్ఞప్తిచేసిన విషయం విదితమే. ఇందుకోసం 9440700921 నంబర్‌కు వాట్సాప్‌ద్వారా,లేక ఏడిజిసిఐడిఅట్‌దిరేట్‌ఆఫ్ ఎపి.జిఒవి.ఇన్"కు మెయిల్‌చేసినా వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా కల్పించారు. అయినా సిఐడి అధికారులు వారి స్థాయిలో వాళ్ళు వివరాలు ఆరాతీస్తున్నారు. హైకోర్టు ఆదేశాలతో దర్యాప్తుకు రంగంలోకి దిగిన సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్పీలు, డిఎస్పీలు,సిఐల బందం ఐదుటీమ్‌లుగా విడిపోయి తిరుమల,తిరుపతిలో క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే తిరుమలలోపరకామణి భవనం, కమాండ్ కంట్రోల్ రూమ్, సిసి టివి దృశ్యాలు, చోరీచేస్తూ నిందితుడు పట్టుబడిన ప్రాంతం మరోసారి పరిశీలించారు. పరకామణిలో కొందరి సిబ్బందిని కూడా సమాచారం కోసం పలకరించినట్లు తెలుస్తోంది. పెద్దజీయర్ మఠంలో గుమస్తాగా ఉండే రవికుమార్ పరకామణివిధులకు ఎలా వెళ్ళాడు?అక్కడ ఎవరి సహాయంతో కీలకమైన హోదాలో విధులు నిర్వహించాడనేది ఇప్పుడు సిఐడి రాబడుతున్న విషయం. అయితే అన్ని కోణాల్లో దర్యాప్తు మొదలుపెట్టామని, డిసెంబర్ 2వతేదీకి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని డిజి రవిశంకర్‌అయ్యన్నార్ మీడియాకు తెలిపారు. ఈ కేసులో విచారణ, దర్యాప్తుపై ఊహాగానాలు వద్దని, మరింతగా సమాచారం హైకోర్టుకు అందజేస్తామన్నారు.




ఈ కేసులో అక్రమాలు అవకతవకలు జరిగాయనేది స్పష్టమైందని, సమగ్ర దర్యాప్తు చేపడతామన్నారు. రవికుమార్‌కు అతని కుటుంబసభ్యులకు సంబంధించి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి?

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
NIWAS HOUSING FINANCE

**స్వాధీనతా ప్రకటన [నిబంధన 8(1) మరియు (2)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది. చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన అస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఏటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
| --- | --- | --- | --- | --- |
| LNPEN0HL-02240040624 | 1. కృష్ణ నాయక్ (రుణగ్రహీత) 2. సుహాసిని నాయక్ (సహ-రుణగ్రహీత) | రూ.17,77,837/- (రూపాయలు పదిహేడు లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల ముప్పై ఏడు మాత్రమే) తేదీ: 17-జూన్-2025 | 03.11.2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : విశాఖపట్నం, GVMC జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క పరిధిలో మునిసిపాలిటీ రోడ్డు యొక్క ఉత్తరం వైపు, 15వ బ్లాక్, కొత్తసాలిపేటలో మహారాణి పేట వార్డ్ వద్ద ఉన్న నం.474 సర్వే బి కవర్డ్, మునిసిపల్ Asst నం.12590, ఇ.నం.18-68-6 కలిగి ఉన్న ఇల్లు, 300 చ.అ. రెండవ అంతస్తు మరియు 300 చ.అ. R.C.C మొదటి అంతస్తు, 300 చ.అ.తో కలిపి 34.44 చ.గ. (28.44 చ.మీ.) విస్తీర్ణం కొలత కలిగిన ఆస్తి యొక్క మొత్తం అదంతా. ఈ క్రింది సరిహద్దులు: తూర్పు: అక్కరబోయిన బుల్లెమ్మ ఆస్తితోసహా జాయింట్ గోడ, పడమర: బొట్టా చంద్రారావు ఇల్లు, ఉత్తరం: మునిసిపల్ రోడ్, దక్షిణం: మునిసిపల్ రోడ్, కొలతలు: తూర్పు నుండి పడమర: 10 అ. లేదా 3.04 మీ: ఉత్తరం నుండి దక్షిణం: 31 అ. లేదా 9.44 మీ.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
| --- | --- | --- | --- | --- |
| LNANPLAP-02220022853 | 1. లక్ష్మీ సంతోష్ దాసరి (రుణగ్రహీత) 2. సాయి కుమార్ దాసరి (సహ-రుణగ్రహీత) | రూ.4,49,586/- (రూపాయలు నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై ఆరు మాత్రమే) తేదీ: 10-జూన్-2025 | 03.11.2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : ఉప జిల్లా విశాఖపట్నం, SRO అనకాపల్లి, అనకాపల్లి మండలం, కుంద్రం గ్రామం మరియు పంచాయతీ వద్ద ఉన్న 281 చ.అ. R.C.C 76.805 చ.గ. లేదా 64.51 చ.మీ. యొక్క విస్తీర్ణం కొలత ఆస్తి, సర్వే నం.136, అసెస్‌మెంట్ నం.456, ఇ.నం.4-94 కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. మరియు మొత్తం ఆస్తి. ఈ క్రింది సరిహద్దులు: తూర్పు: జీలకర్ర గంగునాయుడు ఇల్లు, పడమర: ఈ ఆస్తి మరియు ఎలంకాయల అప్పారావు యొక్క జాయింట్ గోడ, ఉత్తరం: సిమెంట్ రోడ్, దక్షిణం: యాదగిరి చంద్రమ్మ ఇల్లు.

ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 08.11.2025
సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

8-11pg8exHMNWJQE.qxdo/p:8-11pg8exHMNWJQE.qxd 1/1/02 8:20 AM Page 1








# 16నెలల్లో మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

● పనిచేసిన కార్యకర్తలను గుర్తించి నామినేటెడ్ పదవులిస్తున్నాం ● శవరాజకీయాలకు వైకాపాకు వెన్నతో పెట్టిన విద్య ● వైఎస్సార్సీ ఫేక్ ప్రచారాలను సమర్థవంతంగా తిప్పకొట్టండి ● కూటమి కార్యకర్తలతో కలసికట్టుగా ముందుకు సాగండి ● కళ్యాణదుర్గం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్

కళ్యాణదుర్గం, నవంబరు 7 ప్రభాతవార్త: గత 16నెలల పాలనలో మనం చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోవాలి, ప్రజలతో మమేకం కావాలి.... ఇకపై యావత్ పార్టీ కేడర్ క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలను కలవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కేడర్‌కు పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... "అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాం. దేశంలో ఎక్కడాలేని విధంగా 4వేల పెన్షన్, చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు పథకాలను అమలు చేస్తున్నాం. ఒక్క పెన్షన్లపైనే 40వేలకోట్ల ఖర్చుపెడుతున్నాం. ఇకపై ప్రతి మూడునెలలకు ఒక కార్యక్రమం ఇస్తాం. వీటన్నింటినీ సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రతిపక్షంలో ఉన్నపుడు అనేక కేసులు పెట్టించుకుని ఇబ్బందిపడ్డారు, దెబ్బలు తిన్నారు, పనిచేసే వాళ్లను గుర్తించేందుకే ఈరోజు ఉత్తమ కార్యకర్తలతో భేటీ అవుతున్నాం" అని మంత్రి లోకేష్ తెలిపారు.

## పార్టీని నిరక్ష్యం చేయవద్దు

"పార్టీ సభ్యత్వం, మన టిడిపి, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ వంటి కార్యక్రమాల్లో ప్రతిభ చూపినవారిని గుర్తించే వేదిక ఇది. ఇది ఇక్కడితో ఆగదు, మరింత ముందుకు తీసుకెళ్తాం, ఇప్పుడు మన టిడిపి వచ్చింది. పనిచేసిన వారిని జల్లెడబట్టి నామినేటెడ్ పదవులు ఇస్తున్నాం. పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో కేడర్ భాగస్వాములు కావాలి, ప్రజలకు దగ్గర కావాలి. మన పార్టీలో చేసింది చెప్పుకోలేని జబ్బు ఉంది. మనం అధికారంలోకి వచ్చాక చేసింది చెప్పుకోం. నాతో సహా ప్రజలకోసం ఏదో చేద్దామని తప్ప చేసింది చెప్పుకోం. జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కియా మోటార్స్ తెచ్చినప్పటికీ ప్రజలకు చెప్పుకోలేకపోవడం వల్లే 2019లో ఓడిపోయాం. అధికారంలో ఉన్నపుడు సహజంగానే వత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఎక్కడకు వెళ్లినా చివరికి తిరిగిరావాల్సింది పార్టీవద్దకే. పార్టీ శాశ్వతం అన్న విషయాన్ని కార్యకర్తలు మరువద్దు. ఎట్టి పరిస్థితుల్లో పార్టీని నిరక్ష్యం చేయొద్దు" అని పార్టీ శ్రేణులను లోకేష్ హెచ్చరించారు.

## చేసింది చెప్పకపోవడమే బలహీనత

"రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఆ నియోజకవర్గంలో కేడర్‌ను కలిశాకే అధికారిక కార్యక్రమానికి వెళ్తున్నా. చంద్రబాబు గారు కూడా ఎంత పని వత్తిడి ఉన్నా కార్యకర్తలతో మాట్లాడాకే తిరిగివెళ్తున్నారు. కార్యకర్తలంతా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. దేవుడు కూడా అందరి సమస్యలు, కోర్కెలు, తీర్చలేరు. అంత మాత్రాన అలక వహించవద్దు. మనది పెద్ద ఉమ్మడి కుటుంబం. మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలి. పార్టీలో అంతర్గతంగా నేను జగన్ పైకంటే ఎక్కువగా మీ కోసం పోరాడతాను. పార్టీలో సంస్కరణలు తెచ్చేందుకు పోరాడాను. కొంతమంది పనిజరగకపోతే సోషల్ మీడియా ఎక్కుతున్నారు, అది మంచి పద్ధతి కాదు. మనం పోరాడాల్సింది మన రాజకీయ ప్రత్యర్థి వైసిపితో మాత్రమే. మనలో ఉన్న బలహీనత చేసిన మంచిని సరిగా చెప్పలేం. వైసిపి వాళ్లు చేయనిది కూడా బలంగా చెబుతారు" అని మంత్రి లోకేష్ వివరించారు.

## వైసిపి శవరాజకీయాలు...

"వైసిపి వారికి శవరాజకీయాలు వెన్నతోపెట్టిన విద్య. శ్రీకాకుళం గుడి ఘటనలో 9మంది చనిపోయారు. స్వామిని ప్రజలవద్దకు తీసుకెళ్తామని 94సంవత్సరాల పాండా 20కోట్లు పెట్టి గుడికట్టారు. ఘటన జరిగిన వెంటనే తాను, కేంద్రమంత్రి రామ్మోహన్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్న, అనితమ్మ హుటాహుటిన అక్కడకు వెళ్లాం. వైసిపి వాళ్లు అది కూడా పాండా వ్యాఖ్యలను ఎడిట్ చేసి పర్మిషన్ కు అప్లయ్ చేస్తే ఇవ్వలేదని ఫేక్ చేశారు. మన తెలుగుబిడ్డ, క్రికెటర్ శ్రీచరణిని 3నెలల క్రితం విశాఖలో కలిశాను. బాగా ఆడాలని ప్రోత్సహించాను. వరల్డ్ కప్ లో విజయం సాధించాక చెల్లెమ్మకి మంచి రివార్డు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈలోగానే వైకాపా వారు అక్కడ కూడా కులం ప్రస్తావన తెచ్చేందుకు ప్రయత్నించారు. ఈరోజు ఉండవల్లిలో శ్రీచరణి నన్ను కలిసినపుడు 24గంటలు ఎలా కష్టపడుతున్నారని అడిగింది. రాజకీయాల్లో మార్పు తేవాలంటే కష్టపడి పనిచేయక తప్పదు. గతంలో 32మంది కమ్మ డిఎస్పీలకు ప్రమోషన్ ఇచ్చామని తప్పుడు ప్రచారం చేశారు. చివరకు నలుగురు మాత్రమే ఉన్నారని తేలింది. బాబు గారిని ఆదర్శంగా తీసుకొని అలసట వీడి ముందడుగు వేయండి. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ఆయన రేయింబవళ్లు కష్టపడతారు. ఇటీవల నేను ప్రధానిని చూసి ఆశ్చర్యపోయా. 75ఏళ్ల వయసులో కూడా ఎంతో కష్టపడుతున్నారు. అందుకే వారిలో వయోభారం కనపడదు" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## గతంలో పడిన కష్టాలను మరువద్దు

"పార్టీలో సమస్యలుంటే పరిష్కరించడానికి ఎంపి, ఎమ్మెల్యే, ఇన్ ఛార్జి మంత్రి, నేను ఉన్నా. నేను కూడా ఇకపై వారానికి ఒకరోజు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటా. పార్టీ పిలుపు ఇచ్చే అన్ని కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలుచేస్తూ, చేసింది సమర్థవంతంగా జనంలోకి తీసుకెళ్తే 2029 ఎన్నికల్లో కూడా జయం మనదే. అధికార గర్వం, అహంకారం వీడి టీమ్ వర్క్‌గా పనిచేయాలి. మంత్రులందరం రాష్ట్రానికి మేలు చేయాలనే తపనతో పనిచేస్తున్నాం. అధికారంలోకి వచ్చాం కదా అని గతంలో మనం పడిన కష్టాలను మరువద్దు. నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఎటెంప్టివ్ మర్డర్ కేసుపెట్టారు. చంద్రబాబు గారిని 53రోజులు బంధించారు. ఉత్తమ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం. నామినేటెడ్‌లో ఇప్పుడు మొదటి రౌండ్ మాత్రమే పూర్తయింది. మరో రౌండ్ ఉంది, కంగారు వద్దు. పనిచేస్తూ వెళ్తే పార్టీ మిమ్మల్ని కచ్చితంగా గుర్తిస్తుంది. నేను మర్చిపోయినా చంద్రబాబు మిమ్మల్ని మర్చిపోరు" అని లోకేష్ పేర్కొన్నారు.

## కూటమి కార్యకర్తలతో కలసివెళ్లండి

"చిన్నచిన్న విభేదాలున్నా కూటమి పార్టీల కార్యకర్తలతో కలసికట్టుగా ముందుకెళ్లాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంలో ప్రధానమంత్రిగారిని నాయకత్వాన్ని భేషరతుగా బలపరుస్తున్నాం. భవిష్యత్తులో కూడా మూడు పార్టీలు కలిసే ఉంటాయి. వైసిపి ఫేక్ ప్రచారాన్ని పట్టించుకోవద్దు. అధికారం పోయాక వారు అసెంబ్లీ నుంచి పారిపోయారు. బాబుగారు సింహంలా సింగిల్‌గా నిలబడి పోరాడారు. నాయకుడంటే అలా ఉండాలి. వైసిపిఫేక్ బ్యాచ్‌ని ఎవరూ నమ్మరు. ఎర్రబుక్కును ఎగతాళి చేసినవారి పరిస్థితి ఏమిటో మీరంతా చూస్తున్నారు. పార్టీ కేడర్‌ను ఇబ్బందులు పెట్టిన వారెవరినీ వదిలే ప్రసక్తిలేదు. కార్యకర్తలంతా రేయింబవళ్లు కష్టపడాలి. కలసికట్టుగా పనిచేద్దాం, పోరాడదాం. తాను, బాబుగారు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో తిరుగుతాం. ఓర్పు సహనంతో ముందుకెళదాం. మీ ఎమ్మెల్యే ప్రజలకు ఏదో చేయాలనే తపనతో ఉన్నారు. ఆయనకు ఇవ్వడం తప్ప చేయి చాపే అలవాటులేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు గంభీరంగా ఉన్నాయి. 12లక్షల కోట్ల అప్పు ఉంది. ముఖ్యమంత్రి సమర్థతవల్లే నెగ్గుకురాగలుతున్నాం. ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు" అని యువనేత లోకేష్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టిజి భరత్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీ [illegible]నారాయణ, అనంతపురం పార్లమెంటు ఇన్చార్జి వెంకటశివుడు, జోనల్ కోఆర్డినేటర్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) పాల్గొన్నారు.


# అమెరికా చేతిలో 'మినిట్‌మ్యాన్-3'

## 150 సార్లు ప్రపంచాన్ని నాశనం చేయగల క్షిపణి ప్రయోగం సక్సెస్



**పెంటగాన్, నవంబరు 7:** అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి మినిట్‌మ్యాన్3 అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మినిట్‌మ్యాన్ సక్సెస్ అనంతరం ట్రంప్ స్పందించారు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనంచేయగల అణుసత్తా అమెరికాకు ఉందంటూ ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేసారు.
యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది. ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహా సముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్‌లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని, ఇందులో ఎలాంటి అణు వార్ హెడ్‌లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది. ట్రంప్ ఆదేశాలతోనే ఈ పరీక్ష జరిపారు. రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించబోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు అంటున్నారు. మినిట్‌మ్యాన్3 అమెరికా అమ్ముల పొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించ గలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టాలని అమెరికా యోచిస్తోంది. ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన జి83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ. ఇది ఒక నగరంపై పడితే 1015 కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదైపోతుంది. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేయగల అణ్వాయుధాలు తమ వద్ద ఉన్నాయని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. నిపుణుల అంచనా ప్రకారం, నాగరికతను నాశనం చేయడానికి 1,00,400 అణు వార్‌హెడ్‌లు చాలు. ఈ నేపథ్యంలో, మినిట్‌మ్యాన్3 వంటి పరీక్షలు ఒకవైపు అమెరికా సైనిక సన్నద్ధతను చాటుకోవడానికే కాకుండా, ప్రత్యర్థి దేశాలకు ఒక హెచ్చరికగా కూడా ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అమెరికాకు పోటీగా చైనా శక్తివంతమైన యుద్ధనౌక 'ఫుజియాన్'



**బీజింగ్, నవంబరు 7:** చైనా అత్యంత శక్తిమంతమైన ఫుజియాన్ (టైప్003) యుద్ధ నౌకను ప్రారంభించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ విమాన వాహక నౌకను ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రారంభించారు. హైనాన్ ద్వీపంలోని సైనిక నౌకాశ్రయంలో దీనికి సంబంధించిన వేడుకలు జరిగినట్లు స్థానిక అధికారక మీడియా వెల్లడించింది. జిన్‌పింగ్ యుద్ధ నౌకను పరిశీలించారని పేర్కొంది. 316 మీటర్ల పొడవు, 80 వేల టన్నుల బరువు కలిగిన ఫుజియాన్ విమాన వాహక నౌక దాదాపు 50 విమానాలను మోసు కెళ్లగలదు. ఇది చైనాకు చెందిన మూడవ అత్యంత ఆధునిక యుద్ధ నౌక. విద్యుదయస్కాంత ఆధారిత వ్యవస్థ అయిన ఈఎంఏఎల్ఎస్‌ను ఇందులో వినియోగించారు. ఈ తరహా సాంకేతికతను అమెరికాకు చెందిన గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ శ్రేణి విమాన వాహక నౌక మాత్రమే ఇప్పటివరకు వినియోగిస్తోంది. ఈ నౌక బీజింగ్‌కు వ్యూహాత్మక సాధనంగా ఉపయోగపడుతుందని, దేశ గౌరవాన్ని పెంచుతుందని చైనా ఇటీవల పేర్కొంది. ఫుజియాన్ తర్వాత టైప్004 విమాన వాహక నౌకను నిర్మించేందుకు కూడా చైనా సన్నాహాలు ప్రారంభించింది. దీనిని ఈఎంఏఎల్ఎస్‌తో పాటు అణు సామర్థంతో నిర్మించాలని చైనా ప్రణాళికలు రచిస్తోంది. అమెరికాతో పోటీపడుతూ చైనా తన ఆయుధ సంపత్తిని విస్తరిస్తోంది.

# మాగంటి గోపీనాథ్ మరణం వివాదంలోకి నన్ను లాగొద్దు

## బండి సంజయ్ ఫిర్యాదు చేస్తే పోలీసులు దర్యాప్తు చేస్తారు: సిఎం రేవంత్‌రెడ్డి


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 7:** మాగంటి గోపీనాథ్ మరణాన్ని తాను రాజకీయం చేయదలచుకోలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాగంటి గోపీనాథ్ మరణం వివాదాల్లోకి తనను లాగొద్దని కోరారు. గోపీనాథ్ మరణంపై ఆయన తల్లి కొన్ని ఆరోపణలు చేశారని.. గోపీనాథ్ మరణంపై అనుమానాలు ఉంటే బండి సంజయ్ ఫిర్యాదు చేయాలని అన్నారు. బండి సంజయ్ ఫిర్యాదు చేస్తే పోలీసులు దర్యాప్తు చేస్తారని పేర్కొన్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. ఈ ఉపఎన్నికలో గెలవాలని అన్ని ప్రధాన పార్టీలో కసరత్తు చేస్తున్నాయి. సిఎం రేవంత్ సైతం ఈ ప్రచారంలో పాల్గొన్నారు. రోడ్ షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పాలనలోనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని.. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు హైదరాబాద్‌కు చేసింది శూన్యమని ఆయన అన్నారు.

# వైఎస్సార్సీ నేత ఆత్మహత్య

తణుకు, నవంబరు 7 ప్రభాతవార్త: తణుకు పట్టణానికి చెందిన వైసీపీ నేత వీరమల్లు ఫణీంద్రకుమార్ (45) గురువారం రాత్రి ఆయన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నారు. తణుకు పట్టణ ఎస్ఐ కె.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తణుకు బొమ్మల వీధిలో నివాసం ఉంటున్న ఫణీంద్రకుమార్ గురువారం ఉదయం తన భార్యతో మాటామాటా పెరిగి మనస్తాపం తో బయటకు వెళ్లిపోయారు. అనంతరం మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చిన ఆయన తన బెడ్రూమ్‌లోకి వెళ్లి తలుపు వేసుకున్నారు. అయితే పడుకున్నారని భావించిన కుటుంబ సభ్యులు సాయంత్రం సమయంలో తలుపులు కొట్టినప్పటికీ స్పందన లేకపోవడంతో బెడ్రూం తలుపులు పగలగొట్టారు. ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేళాడుతూ కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు హుటాహుటిన ఫణీంద్రకుమార్ నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహానికి తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువు లకు అప్పగించారు. పట్టణ ఎస్ఐ కె. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గత ఐదేళ్లు నువ్వు చేసింది అంతా క్రెడిట్ చోరీనే జగన్

## మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి



గుంటూరు, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: గత ఐదేళ్లు నువ్వు చేసింది అంతా క్రెడిట్ చోరీనే, అంతా దోపిడినే, విధ్వంసమే కదా జగన్ రెడ్డి అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుపాను సమయంలో చంద్రబాబు ప్రభుత్వం సత్వర స్పందన చూపిందని, నష్ట అంచనా నుంచి కేంద్ర కమిటీని రప్పించడం వరకు పార్టీఅధికార యంత్రాంగాలను సమన్వయం చేసి క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని నడిపించిన తీరును అందరూ ప్రశంసిస్తున్నారని చెప్పారు. కేంద్ర మాజీ కార్యదర్శి సుభాష్ చంద్ర ఘర్గ్ కూడా చంద్రబాబును "విజన్‌కు మారు పేరు" అంటూ అభినందించారని, రాష్ట్ర ప్రయోజనాల్లో రాజీపడని నాయకుడని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ విధ్వంసాన్ని విజన్‌గా చూస్తే, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, ఉద్యోగాలు, పెట్టుబడులతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎపి అభివృద్ధి, పెట్టుబడుల గురించి చర్చిస్తుంటే పులివెందుల ఎమ్మెల్యే మానసిక స్థితి దెబ్బతిని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధి జరిగిందని, క్రెడిట్‌ను చంద్రబాబు దోచుకుంటున్నారని చెప్పడం అమాయకత్వమా లేక నవ్వాలా అని ప్రశ్నించారు. 151 సీట్ల నుంచి 11కి పడిపోవడానికి మోసాలు, విధ్వంసమే కారణమని, ప్రజలు శిక్షించారని గుర్తుచేశారు.



కోటి దీపోత్సవంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న కేంద్రమంత్రి షెకావత్

# కోటి దీపోత్సవాన్ని జాతీయ పండుగగా గుర్తించాలి: కేంద్రమంత్రి షెకావత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు 7:** భక్తి టీవీ కోటీ దీపోత్సవం అద్భుతమైన కార్యక్రమమని కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పేర్కొన్నారు. భక్తి టీవీ కోటీ దీపోత్సవాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ప్రతిపాదనలు రాగానే కేంద్రం అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కోటీ దీపోత్సవం జాతీయ పండుగగానే కాకుండా అంతర్జాతీయ పండుగగా గుర్తింపు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. భక్తి టీవీ నిర్వహిస్తున్న కోటీ దిపోత్సవానికి శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




వందేమాతరం గేయానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా విజయవాడలో జాతీయ గీతాలాపన కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇతర ప్రముఖులు

# వందేమాతరం స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణం

● విద్వాంసులు నుంచి విప్లవకారుల వరకు ఈ గేయం కదిలించింది ● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయుల్లో వందేమాతరం గేయం స్ఫూర్తి నింపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విద్వాంసులు నుంచి విప్లవకారుల వరకు ఈ గేయం కదిలించిందన్నారు. వందేమాతరం స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వందే మాతరం గేయానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, కేబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కేబీఎన్ కళాశాలలో ప్రత్యేక వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ(సుజనా చౌదరి), రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ[illegible]శ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కేబీఎన్ కళాశాల సెక్రటరీ టి.శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. వి.నారాయణరావు, ప్రిన్సిపల్ డా. జి.కృష్ణవేణి తదితరులతో కలిసి భరతమాత చిత్రపటానికి పూలమాలలు అలంకరించారు. అదేవిధంగా వందేమాతరం రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాదాపు మూడువేల మంది విద్యార్థులతో వందేమాతరం గేయాలాపన చేశారు. ప్రధానమంత్రి సందేశాన్ని వర్చువల్‌గా వీక్షి[illegible]ంచారుఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని.. ఈ సందర్భంగా ఆ మహనీయులకు నివాళి అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వందేమాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి వేదికగా నిలిచిందని, ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపిందన్నారు. ఈరోజు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు కారణమైన వందేమాతరం ఔన్నత్యాన్ని యువత తెలుసుకొని, దేశభక్తిని, జాతీయతా భావనను పెంపొందించుకొని ముందడుగు వేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విజయవాడలో అలెన్ విద్యా కేంద్రం

విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త: దేశంలో ప్రతిష్టాత్మకమైన అలెన్ విద్యా సంస్థ బ్రాంచ్ ఎపిలో విజయవాడ, విశాఖలో నెలకొల్పడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సంస్థ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండడంతో జాతీయ అంతర్జాతీయ సంస్థలు తమ బ్రాంచ్లను నెలకొల్పుతున్నాయన్నారు. డిసిపి కేజీవి సరితా, అలెన్ ఆంధ్ర, తెలంగాణ సమన్వయకర్త సీతారాం నందూరి, వైస్ ప్రెసిడెంట్ అండ్ జోనల్ హెడ్ మహేష్ యాదవ్, టీఎస్ హెడ్ సంతోష్ సింగ్, తెలంగాణ హెడ్ సౌరభ్ తివారీ తదితరులు పాల్గొన్నారు.

8-11Pg5.qxd:8-11Pg5.qxd 1/1/02 6:52 AM Page 1





# మీరు ప్రశాంతంగా రిటైర్ కాలేరు

**- బీహార్ ఎన్నికల సభలో సిఇసిపై ప్రియాంక గాంధీ హెచ్చరికలు**

**పాట్నా, నవంబరు 7:** ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ నేరుగా కేంద్ర ఎన్నికల సంఘంను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. సిఇసి జ్ఞానేష్ కుమార్ పేరు ప్రస్తావిస్తూ, మీరు ప్రశాంతంగా పదవీ విరమణ చేయలేరంటూ హెచ్చరికలు చేశారు. రీగాలో శుక్రవారం ఎన్నికల సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ... "జ్ఞానేశ్ కుమార్.. మీరు ప్రశాంతంగా రిటైర్ అవుతారని అనుకుంటున్నారేమో.. అది జరగదు. జ్ఞానేశ్ కుమార్ పేరును మరిచిపోవద్దని ప్రజలకు చెప్పదలచుకున్నా"ను అని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఇసిలు ఎస్ఎస్ సంధు, వివేక్ జోషి పేర్లను కూడా గుర్తుపెట్టుకోవాలని ప్రియాంకగాంధీ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా "చోర్ చోర్" అంటూ ప్రియాంక మద్దతుదారులు నినాదాలు చేయడం కనిపించింది. హర్యానా ఎన్నికల్లో ఓట్ల అవకతవకలకు పాల్పడ్డారని, ప్రజలు తమకు జరిగిన మోసాన్ని మరిచిపోరని ప్రియాంక అన్నారు. ఇందులో ప్రమేయమున్న జ్ఞానేశ్ కుమార్, ఎస్ఎస్ సంధు, వివేక్ జోషిలు ప్రశాంతంగా రిటైర్ అవుతామని అనుకుంటే పొరపడినట్టేనని పేర్కొన్నారు. కాగా, ప్రియాంక గాంధీ వ్యాఖ్యలపై రాజకీయ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ జరుగుతుండగా ఎన్నికల అధికారులను బెదిరించడంలో ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నారు. రాజకీయ ప్రసంగాల పరిధి ఏమేరకు ఉండవచ్చనే దానిపై రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

# బీహార్‌లో ఎన్డీయె గెలుపు ఖాయం

**- మా ట్రాక్ రికార్డును నమ్మే రికార్డు స్థాయి పోలింగ్, - ఆర్‌జెడి, కాంగ్రెస్ పాలనలో రెడ్ టెర్రర్, - ఎన్‌డిఎ వచ్చాకే నక్సల్ హింసాకాండకు విముక్తి, - ఔరంగాబాద్ ఎన్నికల సభలో ప్రధాని మోడీ**

**పాట్నా, నవంబర్ 7:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తావిస్తూ, ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటరుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలోని ఎన్‌డిఏ డబుల్ ఇంజినీర్డ్ ప్రభుత్వంపై ప్రజలలో పెరుగుతున్న విశ్వాసం, నమ్మకానికి నిదర్శనమన్నారు. అలాగే తనకు, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ఉన్న ట్రాక్ రికార్డు, తమ పట్ల ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఏ) అఖండ విజయం సాధిస్తుందని మోడీ ధీమా వ్యక్తం చేశారు. ఔరంగాబాద్‌లో శుక్రవారం ఎన్నికల సభలో ప్రధాని మాట్లాడుతూ... "బీహార్ ప్రజలు అన్ని రికార్డులను బద్దలు కొట్టారు. స్వాతంత్రనయం తర్వాత రాష్ట్రంలో ఇది అతిపెద్ద పోలింగ్ శాతం. మొదటి దశలో దాదాపు 65శాతం ఓటింగ్ జరిగింది. బీహార్ యువత, రైతులు, మహిళలు బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏను ఆశీర్వదిచడానికి వస్తున్నారని ఇది చూపిస్తుంది" అని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ఓటర్లు తరలి వచ్చినందుకు భారత ఎన్నికల కమిషన్‌ను ప్రశంసించారు. ఆర్‌జెడి- కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతంలో జరిగిన రెడ్ టెర్రర్ భయానకతను గుర్తు చేస్తూ, ఔరంగాబాద్ చాలాకాలంగా నక్సల్ హింసాకాండ ఎదురొనకందని, నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం హయాంలోనే హింసాకాండ నుండి విముక్తి పొందిందని ప్రధాని మోడీ అన్నారు. "మోడీ- నితీశ్ ట్రాక్ రికార్డు ప్రజల ముందుంది. తాము ఏదైతే చెప్పానో అదే చేశా. రామాలయం నిర్మిస్తామన్నాం. అది జరిగిందా లేదా? 370వ అధికరణ కుప్పకూలుతుందని చెప్పాం. అది సాకార మైందా లేదా?" అని మోడీ ప్రశ్నించారు. నితీష్ కుమార్ సీఎంగా ఉన్న మొదటి తొమ్మిదేళ్ల కేంద్రం లోని కాంగ్రెస్- ఆర్‌జెడి ప్రభు త్వం ఆయనను పనిచేయనీయలేదని, 2014లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత బీహార్ అభివృద్ధి కోసం మూడు రెట్లు అధికంగా నిధులు కేటాయించా మని వివరించారు. మహాకూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్‌జెడి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సైతం విశ్వసించడం లేదని అన్నారు. కాంగ్రెస్ బిహార్ అధ్యక్షుడిని ఆర్‌జెడి అవమానించిందని చెప్పారు. గత 35-40 ఏళ్లుగా ఎప్పుడూ గెలవని సీట్లను మాత్రమే కాంగ్రెస్‌కు ఆర్‌జెడి ఇచ్చిందన్నారు. పలుచోట్ల రెండు పార్టీలు ఒకరిపై మరొకరు పోటీ చేస్తున్నాయని, సొంత సహచరులను నమ్మని వారు ఎవరికైనా ఎలా మేలు చేస్తారని ప్రధాని ప్రశ్నించారు. ఎన్‌డిఏ మేనిఫెస్టోను ప్రజలు విశ్వ సించారని, రాష్ట్రంలో లక్షలాది రిక్రూట్‌మెంట్లు తాము జరపడమే ఇందుకు కారణమని చెప్పారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ ట్రాక్ రికార్డు ఏమిటో ప్రజలకు బాగా తెలుసునని, భూములకు ఉద్యోగాలిచ్చారన్నారు.



## అహ్మదాబాద్ ప్రమాదంలో పైలట్ ఇన్ కమాండ్‌ను నిందించలేం

**పిటిషన్ విచారణలో సుప్రీం సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, నవంబరు 7:** అహ్మదాబాద్‌లో 260 మంది ప్రాణాలను బలిగొన్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనలో పైలట్‌ఇన్‌కమాండ్‌ను నిందించలేమని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనకు సంబంధించి పైలట్ తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)లకు నోటీసులు జారీ చేసింది. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానానికి పైలట్‌ఇన్‌కమాండ్‌గా పనిచేసిన సుమీత్ సబర్వాల్ ఈ ప్రమాదంలో మరణించారు. ఆయన తండ్రి పుష్కరాజ్ సబర్వాల్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్ఐపీ) ఈ ఘటనపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ఈ ఏడాది జులైలో విడుదల చేసిన ప్రాథమిక నివేదికను వారు తమ పిటిషన్‌లో సవాల్ చేశారు. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయిందని ఏఏఐబీ తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. రెండు ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఒకదాని తర్వాత ఒకటి వేగంగా "కటాఫ్" పొజిషన్‌లోకి వెళ్లాయని తెలిపింది. సుమారు 10 సెకన్ల తర్వాత స్విచ్‌లను తిరిగి ఆన్ చేసినప్పటికీ, అప్పటికే ఇంజిన్లు ఆగిపోయి (ఫ్లేమ్డ్ అవుట్) విమానం కుప్పకూలిందని నివేదికలో వివరించింది. ఈ నివేదికతో విభేదిస్తూ పైలట్ తండ్రి, పైలట్ల సంఘం దాఖలు చేసిన పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, పైలట్‌ను నిందించలేమని వ్యాఖ్యానిస్తూ కేంద్రం, డీజీసీఏల నుంచి వివరణ కోరింది. ఈ కేసులో తదుపరి విచారణ జరగనుంది.

## టీఎంసి ఎంపికి తప్పని సైబర్ మోసం

**బ్యాంక్ ఖాతానుంచి రూ.50 లక్షలు స్వాహా**

**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సొమ్ము కాజేసేందుకు నేరగాళ్లు కొత్త కొత్త దారులను వెతుక్కుంటున్నారు. సామాన్యులతోపాటూ సెలబ్రిటీలు కూడీ వీరి ఉచ్చులో పడి రూ.లక్షలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఓ ఎంపీ సైబర్ మోసానికి బలయ్యారు. ఆయన బ్యాంక్ అకౌంట్ నుంచి నేరగాళ్లు ఏకంగా రూ.50లక్షలు వరకూ కాజేశారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, నాలుగుసార్లు లోకసభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ సైబర్ మోసానికి బలయ్యారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎంపీ ఖాతాను సైబర్ నేరగాళ్లు నకిలీ పత్రాలను ఉపయోగించి యాక్సెస్ చేశారు. నకిలీ పాన్, ఆధార్ కార్డులను ఉపయోగించి మోసానికి పాల్పడ్డారు. అకౌంట్ నుంచి ఏకంగా రూ.56లక్షలు కాజేశారు. ఈ సొమ్మును వివిధ ఖాతాలకు తరలించడం, ఏటీఎమ్ ద్వారా విత్‌డ్రా చేయడంతోపాటూ ఆభరణాల కొనుగోళ్లకు ఉపయోగించినట్లు తేలింది.

## భారత్‌నుంచి వచ్చిన ఫోన్‌కాలే ప్రాణాలు కాపాడింది!: షేక్ హసీనా



**ఢాకా, నవంబర్ 7:** బంగ్లాదేశ్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన అల్లర్లలో ముష్కరుల దాడి నుంచి కేవలం 20 నిమిషాల వ్యవధిలో ఆమె తప్పించుకుని సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారు. ఆమె అక్కడి నుంచి తప్పించుకోవడానికి భారత్ నుంచి వచ్చిన ఫోన్ కాల్ కారణమని తెలుస్తోంది. ఆమె ప్రాణాలను కాపాడింది భారత్ నుంచి వచ్చిన ఫోన్ కాలేనని తెలియజేస్తూ ఒక పుస్తకం త్వరలో విడుదల కానుంది. ది స్టోరీ ఆఫ్ ఆన్ అన్‌ఫినిష్డ్ రెవెల్యూషన్ అనే పేరుతో రానున్న ఈ పుస్తకంలో పలు ఆసక్తికర విషయాలను పొందుపరిచారు. గత ఏడాది బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. ఆ నిరసనల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు తీవ్ర హింసాత్మకంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం విడిచి భారత్‌కు వచ్చారు. ఆమె అధికారిక భవనం గణభవన్ నుండి బయటకు వచ్చిన సరిగ్గా 20 నిమిషాలకు నిరసనకారులు అక్కడకు చొచ్చుకువచ్చారు. వారు రావడానికి ముందే ఆమె సురక్షితంగా బయటపడ్డారు. పరిస్థితులు అదుపు తప్పుతున్నప్పటికీ, తాను బంగ్లాదేశ్‌ను విడిచి వెళ్లబోనని షేక్ హసీనా కరాఖండీగా చెప్పినట్లు ఆ పుస్తకంలో పేర్కొన్నారు. ఆమెను బంగ్లాదేశ్ విడిచి వెళ్లేందుకు ఒప్పించాలని సోదరి రెహానా, అమెరికాలో ఉంటున్న ఆమె కుమారుడు వాజీద్‌కు బంగ్లా ఆర్మీ చీఫ్, ఎయిర్ ఫోర్స్, నేవీ చీఫ్‌లు సూచించినట్లు సమాచారం. నిరసనకారులు గణభవన్ వైపుకు దూసుకొస్తున్న సమయంలో హసీనా ప్రయాణించే విమానానికి తమ గగనతలంలోకి ప్రవేశించేందుకు భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది ఆ పుస్తకంలో పేర్కొన్న వివరాల ప్రకారం, 2024 ఆగస్టు 4న మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు భారత్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని, ఆ ఫోన్ చేసింది హసీనాతో బాగా పరిచయమున్న ఒక ఉన్నతాధికారి అని తెలుస్తోంది. ఆ సంభాషణ చాలా క్లుప్తంగా ముగిసింది. ఇప్పటికే చాలా ఆలస్యమైందని, వెంటనే గణభవన్‌ను వీడకపోతే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆ అధికారి హసీనాను అప్రమత్తం చేశారని, భవిష్యత్తులో పోరాటం చేయడానికి ప్రాణాలతో ఉండటం ముఖ్యమని సూచించారని ఆ పుస్తకంలో పేర్కొన్నారు. ఆ మాటలకు షాక్ తిన్న హసీనా, బంగ్లాదేశ్‌ను వీడాలని నిర్ణయం తీసుకోవడానికి ఆ తర్వాత కూడా అరగంట సమయం తీసుకున్నారని ఆ పుస్తకంలో పేర్కొన్నారు. ఆ సందేశాన్ని పూర్తిగా విశ్వసించిన ఆమె, దేశం విడిచి వెళ్ళే ముందు తన ప్రసంగాన్ని రికార్డు చేయాలని భావించారని వెల్లడించారు. అయితే, ముష్కరులు ఏ క్షణమైనా లోపలకి చొచ్చుకు వచ్చే అవకాశం ఉండటంతో సైన్యాధికారులు ప్రసంగం రికార్డు చేయడానికి అంగీకరించలేదు. అనంతరం సోదరి రెహానా హసీనాను బలవంతంగా కారులో కూర్చోబెట్టారు. మధ్యాహ్నం 2.33 గంటల సమయంలో చాపర్ బంగ్లాదేశ్‌లో టేకాఫ్ అయి అరగంటలో భారత్‌లో దిగిందని, అప్పటి నుంచి ఢిల్లీలో ఆమెకు భారత ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఆ పుస్తకం పేర్కొంది. ఆ రోజు భారత్ నుంచి ఫోన్ కాల్ రాకపోతే తన తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్‌లాగే హసీనా కూడా హత్యకు గురయ్యేవారని ఆ పుస్తకంలో ఆందోళన వ్యక్తం చేశారు.

## సుఖోయ్ తయారీ పరిజ్ఞానం మొత్తం బదలీకి రష్యా సుముఖం

## ఇక భారత్‌లోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌లోనే జెట్‌ల తయారీ




**మాస్కో, నవంబరు 7:** భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని చేరుకోబోతోంది. రష్యాకు చెందిన అత్యాధునిక ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ ఎస్‌యు57 (సుఖోయ్57)ను భారీ ఎత్తున ఉత్పత్తి చేసే సామర్థ్యం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు ఉందని రష్యా టెక్నికల్ బృందం నిర్ధారించింది. కేవలం ఉత్పత్తికి అనుమతి ఇవ్వడమే కాకుండా, సోర్స్ కోడ్‌లు సహా పూర్తి టెక్నాలజీని బదిలీ చేయడానికి కూడా రష్యా ముందుకొచ్చింది. ఈ ఒప్పందం ఖరారైతే, ప్రపంచంలోని అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానాల్లో ఒకటైన ఎస్‌యు57 ఇకపై భారత్‌లోనే తయారు కానుంది. సుఖోయ్ డిజైన్ బ్యూరో, ఇతర రక్షణ సంస్థలతో కూడిన రష్యా బృందం సెప్టెంబర్ నెలలో హెచ్ఏఎల్ సౌకర్యాలను సందర్శించింది. ఎస్‌యూ57ఈ యుద్ధ విమానాల దేశీయ ఉత్పత్తికి అవసరమైన మౌలిక సదుపాయాల్లో దాదాపు 50 శాతం ఇప్పటికే హెచ్ఏఎల్ వద్ద ఉన్నాయని ఈ బృందం తన నివేదికలో స్పష్టం చేసింది. హెచ్ఏఎల్ సుమారు 505 స్టెల్త్ జెట్లను తయారుచేయగలదని నివేదికలో పేర్కొన్నది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఢిల్లీ పర్యటనకు కొద్ది రోజుల ముందు ఈ నివేదికను సమర్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పుతిన్ పర్యటనలోనే ఈ కీలక ఒప్పందంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని భావిస్తున్నారు. గతంలో సుఖోయ్‌ఎస్‌యు30 ఫైటర్ జెట్లను భారత్‌లో విజయవంతంగా ఉత్పత్తి చేసిన అనుభవం హెచ్ఏఎల్‌కు ఉంది. 2000 సంవత్సరంలో కుదిరిన ఒప్పందం మేరకు ఈ జెట్లను హెచ్ఏఎల్ తయారు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే రష్యా బృందం బెంగళూరు, నాసిక్, కోరాపుట్‌లోని హెచ్ఏఎల్ యూనిట్లను సందర్శించి, ఇక్కడి తయారీ సామర్థ్యాలను, సాంకేతిక సంసిద్ధతను అంచనా వేసింది. రష్యా నివేదిక నేపథ్యంలో, పెట్టుబడులు పెట్టాల్సిన కీలక రంగాలను గుర్తిస్తూ హెచ్ఏఎల్ కూడా ఒక అంతర్గత నివేదికను సిద్ధం చేస్తోంది. అత్యాధునిక కాంపోజిట్ మెటీరియల్స్, రాడార్‌ను తప్పించుకునే కోటింగ్స్, డిజిటల్ డిజైన్, నెక్స్ట్ జనరేషన్ ఇంజిన్ టెస్ట్ బెడ్స్ వంటి వాటిపై దృష్టి సారించనుంది. ఎస్‌యు57ని జెట్ల సంయుక్త ఉత్పత్తి భారత వైమానిక దళాన్ని గణనీయంగా బలోపేతం చేస్తుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తగ్గుతున్న ఫైటర్ జెట్ల స్క్వాడ్రన్ల సమస్యను అధిగమించడంతో పాటు, ప్రపంచ ఏరోస్పేస్ రంగంలో భారత్ స్థాయిని ఇది మరింత పెంచుతుంది. దేశీయంగా అభివృద్ధి చేస్తున్న ఐదో తరం ఫైటర్ జెట్ ప్రోగ్రామ్‌కు కూడా ఈ ప్రాజెక్ట్ అదనపు బలాన్ని ఇస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## వెనిజులాపై కమ్ముకుంటున్న అమెరికా యుద్ధమేఘాలు!

**కారకాస్, నవంబరు 7:** అమెరికా, వెనిజులా మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. నిన్న రెండు అమెరికా ఎఫ్52 బాంబర్లు కరేబియన్ సముద్రంలో వెనిజులా తీరం వెంబడి ప్రయాణించాయి. అమెరికా సైనిక విమానాలు ఈ ప్రాంతంలో శక్తి ప్రదర్శన చేయడం ఇది నాలుగోసారి కాగాఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న వైరాన్ని మరింత పెంచింది. విమాన కదలికలను ట్రాక్ చేసే వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24 డేటా ప్రకారం, ఈ రెండు బాంబర్లు వెనిజులా తీరానికి సమాంతరంగా ప్రయాణించాయి. ఆ తర్వాత రాజధాని కరాకస్‌కు ఈశాన్య దిశలో కాసేపు చక్కర్లు కొట్టి, తిరిగి తీరం వెంబడి ప్రయాణిస్తూ ఉత్తర దిశగా సముద్రంలోకి వెళ్లిపోయాయి. అక్టోబర్ మధ్య నుంచి అమెరికా సైనిక విమానాలు వెనిజులా సమీపంలో ప్రయాణించడం ఇది నాలుగోసారి. గతంలో ఒకసారి ఎఫ్52, రెండుసార్లు బి1బిబాంబర్లు ఇలాంటి విన్యాసాలు చేశాయి. ఈ ప్రాంతంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సైనిక చర్యలు చేపడుతున్నామని వాషింగ్టన్ చెబుతోంది. ఇందులో భాగంగానే యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ యుద్ధనౌక బృందాన్ని లాటిన్ అమెరికాకు పంపింది. ప్యూర్టోరికోలో ఎఫ్35 స్టెల్త్ యుద్ధ విమానాలను, కరేబియన్ సముద్రంలో ఆరు నౌకాదళ నౌకలను మోహరించింది. సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు డ్రగ్స్ రవాణా చేస్తున్నాయనే ఆరోపణలతో 17 నౌకలపై దాడులు చేశామని, ఈ దాడుల్లో 67 మంది మరణించారని అమెరికా పేర్కొంది. అయితే, లక్ష్యంగా చేసుకున్న నౌకలు మాదకద్రవ్యాల రవాణాకు ఉపయోగించబడ్డాయని గానీ, అవి దేశానికి ముప్పుగా పరిణమించాయని గానీ అమెరికా ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలను విడుదల చేయలేదు. ఈ సైనిక కదలికలు, దాడులతో ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. డ్రగ్స్ నిరోధం అనేది కేవలం ఒక సాకు మాత్రమేనని, అధ్యక్షుడు నికోలస్ మాదూరో ప్రభుత్వాన్ని కూలదోయడానికే వాషింగ్టన్ కుట్ర పన్నుతోందని వెనిజులా తీవ్రంగా ఆరోపిస్తోంది.

## నాన్సీపెలోసీ రిటైర్‌మెంట్‌ప్రకటించి అమెరికాకు ఎంతో మేలుచేసారు: ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 7:** చట్టసభలో స్పీకర్‌గా పనిచేసిన నాన్సీపెలోసీ తాను ఇక రాజకీయాలనుంచి రిటైర్ అవుతానని ప్రకటించడంతో డొనాల్డ్‌ట్రంప్ ఛలోక్తులు వేస్తూ ఆమెచాలా చెడ్డనేత అని అవినీతిపరు రాలంటూ ఆమె పోవడం వల్ల అమెరికాకు ఎంతోమేలు జరిగిందని వ్యాఖ్యలుచేసారు. నాన్సీ పెలోసీ తాను ఇక రిటైర్ కావాలనుకుంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ట్రంప్ ఆమెపై ఉన్న వ్యతిరేకతను మొత్తం వెళ్లగక్కారు. దేశానికి చెడుజరిగే అంశాలపైనే నాన్సీ ఫోకస్‌పెట్టారని, ఆమె అవినీతి పరురాలని, ఎంతో చెడ్డపనులుచేసే మహిళ అని ఆమె రిటైర్‌కావడం అమెరికాకు ఎంతోమేలు జరిగిందని వ్యంగ్యోక్తులు విసిరారు. దేశప్రతిష్టను ఎంతో దెబ్బతీసారని, ఆమె రిటైర్ అవుతూ దేశానికి ఎంతో మేలుచేసారని వైట్‌హౌస్‌లో మీడియాతోమాట్లాడుతూ వ్యాఖ్యలుచేసారు. అమెరికా ప్రతినిధుల సభకు మళ్లీఎన్నికకావాలని కోరుకోవడంలేదని నాన్సిపెలోసీ ప్రకటించారు. శాన్‌ఫ్రాన్సిస్కోకు 40 ఏళ్లపాటు ప్రాతినిధ్యం వహించిన ఆమె గురువారం తాజాగా తన రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని ప్రకటించారు. స్పీకర్ కార్యాలయంలో తన చివరి ఏడాది పూర్తి చేసానని ఆమెచెపుతూ తాను శాన్‌ఫ్రాన్సిస్కోను ఎంతోప్రేమించానని, చరిత్ర సృష్టించానని ఆమె పేర్కొన్నారు. ప్రగతిపథంలోనే నడిచామని ఆమె చెప్పారు.

## సంక్షిప్తంగా..

### శబరిమలకు 60 ప్రత్యేక రైళ్లు



**తిరువనంతపురం, నవంబర్ 7:** శబరిమల వెళ్లే భక్తులకు శుభవార్త. భక్తుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల మీదుగా శబరిమలకు మొత్తం 60 ప్రత్యేక రైళ్లు నడుపు తున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్లు నవంబర్, డిసెంబర్, జనవరిలోని పలు తేదీల్లో సర్వీసు లందించనున్నాయి. చర్లపల్లి, కొల్లం, చర్లపల్లి ప్రత్యేక రైళ్లు పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంట మీదుగా మొత్తం 20 సర్వీసులందించనున్నాయి. నర్సాపూర్ - కొల్లం - నర్సాపూర్ రైళ్లు విజయవాడ, గూడూరు, రేణిగుంట మీదుగా 20 సర్వీసులు అందించనున్నాయి. మచిలీపట్నం - కొల్లం - మచిలీపట్నం రైలు గూడూరు, రేణిగుంట మీదుగా 10 సర్వీసులు అందిస్తాయి. మచిలీపట్నం - కొల్లం - మచిలీపట్నం రైళ్లు గుంటూరు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా 10 సర్వీసులందిస్తాయి.

### 15 యేళ్లనాటి హత్యకేసులో భర్త అరెస్టు!



**న్యూఢిల్లీ, నవంబరు 7:** దాదాపు 15 ఏళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసు మిస్టరీని ఢిల్లీ పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. భార్యను హత్య చేసి, అది ఆత్మహత్యగా చిత్రీకరించి పరారైన భర్తను గుజరాత్‌లో అరెస్ట్ చేశారు. నిందితుడు నరోత్తమ్ ప్రసాద్‌ను ఢిల్లీకి తరలించి, తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. 2010 మే 31న ఢిల్లీలోని జహంగీర్‌పురి ప్రాంతంలోని ఒక ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకుని ఇంటి తలుపులు పగలగొట్టి చూడగా, 25 ఏళ్ల మహిళ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో నేలపై పడి ఉంది. సంఘటనా స్థలంలో ఒక సూసైడ్ నోట్ కూడా లభించింది. విచారణ ప్రారంభించిన పోలీసులకు మృతురాలి భర్త నరోత్తమ్ ప్రసాద్‌పై అనుమానం కలిగింది. అప్పటికే అతను పరారీలో ఉండటంతో అనుమానం బలపడింది. దీంతో పోలీసులు అతడిని నిందితుడిగా ప్రకటించి, అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.10,000 రివార్డు కూడా ప్రకటించారు.

### సైనిక్ స్కూల్‌లో ర్యాగింగ్




**గాంధీనగర్, నవంబర్ 7:** ఒక సైనిక్ స్కూల్‌లో జూనియర్లపై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. బలవంతంగా శిక్షించడంతో పాటు కర్రతో వారిని కొట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని బాలచాడి సైనిక స్కూల్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక సీనియర్ విద్యార్థి టవల్ ఉన్నాడు. జూనియర్ స్టూడెంట్స్‌ను అతడు వేధించాడు. పుష్ అప్‌లు తీయమని బలవంతం చేశాడు. ఆ పొజిషన్‌లో ఉన్నవారిని వరుసగా కర్రతో కొట్టాడు. దీంతో కొందరు జూనియర్లు బాధతో అల్లాడిపోయారు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.

### యువకుడిపై దాడి, నాలికతో కాళ్లు నాకించిన వైనం



**సూరత్, నవంబరు 7:** గుజరాత్‌లోని సూరత్ నగరంలో మానవత్వం సిగ్గుపడే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ యువకుడిని దారుణంగా కొట్టి, కత్తితో బెదిరించి, బలవంతంగా కాళ్లు నాకించారు. ఈ పైశాచిక చర్యను నిందితుడే స్వయంగా తన ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం గమనార్హం. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ కావడంతో ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన సుధీర్ పాండే అనే యువకుడు ఉపాధి కోసం సూరత్‌కు వచ్చి అమ్రోలి ప్రాంతంలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. అక్కడే ఈ దాడి జరిగింది. దాడికి పాల్పడిన వ్యక్తిని బాధితుడు "భోలా భాయ్" అని పిలుస్తున్నట్లు వీడియోలో వినిపిస్తోంది. నిందితుడు కత్తి చూపించి సుధీర్‌ను బెదిరిస్తూ తీవ్రంగా కొట్టాడు. 'భోలా భాయ్, నన్ను క్షమించు. నేను ఇకపై ఎప్పుడూ సూరత్‌కు తిరిగి రాను' అని బాధితుడు వేడుకుంటున్న దృశ్యాలు వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## బంగారు, వెండి బల్లుల తాపడాలు మారలేదు : స్పందించిన కంచి ఆలయం



**చెన్నై, నవంబరు 7:** తమిళనాడులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో బల్లుల విగ్రహాలకు ఉన్న తాపడాలను మార్చినట్లు ఫిర్యాదు అందడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఆలయ మేనేజ్‌మెంట్ స్పందిస్తూ ఆరోపణలను తోసిపుచ్చింది. ఆ విగ్రహాల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. 'ఆలయంలోని బంగారు, వెండి బల్లుల విగ్రహాలు సీలింగ్‌కు అలాగే ఉన్నాయి. వాటిని తొలగించడం గానీ, తాపడాలను మార్చడం గానీ చేయలేదు. దీనిపై ఆలయాల ఉద్యమకారుడు తప్పుడు, నిరాధార ఆరోపణలు చేశారు. ఆయనపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం' అని ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి శుక్రవారం వెల్లడించారు. కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో ప్రస్తుతం పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆలయంలోని పురాతన బంగారు, వెండి బల్లుల తాపడాలను మార్చేసి వాటి స్థానంలో కొత్త తాపడాలను ఏర్పాటు చేశారని శ్రీరంగానికి చెందిన రంగరాజ నరసింహ ఫిర్యాదు చేశారు. దీంతో విగ్రహాల అక్రమ తరలింపు నిషేధ విభాగం పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయ ఇఒ రాజ్యలక్ష్మిని పోలీసులు 8 గంటలపాటు విచారించారు. ఆలయంలోని ఇతర సిబ్బందిని కూడా ప్రశ్నించారు.

ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైనప్పుడు విచారణకు రావాలని ఆయల ఇఒ, సిబ్బందిని ఆదేశించినట్లు తెలిసింది. 108 దివ్య క్షేత్రాల్లో ఒకటైన కాంచీపురంలోని ఈ ప్రసిద్ధ వరదరాజస్వామి ఆలయంలో బంగారు, వెండి బల్లులు విశిష్టమైనవి. నిత్యం ఈ ఆలయాన్ని దేశం నలుమూలల ఉంచి వచ్చే భక్తులు దర్శించుకుంటారు. ఇక్కడి బంగారు, వెండి బల్లులను తాకితో దోషనివారణ జరుగుతుందని నమ్మకం.

### అమరావతిలో రూ.212 కోట్లతో
# గవర్నర్ బంగ్లా నిర్మాణం
### టెండర్లు పిలిచిన ఎపిసిఆర్‌డిఏ

రాజంపేట, నవంబరు 7 ప్రభాతవార్త: రాజధాని అమరావతిలో రాష్ట్ర గవర్నర్‌కు బంగ్లా, ఉద్యోగులు అతిథి గృహాలు, ఇతర పనులు చేపట్టేందుకు రూ.212.22 కోట్ల అంచనా వ్యయంతో పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపి సిఆర్‌డిఏ టెండర్లను శుక్రవారం ఆహ్వానించింది. అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ పరిధిలోనే గవర్నర్ రెసిడెన్స్ కాంప్లెక్స్ నిర్మిస్తారు. అసెంబ్లీ దర్బార్ హాల్, రెండు అతిథి గృహాలు, సిబ్బందికి 68 క్వార్టర్స్ నిర్మిస్తారు. 144 మందికి ఆకామిడేషన్ కల్పించేలా బరాక్స్ నిర్మిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణం పనులు జరుగుతున్న ప్రాంతంలోనే గవర్నర్ రెసిడెన్స్ కాంప్లెక్స్ చేపడతారు. బిడ్‌లో పాల్గొనేందుకు ఈనెల 20 చివరి గడువుగా నిర్ణయించారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేసి గుత్తేదారును ఖరారు చేస్తారు.

### తహసీల్దార్లు, ఆర్డీవోలు, డీఆర్వోలకు
## టోల్ ఫీజు మినహాయింపు ఇవ్వండి
### - మోర్త్ కార్యదర్శికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ

విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని జాతీయ రహదారుల మీదుగా ప్రయాణించే తహసీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు (ఆర్డీఓ కేడర్), స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు (డిఆర్వో కేడర్) తదితర అధికారుల వాహనాలకు టోల్ ఫీజుల నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అధికారిక కార్యక్రమాల కోసం ప్రయాణించే ఆయా అధికారుల సొంత, అద్దె వాహనాలకూ వారి వద్ద ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డు చూసి టోల్‌ఫీజు వసూలు చేయకుండా మినహాయించాలని కోరింది. ఈ మేరకు ఆర్‌అండ్‌బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) కార్యదర్శికి లేఖ రాశారు. ఈ అధికారుల వాహనాలకు టోల్ ఫీజు తీసుకోకుండా చూడాలంటూ ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. దీంతో ఆర్‌అండ్‌బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మోర్త్‌కు లేఖ రాశారు. ఆయా అధికారులంతా ఎన్నికలు, జనాభా లెక్కలు, ప్రకృతి విపత్తులు, జాతీయ రహదారులకు భూసేకరణ విధుల కోసం, ప్రభుత్వం నిర్వహించే రాష్ట్ర, ప్రాంతీయ, జిల్లా స్థాయి సమావేశాలకు వివిధ కోర్టులో కేసుల నిమిత్తం హాజరయ్యేందుకు జాతీయ రహదారులపై ప్రయాణిస్తుంటారని, వీరికి టోల్ ఫీజు నుంచి మినహాయించేలా జాతీయ రహదారుల అధికారులకు తగిన ఆదేశాలివ్వాలని లేఖలో కోరారు.

## ఆ గోడ కూల్చేందుకు
# రూ.32 లక్షలు చెల్లించండి
### - విజయసాయిరెడ్డి కుమార్తెకు హైకోర్టు ఆదేశం

విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: భీమిలి బీచ్‌కు సమీపంలో సిఆర్‌జడ్ నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన కాంక్రీట్ గోడలో ఇప్పటికే కొంతభాగాన్ని కూల్చేయగా, మిగిలింది కూడా కూల్చేందుకు రూ.31.97 లక్షలు 2 వారాల్లో జీవీఎంసీకి జమ చేయాలని వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డిని, అవ్యాన్ రియల్టర్స్ కంపెనీని హైకోర్టు ఆదేశించింది. కాంక్రీట్ గోడ నిర్మించి పర్యావరణానికి నష్టం చేసినందుకు రూ.17.46 కోట్లు చెల్లించాలని కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ (ఎంఓఈఎఫ్) నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికపై అభ్యంతరాలు తెలిపేందుకు 2 వారాల సమయం ఇచ్చింది. ఎంఓఈఎఫ్ తుది నిర్ణయంపై అభ్యంతరం ఉంటే తగిన వేదికలో సవాలు చేసుకునేందుకు నేహారెడ్డికి, ఆమె కంపెనీకి అవకాశం ఇచ్చింది. మరోవైపు షోకాజ్ నోటీసులకు సమాధానంగా రెస్టోబార్ల యజమానులు ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకొని 2 వారాల్లో తగిన ఉత్తర్వులు జారీ చేయాలని జివిఎంసి అధికారులను ఆదేశించింది. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్.రఘునందన్ రావుతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది.


## టిడిపి కార్యాలయంలో ప్రజావేదిక షెడ్యూల్

గుంటూరు, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించే 'ప్రజా వేదిక'కు సంబంధించి శనివారం నుండి పాల్గొనే నాయకుల షెడ్యూల్ వివరాలను టిడిపి కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు వెల్లడించారు. ఈనెల 8వ తేదీ శనివారం రోజున మంత్రి కొల్లు రవీంద్ర, ఎపిసిఒబి ఛైర్మన్ గన్ని వీరాంజినేయులు, 10న 'మండలి' చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎపిఎఫ్‌డిసిఎల్ ఛైర్మన్ సుజయకృష్ణా రంగారావు, 11న మంత్రి ఎన్ఎండి ఫరూక్, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, 12న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎపిఐడబ్ల్యూఎబి ఛైర్మన్ డాక్టర్ శివ ప్రసాద్, 13న మంత్రి కొలుసు పార్థసారథి, ఎపిహెచ్‌బి ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు, 15న శనివారం ఎమ్మెల్సీ బిటి నాయుడు, ఎపి కెవిఐబి ఛైర్మన్ కెకె చౌదరి పాల్గొంటారని తెలిపారు. ఇదిలా ఉండగా, ప్రతి శుక్రవారం ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. కావున ఆరోజున కేంద్ర కార్యాలయంలో ఎలాంటి గ్రీవెన్స్ కార్యక్రమం ఉండదన్నారు.



## సూరమాలలో సురక్షిత తాగునీటి ప్రాజెక్టు ప్రారంభం

తొట్టంబేడు, నవంబరు 7 ప్రభాతవార్త: గ్రామీణులకు సురక్షితమైన మంచినీటిని పొందేలా తిరుపతి ఐఐటి ఇంక్యూబేటెడ్ చేయబడిన ప్రాజెక్టును తొట్టంబేడు మండలంలోని మారుమూల గ్రామం రౌతుసూరమాలలో శుక్రవారం ప్రారంభించారు. తిరుపతి ఐఐటి సౌజన్యంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎన్‌జిఇఎన్ డైరెక్టర్ ప్రొఫేసర్ షాహాబుద్దీన్ వివరించారు. ఈ ప్రాజెక్టు ఆధునాతన కెపాసిటవ్ డియోనైజేషన్ (సిడిఐ) ఆధారిత నీటి శుద్ధీకరణ వ్యవస్థను విజయవంతంగా పనిచేస్తుందన్నారు. పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంజనీర్‌తోపాటు బొజ్జల బృందమ్మ, మండల తెలుగుదేశం నాయకుడు రావిళ్ళ మునిరాజా నాయుడు తదిరులు పాల్గొన్నారు.




ట్రోంసోలోని నార్వే సీఫుడ్ కౌన్సిల్ ప్రధాన కార్యాలయంలో ఎంపి పుట్టా మహేష్, భారత ఎంపిల బృందం

# ఎపి ఆక్వా పరిశ్రమతో కలిసి పనిచేయండి

### నార్వే సీఫుడ్ కౌన్సిల్‌కు ఎంపి పుట్టా వినతి

ఏలూరు, నవంబరు 7 ప్రభాతవార్త: నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ ట్రోంసోలోని "నార్వే సీఫుడ్ కౌన్సిల్" ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. నార్వేలో ఆక్వా రంగం అభివృద్ధి, సముద్ర ఆధారిత ఉత్పత్తుల వాణిజ్యం లాభదాయకంగా నడిపిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లలో నార్వేజియన్ సముద్ర ఆహార విలువను పెంచడానికి ఆక్వా పరిశ్రమలతో కలిసి కౌన్సిల్ పనిచేస్తున్న విధానాన్ని ఆసక్తిగా విన్న ఏలూరు ఎంపి, భారతదేశం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రంగం అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని, దీనిపై తన పర్యటనలో దృష్టి పెట్టాలని మంత్రి నారా లోకేష్ చెప్పిన విషయాన్ని నార్వే అధికారులకు తెలియచేసారు. ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించవలసిందిగా "నార్వే సీఫుడ్ కౌన్సిల్" సభ్యులను ఎంపి ఆహ్వానించారు. అంతకు ముందు ఆర్కిటిక్ కౌన్సిల్ కార్యాలయాన్ని, నార్వేజియన్ పోలార్ ఇన్స్టిట్యూట్‌ను భారత ఎంపిల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మత్స్య, మైనింగ్, సముద్ర రవాణా, పెట్రోలియం రంగాలలో సమగ్ర వనరుల నిర్వహణ, వాతావరణ మార్పులపై పరిశోధన, పర్యవేక్షణ జరుగుతున్న తీరును ఆర్కిటిక్ కౌన్సిల్ డైరెక్టర్ మాథ్యూ పార్కర్ భారత బృందానికి వివరించారు. ట్రోంసోలోని ఫిన్‌మార్క్ కౌంటీలోని కారజోహ్కా గ్రామంలో ఉన్న "సామీ పార్లమెంట్"ను సందర్శించారు. నార్వేలోని సామీ వారసత్వం కలిగిన ప్రజలకు ప్రతినిధిగా ఉంటూ, సామీ ప్రజల కోసం సాంస్కృతిక స్వయంప్రతిపత్తి సంస్థగా పనిచేస్తున్న తీరును అక్కడి అధికారులు భారత ప్రతినిధి బృందానికి వివరించారు.

### ఇంధన సామర్థ్య, సంరక్షణ కార్యక్రమాల
# అమలుకు చర్యలు తీసుకోండి
### ఎపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.నాగలక్ష్మి



విజయవాడ, నవంబరు 7 ప్రభాత వార్త ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఇంధన సామర్థ్య, ఇంధన సంరక్షణ కార్యక్రమాలను వేగవంతంగా అమలు అమలు చేసి రాష్ట్ర ఇంధన సామర్థ్య లక్ష్యాలను సాధించాలని ఎపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్, స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ (ఎపిఎస్ఇసిఎం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్ర వారం విజయవాడలోని విద్యుత్ సౌధలో ఎపిఎస్ఇసిఎం అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ, ఇంధన సామర్థం రాష్ట్ర ఇంధనరంగ పురోగతిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. భవనాలు, పరిశ్రమలు, మునిసిపాలిటీలు, వ్యవసాయం, రవాణా రంగాల్లో ఇంధన సామర్థ్యం, ఇంధన పొదుపుకు సంబంధించి స్పష్టమైన ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలని సిఇఒ సూచించారు. అన్ని కార్యక్రమాలు స్టేట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఏక్షన్ ప్లాన్, ఎనర్జీ కన్సర్వేషన్ ఎఫిషియెన్సీ పాలసీ 2023-28కు అనుగుణంగా అమలు కావాలని, అలాగే ప్రాజెక్టుల పర్యవేక్షణ, ధ్రువీకరణ సమర్థవంతంగా జరగాలని సిఇఒ ఆదేశించారు. అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో ఎనర్జీ కన్సర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఇసిబిసి) ఖచ్చితంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ భవనాల్లో ఇసిబిసి ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ పద్ధతులు అవలంబించేలా ప్రోత్సహించాలని, సిఇఒ వివరించారు. అలాగే ఇంజనీర్లు, ఆర్కిటెక్టులు, పట్టణ స్థానిక సంస్థల అధికారులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. పరిశ్రమల క్లస్టర్లతో సమన్వయం సాధించి ఇంధన సామర్థ్య సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని ప్రోత్సహించాలని పెర్ఫర్మ్, అచీవ్, ట్రేడ్ (పాట్) కార్యక్రమం నుంచి కార్బన్ క్రెడిట్ ట్రేడింగ్ వ్యవస్థ వైపు మార్పును సులభతరం చేయాలని ఆదేశించారు. ఇంధన వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా పరిశ్రమలు ఉత్పాదకతను, పోటీ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని సిఇఒ పేర్కొన్నారు. ఎంఎస్ఎంఇ యూనిట్లు ఇంధన సామర్థ్య పరికరాలు, పద్ధతులు ఉపయోగించేందుకు సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని కొనసాగించాలని సూచించారు. పరిశ్రమల అసోసియేషన్ల సంఘాలతో కలిసి క్లస్టర్ స్థాయి కార్యక్రమాలను చేపట్టి, ఉత్పాదకతను పెంచి, వ్యయాన్ని తగ్గించి, కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుం



## రైల్వేలో వందేమాతర గీతం ఆలాపన

గుంతకల్లు రైల్వే, నవంబరు 7 ప్రభాత వార్త: ఆధునిక భారతీయ సాహిత్య సృష్టలలో, భారత జాతీయ పునరుజ్జీవనోద్యమంలో తీవ్ర ప్రభావాన్ని చూపిన వందేమాతర గీతం ఆలాపన రైల్వేలో భక్తిశ్రద్ధలతో ఆడంబరంగా జరిగింది. భారత జాతీయ గీతమైన వందేమాతర గీతం 150 వసంతాల సంస్మరణోత్సవ కార్యక్రమం స్థానిక డిఆర్ఎం కార్యాలయ ఆవరణలో రైల్వే అధికార యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెటిరియల్ మేనేజర్ రాజేష్ పి.ఖడే, అదనపు డిఆర్ఎం సుధాకర్, ఎపిఒ వి.కల్పన, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ బి.మధుసూదన్ రావు, రైల్వేలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో
## డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపు

గుంతకల్లు రైల్వే, నవంబరు 7 ప్రభాతవార్త: రాయలసీమలోని దక్షణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పదవీ విరమణ చేసిన రైల్వే పెన్షనర్ల సౌకర్యార్థం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0కు సంబంధించి తమ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేసినట్లు అఖిల భారత రైల్వే పెన్షనర్ల సంక్షేమ సమాఖ్య (ఏఐఆర్‌పిడబ్ల్యూఎఫ్) డివిజనల్ కార్యదర్శి షేక్ మస్తాన్ వలీ తెలిపారు. కేంద్ర పెన్షన్లు, పెన్షనర్ల సంక్షేమ శాఖ, రైల్వేబోర్డు, జోనల్ అధికార యంత్రాంగం ఆదేశాల మేరకు పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్లను ఈ నెలాఖరులోగా నమోదు చేసుకోవలసి ఉంటుందని డివిజనల్ కార్యదర్శి షేక్ మస్తాన్ వలీ తెలిపారు.

పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండ పెన్షనర్ల సౌకర్యార్థం గుంతకల్లులోని రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయంలోని సమాఖ్య కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. కావున లైఫ్ సర్టిఫికేట్లను నమోదు చేసుకోవాలనుకునే వారు తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో తమ తమ పెన్షన్ పేమెంట్ ఆర్డర్, ఆధార్, బ్యాంకు ఖాతా పాస్ బుక్‌లను, బ్యాంకు ఖాతాతో లింక్ ఉన్న మొబైల్ ఫోన్, పాన్ కార్డు, ఓటర్ ఐడి కార్డులను తీసుకొని తమ కార్యాలయంలో ఏర్పటుచేసిన జీవన్ ప్రమాణ్ కేంద్రంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌లను నమోదు చేయించుకోవల సిందిగా ఆయన తెలిపారు.



'వందేమాతరం' 150 ఏళ్ల సంబరాల్లో నేతలు కళావెంకట్రావు, పరుచూరి అశోక్‌బాబు, ఎవి రమణ, బ్రహ్మం చౌదరి, దారపనేని తదితరులు

### టిడిపి కేంద్ర కార్యాలయంలో
## 'వందేమాతరం' 150 యేళ్ల సంబరాలు

గుంటూరు, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: స్వాతంత్ర్య పోరాటానికి బీజం వేసి కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలను ఒక తాటిపైకి తెచ్చిన గేయం వందేమాతరమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య, అయ్య దేవర కాళేశ్వరరావు లాంటి స్వాతంత్ర్య ఉద్యోమ నాయుకుల గొప్పతనం గుర్తు చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు సభ్యుడు ఏవీ రమణ, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బ్రహ్మం చౌదరి, హజ్ యాత్ర కమిటీ ఛైర్మన్ హసన్‌బాషా, పార్టీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయం ఆలపించారు.

## రైలు ప్రమాదాలపై మాక్ డ్రిల్



గుంతకల్లు రైల్వే, నవంబరు 7 ప్రభాతవార్త: గుంతకల్లు పట్టణ శివారులోని తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం రైలు ప్రమాదం జరిగిన అనంతరం తీసుకోవలసిన తక్షణ చర్యలను, క్షతగాత్రులను, ప్రయాణీకులను రక్షించేందుకు తీసుకోవలసిన చర్యలపై రైల్వే, ఎన్‌డిఆర్‌ఎఫ్ దళం సంయుక్తంగా మెగా మాక్ డ్రిల్ నిర్వహించాయి. అనంతరం డిఆర్ఎం సిఎస్ గుప్తా, ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆర్‌ఆర్‌సి బెంగళూరు 10వ బెటాలియన్ కమాండర్ అఖిలేష్ కుమార్ చౌబే, హరిశ్చంద్ర పాండే, సీనియర్ డిఎంఇసి అండ్ డబ్ల్యూ పి.ఎస్. మణికుమార్, రైలే భద్రతా అధికారి సూర్యనారయణ మీడియాతో మాట్లాడుతూ... ఈ విన్యాసం రైలు ప్రమాదం జరిగిన సమయంలో చేపట్టవలసిన అత్యవసర పరిస్థితులలో రైల్వే, ఎన్‌డిఆర్‌ఎఫ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బృందాల సమన్వయ ప్రతిభను గురించి తెలియజేయడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రజలకు విపత్తు నిర్వహణలో సరైన అవగాహన కల్పించడం ఈకార్యక్రమ ముఖ్య ఉద్యేశమన్నారు. కార్యక్రమంలో రైల్వేకు చెందిన అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్కౌట్స్, గైడ్స్ బృందాలు తదితరులు పాలొన్నాయి.

### యువత భవిష్యత్‌ను
## నాశనం చేయడమే జగన్ లక్ష్యం



గుంటూరు, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: గత ఐదేళ్ల ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ గంజాయి, డ్రగ్స్ ఉన్నా వాటి మూలాలు ఎపిలోనే ఉన్నాయని, గత ఐదేళ్ల వైసిపి నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని డ్రగ్స్, గంజాయి వ్యాపారం చేశారని కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మంచౌదరి అన్నారు. శుక్ర వారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019 నుండి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ నుండి ప్రపంచవ్యాప్తంగా దొరికిన ప్రతి గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థం వెనుక వైఎస్ఆర్‌సిపి నాయకులు లేదా వారి అధికార దుర్వినియోగం ఉన్నట్టు బయటపడింది. ఇది యాదృచ్ఛికం కాదన్నారు. వైఎస్ఆర్‌సిపి విద్యార్థి నాయకుడు పులగం కొండారెడ్డి లిక్విడ్ డ్రగ్స్‌తో ఇంజినీరింగ్, కాలేజీ విద్యార్థులకు సప్లయ్ చేస్తూ పట్టుబడ్డాడని,. 48 గంటలు గడిచినా పార్టీ నుండి సస్పెండ్ చేయలేదని... అంటే జగన్ డ్రగ్స్‌ను ప్రోత్సహిస్తున్నాడని యువత అంచనా వేస్తోందన్నారు. నిన్న తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ పెట్టిన "స్టూడెంట్స్ మీటింగ్" అది డ్రగ్స్ వింగ్ సమావేశం. హాజరైన వారంతా గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఉన్న రౌడీ షీటర్లు, సప్లయర్లు, డీలర్లు. స్టూడెంట్ వింగ్ అని డప్పు కొట్టుకోవడం యువతను మోసం చేయడమే అన్నారు. ఇక రాష్ట్రానికి జగన్ లాంటి విపత్తు అవసరం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత ఈ రోజు జగన్‌ను జోకర్‌గా చూస్తోందనే విషయాన్ని ఆయన తెలుసుకుంటే చాలని అన్నారు.

### రోడ్డు ప్రమాదంలో
## ఒకరు మృతి

కలిగిరి (నెల్లూరు), నవంబరు 7 ప్రభాత వార్త: కావలి- కలిగిరి రహదారిలో శుక్ర వారం పెద్దపాడువద్ద బైక్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కలిగిరిలోని జిర్రావారిపాలెంకు చెందిన మనోజ్ (26) మృతి చెందగా మరో ఇద్దరు గాయాలతో బయట పడ్డారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు కథనం మేరకున జిర్రావారి పాలెంకు ముగ్గురు స్నేహితులు తుమ్మల పెంట సముద్ర స్నానానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో రోడ్డుపై ఉన్న ప్రమాద హెచ్చరిక బోర్డును బైక్ ఢీకొని ప్రమాదం సంభవించింది. గాయాలపాలైన కిరణ్‌ది బెంగళూరు. బంధువుల ఇంటికి వచ్చి సరదాగా స్నేహితులతో కలసి సరదాగా సముద్ర స్నానానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బైక్ ప్రమాదం జరిగిందని మృతుని బంధువులు తెలిపారు.

## 17న పరశురామేశ్వరుని సన్నిధిలో భస్మాభిషేకం



శ్రీకాళహస్తిరూరల్, నవంబరు 7 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన ఆనందవల్ల సమేత పరశురామేశ్వరుని సన్నిధిలో కార్తీక నెల 17న నాల్గవ సోమవారం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఛైర్మన్ బత్తల గిరిబాబునాయుడు, ఆలయ ఇఓ రామ చంద్రారెడ్డి తెలిపారు. ఆ రోజు ఇక్కడ వెలసిన స్వామికి ఉజ్జయిని మహాంకాళి స్వామి అలంకారము నిర్వహించుటకు నిర్ణయించినట్లు వివరించారు. అలాగే భస్మాభిషేకం, సహస్ర దీపాలంకరణ సేవ, ఏకదశ రుద్ర పారాయణం, సహస్ర బిల్వ అర్చన, పలు విశేష కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సహస్ర దీపారాధనలో భక్తులే దీపాలను తమ స్వహస్తాలతో వెలిగించి మొక్కులు తీర్చుకోవచ్చునని తెలిపారు.

**10న భరద్వాజతీర్థంలో లక్ష దీపోత్సవం**

శ్రీకాళహస్తి, నవంబరు 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో భరద్వాజ మహామునిచే తపస్సు చేయటానికి తవ్వించిన భరద్వాజ తీర్థంలో ఈ నెల 10న సోమవారం లక్ష దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయాల ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు కోనేరుల్లో దీపార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19 'స్వర్ణమ్మ' నదీ హారతులను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం



కోవూరు (నెల్లూరు), నవంబరు 7 ప్రభాతవార్త: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలం కారణంగా గత నాలుగు దశాబ్దాలకు పైగా పటిష్టంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు సమీపంలోని విపిఆర్ అతిథి గృహంలో శుక్రవారం సాయంత్రం కోవూరు మండలానికి సంబంధించి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జెండాను మోసిన కార్యకర్తలను మరిచిపోయే ప్రసక్తే లేదన్నారు. కార్యకర్తలు కానీ, ప్రజలు కానీ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ ఇంటి తులుపులు ఎప్పుడూ తెరచే ఉంటాయన్నారు. ఎక్కడైనా తప్పులు జరిగి ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని సరిదిద్దుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. పెన్నా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్న వాడ దేవస్థాన ఛైర్మన్ అశోక్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, సర్పంచ్‌లు విజయ, మాజీ ఎంపీపీ రమణమ్మ, ఉమా, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు ఇంతా మల్లారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, నీటి సంఘం అధ్యక్ష కార్యదర్శులు అత్తిపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, గాదిరాజు సుధాకర్, బాలరవి, వెంకట్, సుబ్బానాయుడు, చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం, నాగరాజు, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం బిజెపి చేతిలో కీలుబొమ్మ



విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు స్వయం ప్రతిపత్తి సంస్థ కాదని, బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విజయవాడలో మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎన్నికల కమీషన్, కేంద్ర ప్రభుత్వ విధానాలపై పలు ఆరోపణలు చేసారు. మోడీ మోసం మీద, ఎన్నికల సంఘం దగాపై రాహుల్ గాంధీ హైడ్రోజన్ బాంబు పేల్చారన్నారు. ఈ దొంగ ఓట్లు లేకుంటే కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచేది అని చెప్పారు. ఎన్నికల సంఘం తన బాధ్యతను విస్మరించి బిజెపి పక్షాన పనిచేస్తోందని మండిపడ్డారు. ఓటర్ జాబితా, సిసిటివి ఫుటేజ్, డిజిటల్ డేటా వంటి ఆధారాలు ఇవ్వకుండా ఎన్నికల సంఘం దాచి పెడుతోందని తెలిపారు. బిజెపికి ఎన్నికల సంఘం మరో ఆర్‌ఎస్ఎస్ వంటి వ్యవస్థ అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన "ఓట్ చోర్ - గద్దీ చోర్" ప్రచారానికి ప్రజలు విశేష స్పందన చూపారని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 17.65 లక్షల మంది ప్రజలు సంతకాలు చేసి ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారని వివరించారు. ఈ సంతకాలను ఢిల్లీకి పంపిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు జెడి శీలం, మస్తాన్ వలి, నరహరిశెట్టి నరసింహారావు ఇదే ప్రకటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు చేసారు.

8-11 pg 9.qxd:8-11 pg 9.qxd 1/1/02 7:01 AM Page 1



# కంఫర్ట్ ఫ్రాక్

ఫ్యాషన్ ఫ్యాషన్






లక్షణాలు తగ్గి పరిస్థితులు యథాస్థితికి వచ్చినా... ఆఫీసులు తిరిగి మొదలైనా అమ్మాయిల ఓటు. మాత్రం మారలేదు. బిగుతుగా ఒంటిని పట్టేసినట్టుగా ఉండే ఫార్మ్కు నో చెప్తున్నారు. అలాగని ఆఫీసు వాతావరణానికి వ్యతిరేకంగా ఉండేలా ఏమీ లేదు. కంఫర్ట్ చూస్తున్నారు. కాకపోతే దానికి జతగా ఫ్యాషన్ కూడా కావాలంటున్నారు. ఆ అవకాశం వాళ్లకి ఇదిగో ఈ ఫ్రాక్‌లోనే! అందుకే వీటిని ఎంచుకుంటున్నారు. అయితే హుందాగానూ కనిపించాలి కదా... అందుకని షార్ట్, ఎల్బీ. ఫుల్ స్లీవ్స్‌కు ప్రాధాన్యమిస్తున్నారు. చక్కగా మోకాలి కిందగా.... లేదంటే యాంకెల్ వరకూ వచ్చేలా ఓ మిడ్ డ్రెస్ దానికి నప్పేట్టుగా శాండిల్స్ లేదా స్నీకర్స్ చూడటానికీ ఏ హంగామా లేకుండా ఎంత హాయి? కాబట్టే, యువ ఉద్యోగినుల ఎంపిక ఇదవుతోంది. వానల వేళ ఏ జార్జెట్, విస్కోస్, రేయాన్నో ఎంపిక చేసుకోండి. తడిసినా సమస్య ఉండదు. త్వరగా ఆరతాయి కూడా. అన్నట్టు దీనివెనక ఇంకో రహస్యమూ ఉందండోయ్! ఆఫీసు అయిపోగానే అకస్మాత్తుగా కొలీగ్స్ షాపింగ్, సినిమా, డిన్నర్ అంటూ ప్లాన్ చేశారనుకోండి...

# పేద చేనేత కుటుంబాలకు బాసటగా..



**యాభైవేల జనాభా ఉండే చిన్న పట్టణం భవానీ. ఇప్పుడు ప్రపంచ ఫ్యాషన్ బ్రాండ్‌గా మారింది. ఆ బ్రాండ్ వెనకున్న డిఫిన్... వినో సుప్రజ. పేద చేనేత కుటుంబాలకు బాసటగా నిలిచారీమె. బ్రిటిష్ పార్లమెంట్ సత్కారాన్నీ అందుకున్నారు. 45ఏళ్ల సుప్రజ ఫ్యాషన్ ప్రస్థానం తెలుసుకుందాం..**

మాది తమిళనాడులోని తిరువణ్ణామలై వందవాసి అనే చిన్న పట్టణం. నాన్న ఆదికేశవులు డాక్టర్. మాది గాంధీ భావాలున్న కుటుంబం. అందుకే చేనేతన్నా ఖాదీ అన్నా అంత గౌరవం. మొదట ఆర్కిటెక్ట్ అవ్వాలని చెన్నై కాలేజీలో చేరారు. కానీ రేడియో జాకీగా, టీవీ యాంకర్‌గా కెరియర్ మొదలుపెట్టాను. పెళ్లి తర్వాత మావారితో కలిసి చైనా వెళ్లినప్పుడు అక్కడ ఫ్యాషన్ ఇండస్ట్రీ నన్ను ఎంతగానో ఆకర్షించింది. షాంఘై, లండన్, పారిస్‌లో ఫ్యాషన్ డిజైనింగ్, మార్కెటింగ్ కోర్సులు కూడా పూర్తిచేశా. వస్త్ర ప్రపంచంపై పట్టు సాధించా. అదే సమయంలో వస్త్రకార్మికుల జీవితాల్ని చాలా దగ్గర నుంచి చూశా. మహిళలతో ఎక్కువ గంటలు పనిచేయించేవారు. రుతుస్రావంలో కూడా పనికి కూర్చోబెట్టేవారు. బాత్రూమ్ వెళ్లకుండా తలుపులు మూసేసేవారు. అది నా మనసుని ఎంతగానో బాధించింది. అప్పుడే మహిళా కార్మికుల హక్కులను కాపాడాలి, వారి నైపుణ్యాలను ప్రపంచానికి పరిచయం చేయాలనుకున్నా. ఆ తలంపుతో 'వినో సుప్రజ' పేరుతో ఫ్యాషన్ బ్రాండ్ స్థాపించాను. దుబాయ్ కేంద్రంగా ఇది నడుస్తోంది. 'ఎంత ఎదిగినా సొంతగడ్డను మరిచిపోకూడదు' అనేది నాన్న మాట. దాన్ని నేను మర్చిపోలేదు. ఓసారి ఈరోడ్లోని భవాని చూడటానికి వెళ్లా. ఆ ఊరంతా చేనేత కుటుంబాలే. పగలూ రాత్రి తేడా లేకుండా రగుల్ని నేస్తారు. అక్కడి కార్మికులు నేసే రగ్గులకి ఇప్పటికే భౌగోళిక గుర్తింపు (జిఐ) వచ్చింది. అంత కష్టపడి పనిచేసినా ఆర్డర్లు లేకపోవడంతో ఉపాధి తగ్గిపోయింది. బతుకు భారమై ఉపాధి కోసం సొంత ఊరిని వదులుకుని నగరాలకు వలస వెళ్లడం నన్ను కలచివేసింది. ఏ కుటుంబాన్ని కదిపినా కన్నీటి గాథలే. వీళ్ల కోసం ఏదైనా చేయాలి అనిపిం చింది. నిజానికి చరిత్రనూ, సంస్కృతినీ పరిచయం చేస్తూ వీరు నేసే ఈ వస్త్రాలు పర్యావరణ ప్రియమైనవి.



**ప్రపంచానికి పరిచయం...** ఒక వింతగా వీళ్ల ప్రతిభను ప్రపంచ వేదికలపై చూపించాలనుకున్నాను. బ్రూక్లిన్, లండన్ వంటి ఫ్యాషన్ వీక్ వేదికలమీద భవానీ రగ్గుల (జమక్కలం) ఫ్యాషన్‌ని ప్రదర్శించారు. అది కొత్త ట్రెండ్‌గా మారింది. ఇప్పుడు అవే 'జె'క ఉన్నాయి. గల్ఫ్ దేశాలతోపాటు భారత్, సింగపూర్లోనూ వీటికి డిమాండ్ పెరిగింది.

**భావోద్వేగానికి గురయ్యా...** నేను ఫ్యాషన్ వీక్‌ల్లో ప్రదర్శించే వస్త్రాలన్నీ భవానీ చేనేత కుటుంబాలు నేసినవే. అది చూసి ఈ ఏడాది బ్రిటిస్ పార్లమెంటు 'గ్లోబల్ సస్టెయినబుల్ ఫ్యాషన్ బ్లేజర్ అవార్డు‌తో సత్కరించింది. కానీ, ఇది వాళ్లకు దక్కిన గౌరవమే నా డిజైన్ల వెనకున్న అసలైన హీరోలు భవానీ ప్రజలే. వాళ్ల పనితనాన్ని ప్రపంచవ్యాప్తం చేయడమే నా లక్ష్యం. అందుకు లండన్ ఫ్యాషన్ వీక్‌లో భవానీ చేనేతకు గుర్తుగా ప్రత్యేక కలెక్షన్స్ చూపడంతో పాటు స్థానిక సంస్కృతికి అద్దం పటేట్టలా నృత్య ప్రదర్శన కూడా ఇచ్చా. దాంతో భవానీ జమక్కలం మరింత ప్రాచుర్యం పొందింది. ▫

# దీపదానం



**పరమ పవిత్రమైన** కార్తీక మాసం ఆధ్యాత్మిక సాధనకు, మోక్షసాధనకు విశిష్టమైనది. ఆధ్యాత్మిక పరంగా ఈ మాసానికి అపారమైన ప్రాముఖ్యత ఉంటుంది. హిందూ మత విశ్వాసాల ప్రకారం కార్తీకమాసంలో స్నానం, దానం, జపం, ఉపవాసం, దీపారాధన, దీప దానం వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. అసలు దీప దానం అంటే ఏమిటి? దీపదానం చేయడం వల్ల ఎలాంటి ఫలితాలు ఉంటాయి శివకేశవుల ప్రీత్యర్ధంశివకేశవులకు ప్రీతికరమైన కార్తీకమాసం నెల రోజుల పాటు భక్తులు విధిగా దీపాలు వెలిగించి పరమేశ్వరుడి అనుగ్రహం కోసం పూజలు చేస్తారు. అలాగే విష్ణువు, లక్ష్మీదేవికి పూజలు నిర్వహిస్తారు. ఈ మాసంలో ఆలయాల్లో, తులసి దగ్గర నెయ్యి దీపం వెలిగించడం, దీప దానం చేయడం ద్వారా మోక్షాన్ని పొందవచ్చని శాస్త్ర వచనం. అసలు దీప దానం ఎందుకు చేస్తారు? దీని వల్ల కలిగే ప్రయోజనాలు ఉన్నాయి. జ్ఞానోదయాన్ని కలిగించే దీపం కార్తీకమాసంలో దీపం దానం చేయడం వల్ల విశేషమైన ఫలితాలు లభిస్తాయి. దీప దానం ఆధ్యాత్మిక వృద్ధిని పెంపొందిస్తుంది. జ్వాల మనలోని జ్ఞానాన్ని సూచిస్తుంది. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం ప్రసాదించమని కోరుకుంటూ దీప దానం చేస్తారు. శివాలయంలో కాని విష్ణు ఆలయంలో కానీ నెయ్యి దీపాలు దానం చేయడం వల్ల అంతర్గత శాంతి పెరుగుతుంది. శ్రేయస్సు, అదృష్టాన్ని ఇచ్చే దీపదానం కార్తీకమాసంలో దీప దానం చేయడం వల్ల శ్రేయస్సు, అదృష్టం వృద్ధి చెందుతాయి. తలపెట్టిన అన్ని పనుల్లో విజయం చేకూరుతుంది. ఆర్థిక ఇబ్బందులను తొలగించి ఐశ్వర్య ప్రాప్తిని కలిగిస్తుంది. తొలగిపోయే ప్రతికూలతలు కార్తీక మాసంలో దీప దానం చేయడం వల్ల తరతరాల నుంచి వస్తున్న పాపాలు తొలగిపోతాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతికూలతల నుంచి విముక్తి కలుగుతుంది. దీపదానం వలన పాపపరిహారం కలిగి మనసు, శరీరం, ఆత్మ శుద్ధి అవుతుంది. ఆరోగ్య కారకం దీపదానం కార్తీకమాసంలో ఆలయాలలో దీపం దానం చేయడం వలన అనారోగ్య సమస్యల నుంచి విముక్తి లభించి స్వస్థత చేకూరి, సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. మనోభీష్ట సిద్ధి కార్తీక మాసంలో చేసే దీపదానం వలన దైవానుగ్రహంతో తెలిసీ తెలియక చేసిన పాపాలు నశించిపోయి, సానుకూల శక్తులు పుంజుకుంటాయి. ప్రతి పనిలో అనుకూలత లభించి సకల మనోభీష్టాలు నెరవేరుతాయి. దీపదానం చేయాలనుకునే వారు తలారా స్నానం చేసి సమీపంలోని శివాలయానికి కానీ విష్ణువు ఆలయానికి కానీ వెళ్లి రెండు మట్టి ప్రమిదలు కానీ, వెండి కాని, ఇత్తడి కాని రెండు కుందులలో ఆవు నీటినిపోసి రెండు వత్తులు వేసి దీపారాధన చేసి సమంత్రక పూర్వకంగా బ్రాహ్మణుల సమక్షంలో దీపాలను దానం చేయాలి. ▫

# మూత తీయడం సులువే..



కొన్నిసార్లు సీసాలూ, డబ్బాల మూతలు బిగుసుకుపోయి.. తీయడానికి చాలా అవస్థ పడుతుంటాం అలాంటి ఇబ్బంది నుంచి తప్పించడానికి 'అండర్ కాబినెట్ జార్ ఓపెనర్' వచ్చేసింది. ఈ చిన్న సాధనాన్ని సీలింగుకు అమర్చుకోవాలి. సీసాను చేత్తో పట్టుకుని, మూత భాగాన్ని ఆ పరికరంలోనికి చొప్పించి.. తిప్పితే చాలు తేలిగ్గా మూత వచ్చేస్తుంది. ఇకపై మూత తెరవమని ఎవరినీ అడగాల్సిన పని లేదు. ▫

# చుక్కకూర ప్రయోజనం

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

చుక్కకూర మొదట రష్యా, యూరోప్ నుండి ప్రపంచ మంతట సాగుల ఉండే శాశ్వత మూలికల మొక్క. పూర్వకాలం నుండి దీన్ని గృహ వైద్యంగా తిన్నతర్వాత అరుగుదలకి, జ్వరానికి, అల్సర్లకి, కాన్సర్లకి చిగుళ్లనుండి రక్తం కారడం (స్కర్వీ) వంటి అనేక వ్యాధులకి ఔషధంగా వాడేవారు. దీని శాస్త్రీయనామం రూమెక్స్ వెసికారియస్. ఇది పాలీగొనేసియా ఫ్యామిలీకి చెందినది. ఇది ఉష్ణమండల శీతోష్ణస్థితిలో ఏడాది పొడునా త్వరితంగా పెరిగే ఆకుకూరమొక్క ఇది వేసవిలో చలికాలంలో తక్కువ ఖర్చుతో ఎక్కువపోషకాలు అందించే విరివిగా దొరికే ఆకుకూర. చుక్కకూర ఆకులు మందంగా పెళుసుగా ఉండి సన్నని కాడలతో బాణం ఆకారంలో అధిక జిగురు పదార్థాన్ని కల్గి ఉండే పుల్లని ఆకుపచ్చని ఆకుకూర. ఇది ఆకృతిలో ముదురు ఆకుపచ్చరంగులో బచ్చలిని పోలి ఉండడంతో పుల్లబచ్చలి అని కూడ అంటారు. అలాగే పాలకూరలాగా మృదువుగా, పెళుసుగ ఉండడం వల్ల సాలకూర పెద్దన్న, పాలకూర డాక్, స్పినాచ్‌డక్, నారోలీవ్‌డక్ అని అంటారు. అలాగే పాలకూరగా మృదువుగా పెళుసుగా ఉండడం వల్ల పాలకూర పెద్దన్న, పాలకూరడాక్, స్పినాచ్‌డక్, నారో లీవ్‌డక్ అని అంటారు. పులుపులో గోంగూర లాగా ఉండడంతో గ్రీన్ సోరెల్ సవర్‌వీడ్ అనీ అంటారు. దీన్ని ఇంటి తోటలో, పెరట్లో, కుండీల్లో, పొలాలల్లో ఎక్కువగా డక్ సోరెల్, ఇండియన్ సోరెల్, ఫీల్డ్ సోరెల్ అని పిలుస్తారు. డక్ అనేది రూమెక్స్ జాతికి సాధారణ పేరు. దక్షిణ భారతదేశంలో, గ్రామీణ ప్రాంతాల్లోనివారు చుక్కకూరని ఎక్కువగా వినియోగిస్తారు. చుక్క,కూర అనే రెండు తెలుగు పదాల కలయిక వల్ల దీనికాపేరు వచ్చింది. అంతేగాకుండా చుక్కాకు, పత్రామ్లు, చూకా, చుగ్రు, చుక్రికా, చుక్రం, చుకాసాక్, సుక్కంగీరై, లోలికా, శతవేధి, పొక్కుసోరెల్, దేశం, సోరెత్, రోజీడాక్, చుక్కన్‌కీరై, చుక్కిసొప్పు, అంబట్ చుక్క, పచ్చిపుల్లలు అని వివిధప్రాంతాల్లో వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో వ్యవహరిస్తారు. దీన్ని సలాడ్స్‌లో ఎక్కువగా వినియోగించడం వల్ల దీన్ని సలాడ్ లీవ్స్, సోరెల్ లీవ్స్ అని అంటారు. ఇదికాక అటు ఇటుగా గోంగూరలాగే పులుపుదనాన్ని కల్గి ఉండడానికి ముఖ్య కారణం ఆక్జాలిక్, ఆసిడ్ ఎక్కువగా ఉండడమే ఇది నిమ్మ వాసనతో పుల్లని రుచితో ఉండి శరీరంలో వేడిని తగ్గించి చలువ చేస్తుంది ఆహారానికి రుచిని కల్గించే రుచికరమైన ఆకుకూర ఇది. చుక్కకూర రెండు రకాలుగా దొరుకుతుంది. 1. పెద్దచుక్కకూర పుల్లగా తియ్యగా ఉంటుంది. 2. చిన్న చుక్కకూర పుల్లగా వగరుగా ఉంటుంది. పోషక విలువలు : 100 గ్రాముల చుక్కకూరలో ఉండే పోషకాలు తేమ: 95.2 కేలరీలు: 19 కె. ప్రోటీన్: 1.6గ్రా, కార్బొహైడ్రేట్స్: 1.4 గ్రా మినరల్స్: 0.9, ఫైబర్ : 1.2 గ్రా, కాల్షియం: 63 మి.గ్రా, ఫాస్పరస్ : 84 మి.గ్రా, ఐరన్: 8.7 మి.గ్రా, విటమిన్ సి: 53 మి.గ్రా. మెగ్నీషియం : 137 మి.గ్రా, పొటాషియం: 519 మి.గ్రా, ల్యూటిన్ : 2370 మి.గ్రా, బీటాకెరోటిన్: 2754 మి.గ్రా **ఆరోగ్య ప్రయోజనాలు :** సరైన ఆరోగ్యానికి సమతుల్య ఆహారానికి చుక్కకూర చాలా మంచిది. లివర్ : చుక్కకూరలోని ఆంటీ కామెర్ల గుణం వల్ల చుక్కకూర రసం పాలు లేదా పెరుగులో కలిపి తీసుకుంటే తగ్గుతుంది. లివర్ వ్యాధుల తీవ్రతను తగ్గిస్తుంది. తేలు కాటు వేసిన చోట చుక్కకూర రసం పోసినట్లయితే విషానికి విరుగుడై త్వగా కోలుకుంటారు. ▫

# 'ఫంకీ' నవ్వుల తుఫాను



మాస్ కా దాస్ విశ్వక్ సేన్, కె.వి. అనుదీప్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'ఫంకీ' ఏప్రిల్ 3, 2026న విడుదలవైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఫంకీ'. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్ర విడుదల తేదీ వచ్చేసింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకులు ఇచ్చిన అద్భుతమైన స్పందనతో ఉత్సాహంలో ఉన్న 'ఫంకీ' చిత్ర బృందం, ఈ సినిమాను 2026 ఏప్రిల్ 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. 'జాతిరత్నాలు' సినిమాతో సంచలనాలు సృష్టించిన ఆయన.. మరోసారి విభిన్నమైన కథాంశం, కట్టిపడేసే హాస్యంతో ప్రేక్షకుల మనసు దోచుకోనున్నారు. 'ఫంకీ' చిత్రంలో విశ్వక్ సేన్ సినీ దర్శకుడి పాత్రను పోషిస్తుండటం విశేషం. కొత్త లుక్, కొత్త యాటిట్యూడ్‌తో ప్రేక్షకులను సరికొత్తగా అలరించనున్నారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సంగీతం ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలవనుంది. అద్భుతమైన గీతాలు, నేపథ్య సంగీతంతో భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలవనున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించిన నిర్మాణ సంస్థల నుంచి వస్తున్న సినిమా కావడంతో, 'ఫంకీ'పై సహజంగానే అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా 'ఫంకీ' చిత్రం ప్రేక్షకులకు నవ్వుల విందుని అందిస్తుందని చిత్ర బృందం హామీ ఇచ్చింది.

# అర్జున్, ఐశ్వర్యల 'మఫ్టీ పోలీస్'



యాక్షన్ కింగ్ అర్జున్ ఐశ్వర్య రాజేష్ "మఫ్టీ పోలీస్" నవంబర్ 21న వరల్డ్ వైడ్ రిలీజ్

యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వర్య రాజేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఖీమఫ్టీ పోలీస్ఖీ చిత్రాన్ని నిర్మాత జి. అరుల్ కుమార్ సమర్పణలో జి.ఎస్. ఆర్ట్స్ నిర్మిస్తోంది. నూతన దర్శకుడు దినేష్ లెట్చుమనన్ దర్శకత్వం వహించారు. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. నవంబర్ 21న సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. అర్జున్ ఇంటెన్స్ లుక్ లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ అదిరిపోయింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ థ్రిల్లింగ్ సన్నివేశాలతో అంచనాలను పెంచింది. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ అభిరామి, రామ్‌కుమార్, జి.కె. రెడ్డి, పి.ఎల్. తేనప్పన్, లోగు, వేల రామమూర్తి, తంగదురై, ప్రాంక్‌స్టర్ రాహుల్, ఓ.ఎ.కె. సుందర్ తదితరులు నటించారు. శరవణన్ అభిమన్యు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఆశివాగన్ సంగీతం అందిస్తున్నారు. లారెన్స్ కిషోర్ ఎడిటర్. అరుణ్ శంకర్ ఆర్ట్ డైరెక్టర్, ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ఒకేసారి విడుదల కానుంది.

## తెర

# రజనీకాంత్-కమల్ అనుబంధం



కమల్ హాసన్ ప్రజెంట్స్, సూపర్‌స్టార్ రజనీకాంత్, సుందర్ సి 173 అనౌన్స్‌మెంట్, 2027 పొంగల్‌కి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా, కమల్ హాసన్ నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ పతాకం బ్యానర్ పై భారత సినీ రంగంలో మైలు రాయిగా నిలిచే మహత్తరమైన ప్రాజెక్ట్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నారు. ఇది ఇద్దరు మహానటుల మధ్య ఐదు దశాబ్దాల స్నేహం, సహోదర బంధాన్ని సెలబ్రేట్ చేసుకునే బిగ్ సినిమాటిక్ ఈవెంట్. రజనీకాంత్-కమల్ హాసన్‌ల అనుబంధం తరతరాల కళాకారులకు, ప్రేక్షకులకు స్ఫూర్తినిస్తుంది. రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ 44 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పురస్కరించుకొని రూపొందుతున్న 173 సూపర్‌స్టార్ రజనీకాంత్ మాగ్నటిక్ స్క్రీన్ పవర్, సుందర్ సి డైరెక్షన్ కలిపి ప్రేక్షకులకు విశేషమైన అనుభూతిని అందించబోతుంది. కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం రెడ్ జెయింట్ మూవీస్ ద్వారా పొంగల్ 2027 సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది.

# 'సంతాన ప్రాప్తిరస్తు' బ్లాక్ బస్టర్



"సంతాన ప్రాప్తిరస్తు" ట్రైలర్ ప్రామిసింగ్ గా ఉంది, సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది హీరో ఆనంద్ దేవరకొండవిక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, యంగ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ స్క్రీన్ ప్లే రైటర్ షేక్ దావూద్.జి. మాట్లాడుతూ దిల్ రాజు గారు, ఆనంద్ దేవరకొండ గారు మా మూవీ ట్రైలర్ లాంఛ్‌కు రావడం హ్యాపీగా ఉంది. ఈ రోజు నుంచే మా మూవీ ప్రేక్షకుల్లోకి వెళ్లడం మొదలవుతుందని భావిస్తున్నా. నేను, కల్యాణ్ ఈ మూవీకి బాగా స్క్రిప్ట్ చేసేలా కావాల్సినంత సపోర్ట్ మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్ ఇచ్చారు. "సంతాన ప్రాప్తిరస్తు" ఒక మంచి ఎంటర్ టైనింగ్ మూవీ. మీ అందరికీ నచ్చుతుంది. అన్నారు. డైరెక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" ఒక ఫ్యూర్ లవ్ స్టోరీ. ఈ కథకు ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్ టైన్‌మెంట్‌తో పాటు ఒక చిన్న సోషల్ ఇష్యూను కూడా జతచేసి రూపొందించాం. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాం.

# అదరగొట్టిన 'పెద్ది'



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ మోస్ట్ ఎవైటెడ్ మోస్ట్ రస్టిక్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ఫస్ట్ సింగిల్ అయిన చికిరి చికిరి ప్రోమోకు అద్భుతమైన స్పందన వచ్చింది, లిరికల్ వీడియోపై భారీ అంచనాలని పెంచింది. బుచ్చి బాబు సాన, ఈసారి ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రహ్మాన్‌తో పని చేయడం తన కల నెరవేరినట్టుగా చెప్పారు. గాయకుడు మొహిత్ చౌహాన్ తన ఎనర్జిటిక్ వోకల్స్‌తో పాటకు జీవం పోశారు. జాని మాస్టర్ కొరియోగ్రఫీతో పాట విజువల్స్ మరింత బ్యూటీఫుల్ గా మారాయి. జాన్వీ కపూర్ ఇంట్రో షాట్ ఈ సాంగ్‌లో హైలైట్‌గా నిలిచింది. ఆమె దీపాన్ని ఎత్తి తన లుక్‌ని రివీల్ చేసే సీన్ మ్యాజిక్ లా ఉంది. ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీ కాగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. పెద్ది మార్చి 27, 2026న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'కాంత' అందరికీ నచ్చుతుంది



రానాతో కలసి 'కాంత' సినిమా చేయడం చాలా ఆనందంగా వుంది. సినిమాని కచ్చితంగా థియేటర్స్‌లో చూడండి. ఎందుకంటే ఇది గ్రేట్ ఎక్స్పీరియన్స్: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో దుల్కర్ సల్మాన్‌రెబెల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేసిన దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి 'కాంత' ఇంటెన్స్ ట్రైలర్‌దుల్కర్ సల్మాన్ 'వేఫేర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రానా దగ్గుబాటి' స్పిరిట్ మీడియా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా వున్నాయి. ఇంటెన్స్ ఎమోషన్స్‌తో ఆకట్టుకున్న 'కాంత' ట్రైలర్ సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ.. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాని కచ్చితంగా థియేటర్స్‌లో చూడండి. ఎందుకంటే ఇది గ్రేట్ ఎక్స్పీరియన్స్. తెలుగు ఆడియన్స్ ఇచ్చే ఎనర్జీ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. .హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. కాలాన్ని సినిమా మాత్రమే రీ క్రియేట్ చేయగలదు. ఒక్క బ్యాక్ డ్రాప్‌లో సెల్వ కథ చెప్పడం జరిగింది. కథ విన్న వెంటనే కచ్చితంగా ఈ సినిమా చేయాలనిపించింది. థాంక్యూ.భాగ్యశ్రీ మాట్లాడుతూ.. ఇప్పటివరకు నా సినిమాలు చూశారు. ఈ సినిమాలో నేను యాక్ట్ చేయడం చూస్తారు. కాంత నాకు చాలా చాలా స్పెషల్. మీ అందరి ప్రేమకు థాంక్ యూ. ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను. సముద్రఖని మాట్లాడుతూ..కాంత సినిమాలో నటించడం చాలా గర్వంగా ఉంది. ఇది చాలా ప్రౌడ్‌గా ఫీల్ అయ్యే సినిమా. సినిమాని ఫ్యామిలీతో కలిసి చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ మాట్లాడుతూ.. గత ఏడాదిగా రామానాయుడు స్టూడియో నా హోమ్‌గా మారింది. సినిమా మొత్తం హైదరాబాద్‌లో షూట్ చేశాం.

## మహిళల ఐపిఎల్ మెగావేలంలో..

# భారత్ క్రీడాకారిణులకు బిగ్ ఛాన్స్



హార్మన్‌ప్రీత్ కౌర్



జెమీమా రోడ్రిగ్స్



షఫాలీ వర్మ



స్మృతి మంధాన

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచకప్ 2025 విజయంతో భారత మహిళల క్రికెట్ జట్టుకు మంచి క్రేజ్ ఏర్పడింది. భారత అమ్మాయిల విజయం వెనుక వుమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) పాత్ర కూడా ఉంది. టీమిండియా జట్టులోని పలువురు సభ్యులు డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీల టీముల్లో ఉన్నారు. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్న డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ కోసం సమాయత్తమవుతుంది. గత మూడు సీజన్లలో ముంబై ఇండియన్స్ రెండు సార్లు డబ్ల్యూపిఎల్ టైటిల్ గెలవగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకసారి గెలిచింది. ఇక 4వ విడత డబ్ల్యూపీఎల్ 2026కు సంబంధించిన మెగా వేలం ఈ నెల 27న జరగనుంది. ఈ మెగా వేలం రూల్స్ ప్రకారం ప్రతి జట్టు గరిష్టంగా ఐదుగురు ప్లేయర్లను మాత్రమే రిటైన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో గరిష్టంగా ముగ్గురు భారత క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు ఫారిన్ ప్లేయర్లు, ఇద్దరు క్యాప్డ్ ప్లేయర్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక వేలం పర్స్ వాల్యూను రూ.15 కోట్లుగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆయా ఫ్రాంచైజీలు తమ జట్లలోని ప్లేయర్ల రిటైన్, రిలీజ్ జాబితాలను ఖరారు చేశాయి. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌తో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తమకు కలిసొచ్చే ఆటగాళ్లను రిటైన్ చేసుకొని

### ఫ్రాంచైజీల రిటైన్ లిస్ట్‌లో ప్లేస్ సేఫ్

అవసరం లేని ఆటగాళ్లను వేలంలోకి వదిలేసాయి. ముంబై, బెంగుళూరు, ఢిల్లీ ఐదుగురి ఆటగాళ్లను, యూపీ ఒకే ఒక్క ప్లేయర్‌ను అంటిపెట్టుకుంది. ముంబై అట్టిపెట్టుకునే జాబితాలో నాట్ సీవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు), హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), కమిలిని, రిలీజ్‌లో అక్షితా మహేశ్వరి, పూజా, ఢిల్లీ రిటైన్‌లో జెమీమా రోడ్రిగ్స్(రూ.2.2 కోట్లు), షఫాలీ వర్మ(రూ.2.2 కోట్లు), నికీ ప్రసాద్, రిలీజ్ లిస్ట్‌లో చరణి, నందిని కశ్యప్, అరుంధతిరెడ్డి, మిన్ను మణి, రాధా యాదవ్, స్నేహ దీప్తి, టిటాస్ సాధు. రాయల్ ఛాలెంజర్స్ రిటైన్‌లో స్మృతి మంధాన(రూ.3.5 కోట్లు), రిచా (రూ.2.75 కోట్లు), రిలీజ్‌లో రాఘవి బిస్త్, మేఘన, శోభనా, సోఫీ డివైన్, రేణుకా, యూపీవారియర్స్ రిలీజ్‌లో క్రాంతి, దీప్తి శర్మ, చమరి అతపత్తు, సోఫీ ఎక్లెస్టోన్, సైమా, గుజరాత్ జెయింట్స్ రిలీజ్ లిస్ట్ దయాళన్ హేమలత, మేఘనా సింగ్.



## ఫిడే వరల్డ్ కప్‌లో.. భారత్ గ్రాండ్ మాస్టర్ల దూకుడు

**న్యూఢిల్లీ:** ఫిడే వరల్డ్ కప్‌లో భారత గ్రాండ్ మాస్టర్లు దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగా విదిత్ గుజరాతీ ఎట్టకేలకు రెండో ర్యాపిడ్ గేమ్‌లో అర్జెంటీనా వండర్ కిడ్ ఫాస్టినో ఓరో డిఫెన్స్‌ను ఛేదించగలిగాడు. వి ప్రణవ్, ఎం ప్రాణేష్ కూడా ఈ టోర్నమెంట్‌లో మూడవ రౌండ్‌కు చేరుకుని మొదటి సెట్ ర్యాపిడ్ గేమ్‌లలో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు. రెండు క్లాసికల్ గేమ్‌లలో 12 ఏళ్ల ఓరో ఒత్తిడి తెచ్చినా కానీ విదిత్ రెండవ రాపిడ్ గేమ్‌లో బ్లాక్ పావులతో 52మూవ్‌ల విజయాన్ని సాధించాడు. అలాగే ప్రణవ్ నార్వేకు చెందిన ఆర్యన్ తారిని ఓడించగా, ప్రాణేష్ జర్మనీకి చెందిన దిమిత్రిజ్ కొల్లార్స్‌ను ఓడించి ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేష్, ఎరిగాసి అర్జున్, పి హరికృష్ణ, కార్తీక్ వెంకట్రామన్, దీప్తయన్ ఘోష్ వంటి వారితో తదుపరి రౌండ్‌లో చేరాడు. అయితే మరో భారత్ గ్రాండ్ మాస్టర్ నిహాల్ సరిన్ బిలీ స్టామటిస్ కొర్కొలోస్ ఆర్డిటిస్ (గ్రీస్) చేతిలో ఓడిపోయాడు. ఇక విదిత్ ఇప్పుడు అమెరికాకు చెందిన సామ్ షాంక్లాండ్‌తో తలపడనున్నాడు. అతను రెండవ రౌండ్‌లో గ్రాండ్‌మాస్టర్ వాసిల్ ఇవాన్‌చుక్‌ను ఓడించాడు. ఇతర బోర్డులలో జరిగిన రెండవ క్లాసికల్ గేమ్‌లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్ ప్రణవ్, రూక్‌పాన్ ముగింపులో 44 కదలికలలో మొదటి రాపిడ్ గేమ్‌ను గెలుచుకున్నాడు. ఆ తర్వాత అతను రెండవ గేమ్‌లో బ్లాక్‌తో నార్వేజియన్‌ను డ్రాగా ముగించాడు. ప్రాణేష్, కొల్లార్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో, బ్లాక్ గేమ్ ఆడుతున్న భారత ఆటగాడు, రెండవ రాపిడ్ గేమ్‌లో 24వ మూవ్‌లో ఆధిక్యాన్ని సాధించాడు.

## వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ చిత్తు

**న్యూఢిల్లీ:** వన్డే సిరీస్‌లో దక్షిణాఫ్రికా పాకిస్థాన్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. ఫైసలాబాద్‌లోని ఇక్బాల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన రెండో వన్డేలో పాకిస్తాన్‌పై 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. ఈ విజయం దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను 1-1తో సమంచేయడంలో సహాయపడింది. దక్షిణాఫ్రికా 270పరుగుల లక్ష్యంలో భాగంగా లువాన్‌డ్రే ప్రిటోరి యస్ (46) తో కలిసి 81 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం ఇన్నింగ్స్‌కు వేదికగా నిలిచింది. డి కాక్, టోనీ డి జోర్జీ (63 బంతుల్లో 76) ల మధ్య 153 పరుగుల భాగస్వామ్యంతో ఇన్నింగ్స్ నిజంగా సజీవంగా మారింది. డి జోర్జీ బౌండరీలతో నిండిన ఇన్నింగ్స్‌తో పాకిస్తాన్‌కు భారీ నష్టాన్ని కలిగించాడు. డి కాక్, స్టాండ్‌ఇన్ కెప్టెన్ మాథ్యూ బ్రీట్జ్కే (17) తో కలిసి, దాదాపు 10 ఓవర్లు మిగిలి ఉండగానే ఛేజింగ్‌ను 40.1 ఓవర్లలో 270/2 వద్ద ముగించాడు. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్, దక్షిణాఫ్రికా పేస్ దాడికి ప్రారంభంలోనే విఫలమైంది. ఎడమచేతి వాటం సీమర్ నాండ్రే బర్గర్ మొదటి 5 ఓవర్లలోనే ఫఖర్ జమాన్, బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ వికెట్లతో సహా 4/46 వికెట్లు తీసుకు న్నాడు. అతని కఠినమైన పేస్, స్వింగ్ పాకిస్తాన్‌ను 22/3 వద్ద కుప్పకూల్చాయి. లెగ్‌స్పిన్నర్ న్యాబా పీటర్ కెరీర్‌లో అత్యుత్తమ గణాంకాలు 3/55 సాధించాడు. ప్రారంభ పతనం ఉన్నప్పటికీ, సైమ్ అయూబ్ (53), సల్మాన్ అలీ ఆఘా (69), మహ్మద్ నవాజ్ (59) ప్రతిఘటించి పాకిస్తాన్‌ను 269/9కి పెంచారు. అయితే, దక్షిణాఫ్రికా ఫామ్‌లో ఉన్న టాప్ ఆర్డర్‌ను అధిగమించలేకపోయారు.

## అనధికారిక మ్యాచ్‌లో..

# భారత్‌కు 34 రన్స్ ఆధిక్యం



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత్ 34 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో అనధికారిక టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 47.3 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌట్ అయింది. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో కెప్టెన్ అకెర్‌మన్ విధ్వంసకర శతకంతో ఒంటరి పోరాటం చేశాడు. సహచరులు సహకరించక పోయినా, ఒక్కడే నిలబడి 200 పరుగుల మార్కును దాటించాడు. కేవలం 118 బంతుల్లోనే 17 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 134 పరుగులుచేశాడు. అకెర్‌మన్ కాకుండా దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో జోర్డన్ హెర్మన్ (26), సుబ్రాయన్ (20) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో టీమ్ కెప్టెన్ టెంబా బావుమా సహా నలుగురు డకౌట్లయ్యారు. అంతకు ముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 255 పరుగులకు ఆలౌట్ అయింది. ధృవ్ జురెల్ (132) వీరోచిత శతకంతో టీమిండియా పరువు కాపాడాడు. 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన జురెల్ టెయిలెండర్లు కుల్దీప్ (20), సిరాజ్ (15) సహకారంతో టీమిండియాకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. భారత్ ఇన్నింగ్స్‌లో సీని యర్లు కెఎల్ రాహుల్ (19), సాయి సుదర్శన్ (17), అభిమన్యు ఈశ్వరన్ (0), దేవదత్ పడిక్కల్ (5), రిషబ్ పంత్ (24) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. ఇక దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 221 పరుగులకు ఆలౌట్ కావడంతో భారత్ 34 పరుగుల ఆధిక్యంలోఉంది.

## హాంగ్‌కాంగ్ సిక్సస్ టోర్నీలో భారత్ చేతిలో పాకిస్థాన్‌కు పరాభవం



**న్యూఢిల్లీ:** భారత్ చేతిలో పాకిస్థాన్‌కు మరోసారి పరాభవం ఎదురైంది. హాంగ్‌కాంగ్ సిక్సస్ టోర్నీలో పాకిస్థాన్‌పై భారత్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 2 పరుగుల తేడాతో విజయం సాధించింది. మాంగ్ కాక్ వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 6 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 86 పరుగులు చేసింది. ఓపెనర్లు రాబిన్ ఊతప్ప (28), భరత్ చిప్లి (24) ఒక మాదిరిగా ఆడారు. ఆఖర్లో కెప్టెన్ దినేశ్ కార్తిక్ (17 నాటౌట్) సైతం బ్యాట్‌కు పనిచెప్పాడు. భారత్ ఇన్నింగ్స్‌లో స్టువర్ట్ బిన్ని 4, మిధున్ 6 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో మహమ్మద్ షెహజాద్ 2, అబ్దుల్ సమద్ ఒక వికెట్ తీశారు. అనంతరం పాకిస్థాన్ 87 పరుగుల లక్ష్య ఛేదనలో వరుణుడు అడ్డు పడ్డాడు. దీంతో పాక్ స్కోర్ 41/1 (3 ఓవర్లు) వద్ద ఉండగా వర్షం మొదలైంది. ఎంతకీ తగ్గకపోవడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం భారత్‌ను విజేతగా ప్రకటించారు. మ్యాచ్ ముగిసే సమయానికి ఖ్వాజా సఫీ (18 నాటౌట్), అబ్దుల్ సమద్ (16 నాటౌట్) క్రీజులో ఉన్నారు. మాజ్ సదాఖత్ (7) ఔట్ కాగా, సదాఖత్ వికెట్ స్టువర్ట్ బిన్నికి దక్కింది. ఈ టోర్నీలో భారత్ తమ తదుపరి మ్యాచ్ కువైట్‌తో తలపడనుంది.

## స్టాక్ మార్కెట్లకు మూడో రోజూ తప్పని నష్టాలు

**ముంబయి, నవంబరు 7:** అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల ధోరణులు, విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకే ఎక్కువ ఆసక్తిచూపించడంతో భారత స్టాక్ సూచీలు మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయంనుంచే నష్టాలతోట్రేడింగ్ ప్రారంభం అయింది. పిఎస్‌యు బ్యాంకుల్లో కొనుగోళ్ల మద్దతుతో ఒకదశలో లాభాల్లోకి వచ్చి మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. దీనితో వారాంతంలో సూచీలకు భారీ నష్టాలకు కొంత బ్రేక్‌పడింది. నిఫ్టీ 25,500 దిగువన ట్రేడింగ్ ముగించింది. సెన్సెక్స్ 83,150.15 పాయింట్ల వద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో 82,670.95వద్ద కనిష్టస్థాయికి వెళ్లింది. ఆ తర్వాత లాభాల్లోకి వచ్చిన సూచీ చివరికి 94.73 పాయింట్లవద్ద నష్టంతో ముగిసింది. 83,216.28వద్దముగిసింది. నిఫ్టీకూడా 17.40 పాయింట్ల నష్టంతో 25,492.30వద్ద స్థిరపడింది. డాలరుతోరూపాయి మారకం విలువలు 88.65గా నడిచింది. సెన్సెక్స్ సూచీల్లో బ్లాక్‌డీల్ తో ఎయిర్‌టెల్ సుమారు 4శాతం నష్టపోయింది. 0.8శాతం వాటాను సింగ్‌టెల్ విక్రయించడంతో ఎయిర్‌టెల్‌షేర్లు ఒత్తిడిలో ముగిసాయి. టెక్‌మహీంద్ర,




ట్రెంట్, రిలయన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లోముగిసాయి. బజాజ్‌ఫైనాన్స్, టాటా స్టీల్, మహీంద్ర అండ్ మహీంద్ర, బజాజ్ ఫిన్‌సెర్వ్, ఐసిఐసిఐబ్యాంకు షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ ముడిచమురుబ్యారెల్‌కు 64 డాలర్లవద్ద కొనసాగితే ఔన్స్ బంగా రంధరలు 4004 డాలర్లవద్ద ట్రేడ్ అయింది.

# రిటైల్‌ద్రవ్యోల్బణం 0.6% అంచనా

### రేటింగ్ సంస్థల ఆర్థికవేత్తల విశ్లేషణ



**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశంలో రిటైల్‌ద్రవ్యోల్బణం రికార్డుస్థాయికి అక్టోబరులో నమోదు అయింది. కూరగాయల ధరలు తగ్గడమే ఇందుకుకారణం. జిఎస్టీ, సేవలరంగ పన్నులు తగ్గింపు కూడా ఒకింత కారణం అయింది. రిజర్వుబ్యాంకు అంచనాలు కూడా ద్రవ్యోల్బణం పరంగా తగ్గించింది. మార్కెట్ నిపుణులు ఎక్కువశాతం 0.2నుంచి 0.6శాతంగా రిటైల్‌ద్రవ్యోల్బణం ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబరులో నమోదయిన 1.5శాతంతో పోలిస్తే తగ్గుతుందని అంచనావేసారు. ఆర్‌బిఐ కూడా తన ఎంపిసి సమీక్షలో ఈ ఆర్థికసంవత్సరం రిటైల్‌ద్రవ్యోల్బణం 2.6శాతం మించకపోవచ్చని వెల్లడించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా అంచనాలు చూస్తే 0.4నుంచి మైనస్ 0.6శాతంగా ఉండవచ్చని వెల్లడించింది. జిఎస్టీ రేట్ క్రమబద్ధీకరణ ఇందుకు దోహదంచేస్తుందని బీవోబీ అంచనావేసింది. ఇక్రా అంచనాలనుచూస్తే అక్టోబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 0.5శాతంగా ఉంది. ఎంపిసి కమిటీ డిసెంబరులో మళ్లీ సమావేశం కానుంది. అప్పటికి సగతున 2026లో రిటైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుతం ఉన్న 2.6శాతంనుంచి 2.6శాతంగా ఉండవచ్చని ఇక్రా ఆర్థికవేత్త అదితినాయర్ అన్నారు. డిబిఎస్ బ్యాంకు ఆర్థికవేత్త రాధికా రావు మాట్లాడుతూ రిటైల్‌ద్రవ్యోల్బణం మరింత తగ్గుతుందని వెల్లడించారు. వార్షికపద్ధతిలోచూస్తే ద్రవ్యోల్బణం 0.2శాతం తగ్గుతుందని వెల్లడించారు.

# రూ.2 లక్షలకు చేరువకానున్న వెండి

### పెరుగుతున్న పెట్టుబడులే కారణమంటున్న రేటింగ్ సంస్థలు

**న్యూఢిల్లీ, నవంబరు 7:** అమెరికా,భారత్‌లమధ్య జరుగుతున్న వాణిజ్యచర్చలు కొలిక్కివచ్చేలోపే వెండి బంగారంధరలపై ఈ ప్రభావం ఎక్కువ చూపిస్తోంది. భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న బంగారం, వెండి ధరలకు ఈ చర్చలు కొలిక్కివస్తే బ్రేక్ వేసే అవకాశం ఉంది. దేశ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు వాటి గరిష్ట స్థాయి నుండి 10 శాతానికి పైగా తగ్గాయి. ఇంతలో వెండి ధరలు వాటి గరిష్ట స్థాయి నుండి దాదాపు 14 శాతం తగ్గాయి. అంటే బంగారం,వెండి ధరలు ఇప్పటికే ఒక నెల రోజుల్లో గణనీయమైన దిద్దుబాటును చూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ప్రస్తుతం ఔన్సుకు 48 డాలర్లనుండి 50డాలర్ల వరకు ఉంది. ప్రస్తుత సంవత్సరం చివరి వరకు వెండి ధరలు ఈ శ్రేణిలో ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఇంకా వచ్చే ఏడాది మధ్య నాటికి, వెండి ధరలు ఔన్సుకు 60 నుండి 75డాలర్ల వరకు చేరుకోవచ్చు. చైనా, భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు పూర్తిగా తిరిగి తెరిచినందున నిపుణులు వెండి ధరలపై గణనీయమైన పందెం వేస్తున్నారు. ఈనేపథ్యంలో కిలో వెండి రెండులక్షలరూపాయలు దాటినా ఆశ్చర్యపోనవసరం లేదని రేటింగ్



సంస్థలు పేర్కొంటున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర ఫలకాల ఉత్పత్తి పెరుగుతోంది. చైనా, యునైటెడ్ స్టేట్స్ మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారు కావడం వల్ల చైనా పరిశ్రమలు గణనీయమైన వృద్ధికి దారి తీస్తాయి. తత్ఫలితంగా వెండికి పారిశ్రామిక డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.




# విశాఖలో అందుబాటులోకి రానున్న మెట్రో రైలు ప్రాజెక్ట్

**కేంద్ర మంత్రికి వివరించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, జాయింట్ కమిషనర్ కె రమేశ్ -18వ అర్బన్ మొబిలిటీ ఇండియా కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్ పో -2025 జాతీయ సదస్సుకు ప్రాతినిధ్యం**

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

కేంద్ర ప్రభుత్వం గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ వరకూ డిల్లీలో జరుగుతున్న 18వ అర్బన్ మొబిలిటీ ఇండియా కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్పో -2025 జాతీయ సదస్సుకు 10వ పేజీలో

# సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తా

మధురవాడ, నవంబర్ 7, ప్రభాతవార్త:

వచ్చే వారం నుంచి గ్రీవెన్స్ నిర్వహణకు ముందు రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలకు పూర్తి స్థాయి పరిష్కారం చూపిస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మధురవాడ జోనల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన గ్రీవెన్స్ నిర్వహించారు. పార్కులు, ఓపెన్ స్పేస్‌లు, గెడ్డలు తదితర ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను.. అనధికార నిర్మాణాలను.. స్వయంగా పరిశీలిస్తానని తెలియజేశారు. పిర్యాదుల పరిష్కారంలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, విద్యుత్, రెవిన్యూ తదితర విభాగాల పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా పిర్యాదులను పై అధికారులకు పంపించి 10వ పేజీలో



**పై అధికారులకు పంపినంత మాత్రాన ఫిర్యాదులు పరిష్కారమైనట్టు కాదు -గ్రీవెన్స్‌లో అధికారుల తీరు పట్ల గంటా అసంతృప్తి**

# పెండింగ్ నిర్మాణ పనులపై నివేదికలు సిద్ధం చేయండి

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



పాడేరు,సెప్టెంబర్8, ప్రభాతవార్త

పెండింగ్లో ఉన్న ఎం.పి.ఎఫ్.సి గోదాము నిర్మాణ పనుల పై నివేదికలు సిద్ధం చేయండి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఐటిడిఎ పాడేరు, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు, డిసిఓ, మార్కెటింగ్ డిఈ, ఏఈలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా నేటి వరకు చేపట్టిన పనులపై ఆరాతీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు కాబడిన 42 ఎం.పి. ఎఫ్.సి గోదామలకు గాను నేటికీ ఇంకా పూర్తికాని 12 బేస్మెంట్ నిర్మాణ పనులు, అలాగే నేటికీ పూర్తిగా ప్రారంభం కానీ 6 నిర్మాణ పనులు ప్రారంభించడానికి కావలసిన వెసులుబాటు ఉన్నది లేనిది ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు పరిశీలించి నివేదికలు అందజేయవలసినదిగా ఆదేశించారు.ఈ సమావేశంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు సమగ్ర గిరిజన వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు తిరుమణి శ్రీపూజ, స్మరణ్ రాజ్, అపూర్వ భరద్వాజ్, డిసిఓ ఎం.వి. రామకృష్ణ రాజు, మార్కెటింగ్ శాఖ డిఈ, ఏఈలు ఉన్నారు.

# నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ సమావేశం

(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఏపీఐఐసీకి భూములు ఇచ్చిన నిర్వాసితులకు సంబంధించి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శుక్రవారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి అమలాపురం శివారు మూలపర్ర ,చందనాడ, డీఎల్ పురం గ్రామాలకు చెందిన రైతులతో మాట్లాడారు ముందుగా పూర్తిస్థాయి వివరాలను ఆర్డీవో వివి రమణ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. భూములు ఇచ్చిన నిర్వాసితులకు కేటాయించిన లే -అవుట్ లో వేగవంతంగా గృహ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే ప్రస్తుతం ఉన్న గృహాలను ఖాళీ చేయాల్సి వస్తుందని ,అందుకు సంబంధించి ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించగా కొంత సమయం కావాలని, ఆ గ్రామాల నుంచి సమావేశానికి హాజరైన గింజల లక్ష్మణరావు ,సూ రకాసుల గోవిందు, గంటా నర్సింగరావు ,తల్లా భార్గవ్, ఎంపీటీసీ గంట తిరుపతిరావు లతోపాటు పలువురు రైతుల కోరారు. గృహాలు నిర్మించుకునేందుకు ఉచితంగా సిమెంటు ఇసుక అందజేయాలని కోరగా సాధ్యం కాదని అవసరమైతే రవాణా ఉచితంగా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వారికి తెలియజేశారు. ఇంకా పరిహారం అందని నిర్వాసితులకు పరిహారం అందజేయాలని నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం



# ఏపీ ఛాంబర్స్ మహిళా వ్యాపార వేత్తల విభాగం బాధ్యతల స్వీకరణ



(ప్రభాతవార్త -విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ చాంబర్స్) విశాఖపట్నం జోన్ మహిళా వ్యాపార వేత్తల విభాగం ప్రతినిధులు బాధ్యతల స్వీకరణ సమావేశం శుక్రవారం నగరంలో ఓ హెూటల్లో జరిగింది. ఈ సందర్భంగా కొత్త కమిటీ సభ్యులు 2025-2027 కాలానికి తమ బాధ్యతలను స్వీకరించారు. డా. కె.శ్రీవల్లి ఏపీ చాంబర్స్ మహిళా వ్యాపార వేత్తల విభాగం (విశాఖపట్నం జోన్) ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించగా, డా. ఆర్. వాణీబాలా వైస్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఏపీ మెడ్‌టెక్ జోన్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డా. జితేంద్ర శర్మ ప్రధాన అతిథిగా, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. డా.శైలజ మహిళా విభాగాన్ని ప్రవేశపెట్టగా, అనంతరం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ బి. రాజశేఖర్, జనరల్ సెక్రటరీ రావూరి సుబ్బారావు, బోర్డు సభ్యురాలు డా. వై. గీతా శ్రీకాంత్ పాల్గొన్నారు. అదనంగా, టి.ఎస్. సత్యశ్రీ, డా. ఐశ్వర్య, పి. చైతన్య, పి. లక్ష్మి, జయలక్ష్మి, కె. సరోజిని, రేఖా నాగోజి, బి.ఎన్.వి. కమలశ్రీ, శ్రీదేవి మహిళా వ్యాపార వేత్తల విభాగం (విశాఖపట్నం జోన్) కమిటీ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఏపీ చాంబర్స్ మహిళా వ్యాపార వేత్తల విభాగం (విశాఖపట్నం జోన్) మహిళా వ్యాపార వేత్తలను ప్రోత్సహించేందుకు రాబోయే నెలల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, బిజినెస్ ఎక్స్‌పోలు నిర్వహించాలని ప్రకటించింది.

# కెజిహెచ్‌లో విద్యుత్ పునరుద్ధరణ పూర్తి

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త:

నగరంలో వున్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో నిర్వహణ పనుల కారణంగా ఆసుపత్రిలో కొన్ని బ్లాకులలో ఏర్పడిన విద్యుత్ అంతరాయాన్ని ఆసుపత్రి సిబ్బందితో విద్యుత్ సిబ్బంది గురువారం రాత్రికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారని ఏపీఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్ఈ జి. శ్యాంబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేజీహెచ్ హాస్పిటల్ లో మంచినీటి పైపు లైను నిర్వహణలో భాగంగా ఎ పీ ఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో క్రిటికల్ కేర్ బ్లాక్ నందు తవ్వినట్లు వివరించారు. ఈ పనుల్లో భాగంగా పొరపాటున భూగర్భంలో ఏర్పాటు చేసిన కెజిహెచ్ అంతర్గత విద్యుత్ కేబుల్ ను తవ్వడం కారణంగా కెజిహెచ్ లో కొన్ని విభాగాలకు విద్యుత్ అంతరాయం కలిగిందని తెలియజేసారు. సమస్యను గుర్తించిన వెంటనే ఏపీఎంఎస్ఐడిసి సిబ్బంది, కేజీహెచ్ నిర్వహణ విభాగంతో కలిసి తక్షణం పునరుద్ధరణ పనులు ప్రారంబించడం జరిగిందని. కేబుల్ పోయిన ప్రాంతాన్ని గుర్తించి కేబుల్ ను జాయింట్ కిట్టు ద్వారా మరమ్మతు చేయుటకు కొంత సమయం పట్టినట్లు వివరించారు.

కేబుల్ మరమ్మతు పనులు జరుగుతున్న సమయంలో కొన్ని విభాగాలకు జనరేటర్ ద్వారా విద్యుత్తును సరఫరా చేయడం జరిగిందన్నారు.

కేజీహెచ్ హాస్పిటల్ లో విద్యుత్ అంతరాయం గురించి తెలిసిన వెంటనే ఈపీడీసీఎల్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకుని నిర్వహణ పనులను పర్యవేక్షించడం ద్వారా త్వరితగతిన పాడైపోయిన కేబుల్ ను సరిచేసి అర్ధరాత్రి 11 గం. 45 ని. లకు పూర్తి స్థాయి లో అన్ని విభాగాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన్నట్లు ఎస్ ఈ శ్యాం బాబు తెలిపారు.



# నేటి నుంచి విశాఖ సాగర తీరాన..

**కెనరా బ్యాంక్ అధికారుల సంఘం 20వ త్రైవార్షిక జాతీయ సమ్మేళనం**



(ప్రభాతవార్త -విశాఖపట్నం)

కెనరా బ్యాంక్ అధికారుల సంఘం 20వ త్రైవార్షిక జాతీయ సమావేశాలు ఈ నెల 8, 9, 10వ తేదీల్లో విశాఖపట్నం రాడిసన్ బ్లూ హెూటల్లో జరగనున్నాయి. దేశవ్యాప్తంగా 50 వేల మంది కెనరా బ్యాంక్ అధికారుల సభ్యత్వం కలిగిన ఈ సంఘానికి తెలుగువారైన కె.రవికుమార్ జనరల్ సెక్రటరీగా నాయకత్వం వహిస్తున్నారు. ఎనిమిదో తేదీన జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెనరా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ కె. సత్యనారాయణ రాజు విచ్చేయుచున్నారు. ఈ సమావేశాలకు దేశం నలుమూలల నుండి 6500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ రమా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా ఏపి ఛాంబర్స్ విశాఖ జోన్ ప్రతినిధుల పదవీ బాధ్యతల స్వీకరణ

( ప్రభాతవార్త -విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ చాంబర్స్) - విశాఖపట్నం జోన్ 2025-27 కాలానికి సంబంధించిన పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నగరంలో వున్న ఓ హెూటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సోభన్ ప్రసాద్ చైర్మన్‌గా, ఎం.వి. పవన్ కార్తీక్, జి. శివకుమార్ వైస్ చైర్మన్‌లుగా బాధ్యతలు స్వీకరించారు. డా.ఎం.త్రినాధ్ జోన్ సెక్రటరీగా, ఆర్. రామకృష్ణరావు జాయింట్ సెక్రటరీగా, అలాగే సి.ఎ. డి.ఎం. రావు జోన్ ట్రెజరర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ఏపీ మెడ్‌టెక్ జోన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపక సీఈఓ డా. జితేంద్ర శర్మ ప్రధాన అతిథిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఏపీ చాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, జనరల్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ బి. రాజశేఖర్ సమావేశంలో పాల్గొని, ఏపీ చాంబర్స్ పరిశ్రమల అభివృద్ధి, ఎంఎస్ఎంఈల శక్తివృద్ధి, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిపై సంస్థ కేంద్రీకృత దృష్టిని వివరించారు. ఈ సందర్భంగా విజయవాడలో డిసెంబర్ 12 నుండి 14, 2025 వరకు 10వ పేజీలో



# గీతంలో ఘనంగా సి.వి.రామన్ 137వ జయంతి



ప్రభాతవార్త -విశాఖపట్నం)

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం, ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ 137వ జయంతి కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో గల సర్.సి.వి.రామన్ విగ్రహం వద్ద గీతం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ తదితరలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సదర్భంగా వివిధ కళాశాలల విద్యార్థులకు గీతం లోని సైన్స్, ఇంజనీరింగ్ ప్రయోగశాలలను సందర్శించే అవకాశం కల్పించారు. వివిధ సైన్స్ ప్రయోగాలకు వినియోగించే పరిశోధన పరికరాలను గురించి నిపుణులు విద్యార్థులకు వివరించారు. అనంతరం జరిగిన సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ నోబుల్ బహుమతి గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకుని శాస్త్ర విజ్ఞాన రంగంలో పరిశోధనలు జరపాలని పిలుపునిచ్చారు. భారతీయ శాస్త్ర వేత్తలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అలాగే ఇతర దేశాలకు వెళ్ళి తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం 10వ పేజీలో

# భారీ దొంగతనం కేసును ఛేదించిన ద్వారకా క్రైమ్ పోలీసులు 10లో

**నేరస్థుడు అరెస్టు -రూ.2,12,500 లక్షలు విలువజేసే బంగారం, వజ్రాల నగలు స్వాధీనం -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసిపి అన్నెపు నరసింహమూర్తి**

# దూకుడు పెంచిన విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు 10లో

## 16న విద్యార్థులకు శ్రీ గీతా మౌఖిక పోటీలు

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

వన్ టౌన్ రాజప్ప నాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ గీతా జయంతిని పురస్కరించుకొని ఈనెల నవంబర్ 16వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు భగవద్గీతలో గల 18వ అధ్యాయం పై శ్రీ గీతా మౌఖిక పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలు 5 సంవత్సరాల నుండి 8 సంవత్సరాల వరకు ప్రథమ వర్గంగాను 9 సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వరకు ద్వితీయ వర్గంగాను 13 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు తృతీయ వర్గంగాను 21 సంవత్సరాలు నుండి ఆ పైబడిన వారిని చతుర్థ వర్గానికి అర్హులుగా పరిగణించబడతారని తెలియజేస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు కులమతాల కతీతంగా ఎవరైనా పాల్గొనవచ్చును శ్రీ గీతా మౌఖిక పోటీల్లో పాల్గొన దలచినవారు ఈనెల10వ తేదీలోగా 703 266 2344 సంస్థ కార్యదర్శి ఎం వనజాదేవిని సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవలెను

## విశాఖలో అందుబాటులోకి రానున్న మెట్రో రైలు ప్రాజెక్ట్

9వ పేజీ తరువాయి ..

వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, జాయింట్ కమిషనర్ కె రమేష్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా అందిన ఆహ్వానం మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ తరఫున జాతీయ సదస్సుకు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, జాయింట్ కమిషనర్ కె రమేష్ ప్రాతినిధ్యం వహించారు.కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ మంత్రి మనోహర్ లాల్ ముఖ్య అతిథిగా పాల్గొని, సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాల్లో ప్రయాణ సదుపాయాలు, కాలుష్య లేని ప్రయాణం, మెరుగైన రవాణా సదుపాయం, రద్దీ నియంత్రణకు తీసుకోవాల్సిన పలు అంశాలు వివరించారు. అలాగే మెట్రో నెట్ వర్కింగ్ విషయంలో ప్రపంచంలోనే ప్రస్తుతం మూడో స్థానంలో భారత దేశం ఉందని, అతి త్వరలో ఈ విషయంలో రెండో స్థానంలో రానటం జరుగుతుందని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జాయింట్ కమిషనర్ కె రమేష్ మాట్లాడుతూ, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహా విశాఖపట్నంలో ప్రస్తుత రవాణా సదుపాయాలు, త్వరలో అందుబాటులోకి రానున్న మెట్రో రైలు ప్రాజెక్ట్ గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవతో మెట్రో రైలు ప్రాజెక్ట్ కోసం డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయటం జరుగుతోందని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కి వివరించారు. వీఎంఆర్డీఏ పరిధిలో రవాణా సదుపాయం మెరుగుపరిచేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు చేపడుతున్న విధానాన్ని తెలియజేశారు. అనంతరం జాతీయ సదస్సులో భాగంగా వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మెట్రో రైలు ప్రాజెక్ట్ లపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను సందర్శించారు. ఆయా రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మెట్రో ప్రాజెక్టు వివరాలను ఆయా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

## దూకుడు పెంచిన విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు

**భారీ సైబర్ ఆపరేషన్..నేరస్తులపై ఉక్కు పాదం -అంతర్జాతీయ స్థాయిలో సైబర్ నేరాలకు పాల్పడిన పదిమంది అరెస్ట్ -ప్రత్యక్షంగా లేదా పరోక్షముగా అయినా సైబర్ నేరాలకు బ్యాంక్ అక్కౌంట్స్ ఇచ్చి సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవు -విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి**

*విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు దూకుడు పెంచారు. రోజుకో కొత్త మోసంతో అమాయక ప్రజల సొమ్ము కాల్ చేస్తున్న కేటుగాళ్ల భరతం పడుతున్నారు. ఢిల్లీ, బెంగళూరు, గోవా, గోపాల్, ఇండోర్ వంటి ప్రాంతాలలో ట్రేడింగ్, బెట్టింగ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ముఠాలతో కలిసి అంతర్జాతీయ స్థాయిలో సైబర్ నేరాలకు పాల్పడిన ఓ ముఠాను పట్టుకునేందుకు భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ఎత్తుకు పై ఎత్తివేసి అధునాతన టెక్నాలజీ సాయంతో గోవా, భీమవరం, నిడదవోలు ప్రాంతాలకు చెందిన పదిమంది సైబర్ నేరస్థులను అరెస్ట్ చేశారు.*

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)



అంతర్జాతీయ స్థాయిలో సైబర్ నేరాలకు పాల్పడిన ముఠాను విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.. విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ నియంత్రణ చర్యలో భాగంగా, సైబర్ నేరాలకి పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టి అత్యంత అధునాతన కేహెచ్ఓజె అప్లికేషన్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరగాళ్ల కదలికల ఆధారంగా పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణాజిల్లాలకు చెందిన పదిమంది ముద్దాయిలను వివిధ ప్రాంతాల్లో అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ మేరకు విస్తుబోయిన నిజాలను పోలీసులు తెలుసుకున్నారు. విశాఖపట్నం ఎండాడ ప్రాంతానికి చెందిన జైబి అహ్మద్ అనే భాదితుడికి ఇన్వెస్ట్మెంట్ పేరుతో సుమారుగా రూ.89 లక్షలను లూటీ చేసి మోసం జరుగగా వెంటనే విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు .మొదటగా బాధితుడు 1930 కాల్ చేసి ఫిర్యాదు చేసిన వెంటనే ఎన్సీఈఆర్పి పోర్టల్ లో కంప్లయింట్ రిజిస్టర్ చేసిన తర్వాత ఎన్సీఆర్పి పోర్టల్ ఇచ్చిన డేటా ఆధారంగా ఫండ్ ఫ్లో అందరూ అధిక మొత్తం తూర్పుగోదావరి పశ్చిమగోదావరి కృష్ణ జిల్లాలకు చెందిన వ్యక్తుల కరెంట్ బ్యాంక్ అకౌంట్ల కి జమ కావడం జరుగుతుంది. డబ్బులు అక్కడ నుంచి వెంటనే వేరే వేరే రాష్ట్రాల్లో ఉన్న వ్యక్తుల కరెంట్ అకౌంట్ కి జమవుతుంది. అక్కడి నుంచి డబ్బులు విత్డ్రా అయిన తర్వాత క్రిప్టో కరెన్సీ లోకి మారిపోతుంది ఈ విధంగా నేరగాళ్లు ఎన్సీఆర్పి/ 1930 లేయర్ సిస్టర్ ని బ్రేక్ చేసేందుకు ఈ విధమైన పన్నాగం చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఫండ్ మొదటి లేదా రెండవ లేయర్లోనే విత్డ్రాయి విత్డ్రా లేయర్ సిస్టం ని బ్రేక్ చేస్తున్నారు.

### సైబర్ ముఠా నేరాలు చేసిన తీరు...

పశ్చిమగోదావరి పాలకొల్లు మండలం చెందిన కావలి కోదండ రామాంజనేయులు అలియాస్ బాబి అనే నేరస్థుడు గతంలో రొయ్యల చెపల చెరువులు వ్యాపారం చేసి నష్టాలు రావడం చేత నిలిపివేసిన తర్వాత డబ్బులు అవసరాల కోసం తప్పుదారి పట్టి విశాఖపట్నంలో ఉన్నటువంటి రాజకుమార్ అనే వ్యక్తి ద్వారా సుమారుగా 10 కరెంటు బ్యాంక్ అకౌంట్ లో తెరిచి ఎకౌంట్ ని యాక్టివేట్ అయిన తర్వాత సైబర్ నేరస్తులు చెప్పిన భోపాల్ బెంగళూర్ గోవా ఇండోర్ ప్రాంతాలకు వెళ్లి ఇక్కడ వాళ్లతో హెూటల్లో హెూటల్ రూమ్ తీసుకొని కరెంట్ అకౌంటు నుంచి భారీ మొత్తంలో ట్రాన్సాక్షన్ చేయటానికి ఓటిపి కోసం లింక్డ్ మొబైల్ నెంబర్ వాళ్లకి ఇచ్చి అదిక మొత్తంలో అక్రమ లావాదేవీలు చేసేవారు. ఎకౌంటు ఫ్రీజ్ అయిన తర్వాత అక్కడి నుంచి తిరిగి విశాఖపట్నంకి చేరుకునేవాడు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం చెందిన తోటకూర రాజ్కుమార్ ఈ ముఠాలో ప్రధాన సూత్రధారి.. అకౌంట్ హెూల్డర్సకి ప్రధాన ముఠా సభ్యులకి మధ్య సంధా నకర్త. పదుల సంఖ్యలో ముఖ్యంగా బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్లో కరెంట్ బ్యాంక్ అకౌంట్లను ఓపెన్ చేయించెవారు. ఎందుకంటే ఎకౌంటు ఓపెన్ చేసిన వెంటనే యాక్టివ్ అవ్వడంతో పాటు రిజిస్టర్ మొబైల్ తో పాటు జిమెయిల్కి కూడా ఓటిపి వస్తుంది. దీని ద్వారా మొబైల్ అవసరం లేకుండా జిమెయిల్కి వచ్చిన ఓటీపీ ద్వారా ట్రాన్సాక్షన్ చేయొచ్చని ఉద్దేశంతో సైబర్ని నేరగాళ్లు బ్యాంక్ ఆఫ్ బరోడా అని ఎంచుకుంటున్నారు.

### పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలంకి చెందిన మరో నేరస్థుడు మొహమ్మద్ గౌస్ షరీఫ్..

ఇతను ఐటిఐ వరకు చదువుకొని కావాలి కోదండ రామాంజనేయులు వద్ద రొయ్యల, చెరువు చేపల బిజినెస్ చేసేవాడు. బ్యాంక్ ఆఫ్ బరోడా నందు బ్లూ పార్క్ సి ఫుడ్స్, "శ్రీ రామా సి ఫుడ్స్ పేరు మీద కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేసి కమిషన్ కోసం ఇండోర్ ఢిల్లీ బెంగళూరు కి వెళ్ళి సైబర్ నేరస్తులతో చేతులు కలిపేవారు.వెస్ట్ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం రామన్నపాలెం , బందరు పేట కి చెందిన మరో నేరస్థుడు మైలబత్తుల పవన్.. ఇతను మధ్యలో చదువు ఆపివేసి విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంవిపి బ్రాంచ్ లో హేమ ఏజెన్సీస్ అనే పేరుతో ఫార్మ్ ఓపెన్ చేసి ఫ్లైట్లో విశాఖపట్నం నుండి ఇండోర్ కు వెళ్ళిన తర్వాత ఒక రూమ్లో ఉంది సిమ్ కార్డు జీ మెయిల్ ఐడి సైబర్ క్రిమినల్ ముఠా కి అందించి తర్వాత భారీ మొత్తం లో అక్రమ ట్రాన్సాక్షన్ జరిగి సదరు అకౌంటు సుమారు మూడు నుంచి నాలుగు రోజులు రన్ అయిన తర్వాత బ్లాక్ అయిన వెంటనే కమిషన్ డబ్బులు తీసుకొని విశాఖపట్నం కి వచ్చేశారు.

### వెస్ట్ గోదావరి జి., కాళ్ళ మండలం, పెద్దమెరామ్ విల్లెజ్ కి చెందిన మరో నేరస్తుడు

పెనుమత్స ప్రసాద రాజు..ఇతను బీటెక్ మెకానికల్ చదువుకొని హైదరాబాద్ నందు కోటక్ మహేంద్ర బ్యాంక్లో కరెంట్ అకౌంట్ ను ఓపెన్ చేసి మంచి కమిషన్ ఇస్తారని బ్యాంకు అకౌంట్స్ ను సైబర్ క్రైమ్ నేరస్తులకి లకి కమిషన్ కోసం అందించారు. విశాఖపట్నం ఎండాడ సిరిగురి నగర్ కు చెందిన మరో నేరస్తుడు

కరుటూరి వీర వెంకట నరేష్..ఇతను ఎంబీఏ వరకు చదువుకుని యాక్సిస్ బ్యాంక్, ఎంవీపీ కాలనీ బ్రాంచ్ లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తూ సరియేన డాక్యుమెంట్స్, ఎలాంటి ఫీల్డ్ విసిట్ లేకుండా ఆక్వా సి ఫుడ్స్, ధనుంజయ సి ఫుడ్స్ మరికొన్ని కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేయటానికి సహాయం చేశారు. తూర్పు గోదావరి జి., సక్కినేటిపల్లి, అంతర్వేది టేకిశెట్టిపాలెం ప్రాంతానికి చెందిన మరో నేరస్థుడు

కొలనాటి శివ వర్మ..ఇతను డిప్లొమా డిస్ కంటిన్యూ చేసి భీమవరంలో సీ ఫుడ్ కంపెనీ లో గ్రేడర్గా పనిచేసేవాడు. రాజకుమార్ జతకట్టి వినాయక ట్రేడర్స్ పేరుమీద బ్యాంక్ ఆఫ్ బరోడా విజయవాడ నందు కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసి రాజ్ కుమార్ ద్వారా ఇండోర్ కి వెళ్లి అక్కడ సైబర్ నేరస్తులతో హెూటల్లో ఉండి భారీ మొత్తం లో ట్రాన్సాక్షన్ నిర్వహించి ఎకౌంటు ఫ్రీజ్ అయిన తర్వాత మరల భీమవరం చేరుకుని మరల శివ ట్రేడర్స్ పేరిట కర్ణాటక బ్యాంకులో అకౌంట్ తెరిచి రాజ్ కుమార్ కి అందించాడు.

వెస్ట్ గోదావరి జిల్లా తణుకు మండలం తెనాలికి చెందిన మరో నేరస్థుడు గుంటూరు పృద్విరాజ్..ఇతను బీటెక్ కంటిన్యూ చేసి విశాఖపట్నం లో కన్స్ట్రక్షన్ కమిషన్ సూపర్వైజర్ చేసేవాడు కమిషన్ కోసం ఇతను రాజ్ కుమార్ తో కలిసి బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంవిపి బ్రాంచ్ లో పృథ్వీ గ్లోబల్ ట్రేడర్స్ అకౌంట్ ఓపెన్ చేసి రాజ్ కుమార్తో కలిసి ఇండోర్ వెళ్ళి అక్కడ వున్న ఆకాశ అనే వ్యక్తి కి అందించేవాడు ఇలా అతను కమిషన్ రూపంలో కొంత అమౌంట్ని పొందేవాడు. పశ్చిమగోదావరి తణుకు మండలం తెనాలికి చెందిన మరో నేరస్థుడు నడింపల్లి దిలీప్ ఇతను పదో తరగతి వరకు చదువుకొని కన్స్ట్రక్షన్ కంపెనీలో సూపర్వైజర్ చేస్తూ బ్యాంక్ ఆఫ్ బరోడా నందు రియాన్స్ వర్మ ఎంటర్ప్రైజెస్ ఫారం పేరు మీద కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసి రాజ్ కుమార్ తో కలిసి ఇండోర్ ఢిల్లీ వంటి ప్రాంతాలకు ఫ్లైట్లో వెళ్లి అక్కడ ఉన్న ఆకాశం ఆకాశం మరియు వ్యక్తులకు ఎకౌంటు ఇచ్చి భారీ మొత్తం లో లావాదేవీలు చేసి అకౌంట్ బ్లాక్ అయిన వెంటనే తిరిగి భీమవరం చేరుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం చెందిన ఆఖరి నేరస్థుడు సాగి సాయి సూర్య సత్య కుమార్ రాజు.. బ్యాంక్ ఆఫ్ బరోడా నందు కరెంట్ అకౌంట్ లో ఓపెన్ చేసి రాజకుమార్ ద్వారా ఇండోర్ వెళ్లి నేరాలకు పాల్పడినట్లు నేరస్తులందరూ పోలీసుల విచారణలో తెలిపారు...ఈ కేసు లో ప్రధాన నేరస్తుడిని ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు..

## గీతంలో ఘనంగా సి.వి.రామన్ 137వ జయంతి

9వ పేజీ తరువాయి ..



శాస్త్ర విజ్ఞాన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపద్యంలో నోబుల్ బహుమతి అందుకునే స్థాయిలో పరిశోధనలు జరపాలని సూచించారు. గీతంలో మూర్తి పేరిట పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేశామని తెలిపారు. సైన్స్ దినోత్సవం కార్యక్రమానికి ఐఐటి భువనేశ్వర్ నుంచి స్కూల్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ ప్రొఫెసర్ రాజన్ర%ఝ% గౌరవ అతిధిగా హజరై సర్.సి.వి.రామన్ కాంతి కిరణాలపై జరిపిన అధ్యయనాలు ప్రస్తుతం వైద్య రంగంలో వాటి ప్రయోజనాలను, ప్రపంచంలోని పలువురు శాస్త్రవేత్తల అధ్యయనాలను వివరించారు. సర్.సి.వి.రామన్ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గీతం మూర్తి ప్రయోగ శాలల విశిష్ట ప్రొఫెసర్ టాటా, వివిధ విభాగాల అధ్యాపకులు, నగరంలోని వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపి ఛాంబర్స్ విశాఖ జోన్ ప్రతినిధుల పదవీ బాధ్యతల స్వీకరణ



9వ పేజీ తరువాయి ..

జరగబోయే "ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్పో 2025" బ్రోచ ర్ ను అధికారికంగా ఆవిష్కరించారు. అలాగే విశాఖపట్నం జోన్ అధికారిక సోషియల్ మీడియా కు ఇన్స్టాగ్రామ్, ఫేసు బుక్, లింకేదిన్, యూట్యూబ్' లను ముఖ్య అతిథులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా చాంబర్ కు సంబంధించి డిజిటల్ ఎంగేజ్మెంట్, అవుట్రిచ్కు కొత్త దశ ప్రారంభమైంది.

## సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తా..

9వ పేజీ తరువాయి ..

పరిష్కారమైన జాబితాలో చూపించడం సరి కాదన్నారు. గ్రీవెన్స్ మొక్కుబడి తంతుగా జరగకుండా నివేదికల ఫార్మెట్ మార్చమని అధికారులను ఆదేశించారు. అధికారులు ఏ లెక్కలు చెప్పినా ఆశించినంతగా పిర్యాదుల పరిష్కారం జరగడం లేదని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉన్నతాధికారులు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నా.. ఇంకా అనేక సమస్యలకు పూర్తి స్థాయి పరిష్కారం దొరకడం లేదన్నారు. మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశంతో ప్రతి శుక్రవారం ఎమ్మెల్యేలు కూడా గ్రీవెన్స్ నిర్వహించనున్నామని వివరించారు. గ్రీవెన్స్ లో వచ్చే పిర్యాదులపై ఇక మీదట సంబంధిత అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన తప్పనిసరన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, మొల్లి హేమలత, లొడగల అప్పారావు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, కె.అచ్యుతరావు, మామిడి దుర్గారావు, నాగోతి సత్యనారాయణ, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, బోయి రమాదేవి, మంగాదేవి, కురుమిన లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు

**విశాఖపట్నం రేంజ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహణ**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయులలో దేశభక్తి జ్వాలలు రగిలించిన 'వందేమాతరం' గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని, విశాఖపట్నం రేంజ్ పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, పాల్గొన్నారు. విశాఖ రేంజ్ పోలీస్ కార్యాలయం ఆవరణలో గౌరవం వందనం ఇచ్చి, శ్రద్ధతో వందేమాతరం గీతాలపన చేసి, స్వాతంత్ర్య సమరయోధుల ను స్మరించుకున్నారు. డీఐజీతో పాటు ఇన్స్పెక్టర్లు రమణమూర్తి, మన్మధరావు, రేంజ్ కార్యాలయం మేనేజర్ బాల సూర్యారావు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ దొంగతనం కేసును ఛేదించిన ద్వారకా క్రైమ్ పోలీసులు






(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు నెలల క్రితం జరిగిన భారీ దొంగతనాన్ని ద్వారక క్రైమ్ పోలీసులు ఛేదించారు.. శుక్రవారం ద్వారకా పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ద్వారకా (లా అండ్ ఆర్డర్) ఏసిపి, ఏసిపి (క్రైమ్స్) ఇంచార్జ్ అన్నెపు నరసింహమూర్తి వివరాలను తెలియజేశారు. ఏఎస్ఆర్ నగర్ ,సీతమ్మధార కు చెందిన గుంటూరు విక్రమాదిత్య వర్మ,(56) తన కుటుంబంతో కలిసి వెస్ట్ గోదావరి, కొనితివాడ గ్రామం కి వెళ్ళాడు.. పని పూర్తి చేసుకున్న అనంతరం తిరిగి ఏడాది జూలై 20వ సాయంత్రం 7 గంటలకు ఇంటికి వచ్చి చూడగా తన ఇంటి కిటికీ గ్రిల్స్ తొలగించి ఉండడానికి గమనించాడు. తర్వాత మాస్టర్ బెడ్రూమ్లో ఉన్న బీరువా ఉండాల్సిన సుమారు 100 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమై నట్టు గుర్తించాడు.. దీంతో బాధితుడు ద్వారకా క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. రూ.2,12,500 లక్షలు విలువజేసే 100 గ్రాముల బరువు కలిగిన బంగారు ఉంగరాలు, 3 పెట్లు బంగారు నల్ల పూసల గొలుసు, వజ్రపు లాకెట్తో కూడిన కోల్డ్ చైన్, వజ్రపు లాకెట్తో కూడిన బంగారు నల్ల పూసల గొలుసు, బంగారు పూసల గొలుసు, రెండు బంగారు చెవి రింగులు వజ్రాలతో కూడిన బంగారు చెవి రింగులు ,చిన్న బంగారు గొలుసు దొంగలించబడినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు డిసిపి క్రైమ్స్ లతా మాధురి ఆదేశాల మేరకు ఏసిపి, క్రైమ్ ఇన్ ఛార్జ్ అన్నెపు నరసింహ మూర్తి వారి పర్యవేక్షణలో ద్వారకా సబ్ -డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి. చక్రధర రావు కేసు నమోదు చేసి ద్వారకా క్రైమ్ ఎస్ఐ ఎస్.రాజు, ద్వారకా డివిజన్ క్రైమ్ స్టాఫ్ ను బృందంగా ఏర్పాటుచేసి నేరాన్ని ఛేదించడానికి రంగులోకి దిగారు.. సీసీ ఫుటేజ్ ఆధారంగా నేరస్తుడిని కనుగొన్నారు. నేరానికి పాల్పడింది గొప్పిలి గ్రామము, మిలాలపుట్టి మండలం, శ్రీకాకుళం జిల్లాకు చెందినథామస్ వీధి, సెబాస్టీయన్ కాలనీ జ్ఞానాపురంలో నివాసం ఉంటున బసవ కిరణ్ కుమార్ (33) గా గుర్తించారు. ఈ మేరకు ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఎస్విటి జంక్షన్, ద్వారకా నగర్ వద్ద నేరస్తుడిని అరెస్ట్ చేశారు. అతని వద్దనుండి దొంగలించిన బంగారు ఆభరణములను రికవరీ చేశారు.నేరస్తుడు బసవ కిరణ్ కుమార్ పై గతంలో 3 వరుకు బంగారం చోరి కేసులు ఉన్నట్టు అందులో రెండు కాశిబుగ్గ పీఎస్ నందు, మరో ఒకటి ఒరిస్సా రాష్ట్రము నందు ఉన్నట్టు పోలీసులు తెలిపారు..ఈ కేసును ఛేదించిన ద్వారకా సబ్ డివిజన్ సిబ్బందిని సిపి శంఖబ్రత , డిసిపి క్రైమ్స్ లతా మాధురి అభినందించారు.


## ఘనంగా సామూహిక వందేమాత గీతాలాపన

అగనంపూడి,నవంబర్ 7,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాత గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని ఇస్లామ్పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం సామూహికంగా వందేమాతరం పూర్తి గీతాన్ని ఆలపించారు. ఉపాధ్యాయులు మహమ్మద్ హక్. ఆనందరావు, శ్రీనివాసరావు, బ్రహ్మానందం, మూర్తి. కెపీ రావు, రాజేష్. నిజాముద్దీన్, రిజ్వాన్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత జాతీయ గీతం "వందే మాతరం" ఉత్సవాలు





గాజువాక,నవంబర్7,ప్రభాతవార్త

గాజువాక కణితి రోడ్డు బివికె హైస్కూలు లో ప్రిన్సిపల్ మహాలక్ష్మి అధ్యక్షతన వందేమాతరం 150 సంవత్సరాల ఉత్సవాలు శుక్రవారం ఘణంగా జరిగాయి. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర మంత్రివర్గం అక్టోబర్ 1, 2025 న, దేశవ్యాప్తంగా జాతీయ గీతం, వందే మాతరం"150 సంవత్సరాల ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించిందని అన్నారు. ఈ గీతాన్ని బంకించంద్ర చటర్జీ 1875లో రచించారని అన్నారు. కొత్త గాజువాక మండల అధ్యక్షులు ఒమ్మి రంగనాయకులు,ఆర్.ఎస్.ఎస్ వినోద్ కుమార్ , ఉపాధ్యాయు రాల్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం అంటే.. కూటమి ప్రభుత్వానికి లెక్కలేదా..?

**విశాఖ కేజీహెచ్లో స్తంభించిన విద్యుత్ సరఫరాతో రోగులు ఇబ్బందులను పట్టించుకోరా? వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్**

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త



విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో 12 గంటల పాటు విద్యుత్ సరఫరా నిల్చిపోతే...కనీస ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం విశాఖ వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విల సమస్యలు ఆయన మాట్లాడారు. మీడియాతో మాట్లాడుతూ... కేజీహెచ్ లో 12 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతే.. ఎందుకు పట్టించుకోలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆసుపత్రి ఎదురుగా కలెక్టర్ కార్యాలయం ఉన్నా ఒక్క అధికారీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబు పాలనలో పేదలకు కనీస వైద్యంఅందించలేని స్థాయికి దిగజార్చారని ఆక్షేపించారు.

## 10 నుంచి విశాఖలో ఆల్ ఇండియా పోస్టల్ టెన్నిస్ టోర్నమెంటు

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఈ నెల 10 నుంచి 14 తేదీ వరకు విశాఖలో 40వ ఆల్ ఇండియా పోస్టల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు విశాఖ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ ఎన్.వి.ఎస్.ఎన్. రాజు శుక్రవారం తెలిపారు. ఈ టోర్నమెంట్ నవంబర్ 10 నుంచి 14వ తేదీ వరకు ఎంవీపీ కాలనీ -3 స్పోర్ట్స్ ఎరీనాలో జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు 14 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. 10వ తేదీ ఉదయం 10.00 గంటలకు పోటీలు అట్టహాసంగా ప్రారంభమవుతాయని, 14వ తేదీ సాయంత్రం ముగింపు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి, ముగింపోత్సవానికి జాతీయ స్థాయి క్రీడాకారులు, అధికార ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు.

## సొంత నిధులతో ములబంద గోడి చేలకూ వీధి దీపాలు ఏర్పాటు చేసిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలో ఉన్న రైతులు ,మహిళలు సాయంత్రం తర్వాత పాలు పట్టుకుని ఇంటికి మరియు పాలకేంద్రానికి వెళ్తున్న సమయంలో చీకటిలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ గారు, రాజకీయాలకు అతీతంగా సొంత నిధులతో 12 మూల సంఘాలకు వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని గత నెలలో జరిగిన మునగపాక రైతు సంఘం సమావేశంలో హామీ ఇచ్చారు. ఆ హామీని నేటి రోజు నెరవేర్చారు. యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలోని ములబంద గోడి రైతు సంఘానికి స్వయంగా వెళ్లి, అక్కడి రైతులతో కలిసి సొంత నిధులతో వీధి దీపాల ఏర్పాటు చేపట్టారు. రాత్రి నాటికి దీపాల అమరిక పూర్తవ్వడంతో, సాయికృష్ణ రైతు సంఘం సభ్యులతో కలిసి వీధి దీపాలను స్విచ్ ఆన్ చేశారు. చేల దాకా వెలిగిన లైట్లతో గ్రామం ప్రకాశమానమై, ప్రజల్లో ఆనందం నెలకొంది. సాయికృష్ణ గారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో పాటు, ప్రజల అవసరాలను గుర్తించి సొంత నిధులతో చేసిన ఈ సేవా కార్యక్రమానికి గ్రామ ప్రజలు, ముఖ్యంగా ములబంద గోడి రైతులు, మునగపాక రైతు సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సాయికృష్ణకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, గ్రామా శాఖ అధ్యక్షుడు దాడి శివ, ములబంద గోడి రైతు సంఘం అధ్యక్షుడు తెలుగు దొడ్డి నుకరాజు, కార్యదర్శి దాడి శివనాగ అప్పారావు, సురిసేట్టి దుర్గినాయుడు, సురిసేట్టి శ్యాం, ములబంద గోడి రైతులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి, ప్రజా సేవ పట్ల నిబద్ధతతో ఉన్న కర్రి సాయికృష్ణ ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో విశేషంగా ప్రశంసలు అందుకుంది.



## నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ సమావేశం

9వ పేజీ తరువాయి ..

అందజేశారు. ఎవరికి పరిహారం విషయంలో ఇబ్బందులు ఉండవని తక్షణమే మంజూరు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డిటి నారాయణరావు తోపాటు సర్వే పొడగట్ల సత్తిబాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవి ఉన్నారు.

## 76వార్డులో రూ 50లక్షలతో శ్మశాన వాటిక అభివృద్ధి పనులు

గాజువాక,నవంబర్ 7,ప్రభాతవార్త



జీవీఎంసీ 76 వార్డు ఎస్టి కాలనీ కి ఆనుకుని ఉన్న శ్మశాన వాటిక అభివృద్ధిపనులకు శుక్రవారం వార్డ్ కార్పొరేటర్ గంధంశ్రీనివాసరావు శంకుస్థాపనచేసారు. ఈ సందర్భంగా గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ పెద గంట్యాడ ప్రాంతంలో ఉన్న శ్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను వివరించామని సుమారు రూ.50 లక్షల జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. శ్మశాన వాటిక కు దహన సంస్కారాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్య క్రమంలో వార్డు అధ్యక్షుడు జిత్తుక అప్పల రాజు, సెక్రటరీ కూన వెంకట్రావు, బొడ్డు సత్యారావు, శ్రీధర్, కోటయ్య, రాజశేఖర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A. No.415/2025**

**Summons under sub-section(4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**IDBI Bank Ltd., Retail Recovery, Siripuram**
**Vs**
**Sri Dwarampudi Rama Krishna Reddy and another**

To

D1 - **Shri Dwarampudi Rama Krishna Reddy, S/o Shri Dwarampudi Srinivasa Reddy,** resident of D.No.9-5-67/3(26), Flat No.303, TSR Apartments, Besides Vishnu Honda Showroom, Sivajipalem, Visakhapatnam-530 017.

D2 - **Smt. Dwarampudi Vijaya Kumari, W/o Shri Dwarampudi Srinivasa Reddy,** resident of D.No.9-5-67/3(26), Flat No.303, TSR Apartments, Besides Vishnu Honda Showroom, Sivajipalem, Visakhapatnam-530 017.

**PAPER PUBLICATION**

WHEREAS, **O.A. 415/2025** was listed before Hon'ble Presiding Officer / Registrar on **25-11-2025.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.68,03,496/-** (application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(iii) You are restrained form dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account, maintained with the bank or financial Institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **25-11-2025 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and seal of this Tribunal on this 3rd day of October, 2025 at Visakhapatnam**

**Signature of the Officer**
**Authorised to issue summons**

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
ఆశీల్‌మెట్ట బ్రాంచ్

ఫ్లాట్ నెం. 103, డి.నెం. 47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, డైమండ్ పార్క్ దగ్గర, శంకరమఠం రోడ్, విశాఖపట్నం-530016, ఫోన్: 0891-2754240, ఇ-మెయిల్: asilme@bankofbaroda.com

టు:
1. శ్రీ వాసుపల్లి యల్లాజీ రావు (ఋణగ్రహీత), తండ్రి: లేటు వి రంగయ్య, R/o 14-16-94, ఏగువపేట, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా, పిన్ 531163, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ వాసుపల్లి ధర్మ తేజ (సహ-ఋణగ్రహీత/తనఖాదారు), తండ్రి: శ్రీ వాసుపల్లి యల్లాజీరావు, R/o 14-16-94, ఏగువపేట, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా, పిన్ 531163, ఆంధ్ర ప్రదేశ్.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సర్ఫేసీ చట్టం, 2002 సందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద నిర్దేశించిన 30 రోజుల ముందస్తు అమ్మకం నోటీసు.**

నేను, **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీల్‌మెట్ట** బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా నేను సంబంధిత ఋణఖాతాలో క్రింద పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని కోరుతూ దిగువ తెలిపిన సంబంధిత ఋణగ్రహీత/తనఖాదారు మరియు హామీదారులకు దిగువ **తేదీ 07.11.2024** న డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది.

తదనంతరం, బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెల్లించవలసిన బకాయిని చెల్లించుటలో మీరు విఫలమైనందున బ్యాంక్ ఆఫ్ బరోడా తరపున **ఆశీల్‌మెట్ట బ్రాంచ్** అధీకృత అధికారి గారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు తనఖా ఆస్తులను లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఆ స్వాధీనత నోటీసును SARFAESI చట్టం ప్రకారం **వార్త** (తెలుగు) మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) దినపత్రికలలో **తేదీ 29.01.2025**న ప్రచురించడమైనది.

కావున, సదరు చట్టం క్రింద రూపొందించిన నిబంధనల ప్రకారం, దిగువ వివరించిన తేది నాటికి చెల్లించవలసిన మొత్తం బకాయిని చెల్లించి మీ తనఖా ఆస్తులను విడిపించుకోవల్సిందిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల ముందస్తు అమ్మకపు నోటీసును మీకు జారీచేస్తున్నాము.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు చెల్లించవలసిన బకాయి, వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలను కలిపి మొత్తమును చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 సందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఆటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

| ఋణ సౌకర్యం వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత నోటీసు తేది | స్వాధీనత నోటీసును ప్రచురించిన తేది |
|---|---|---|---|
| బరోడా మార్ట్‌గేజ్ లోన్ ఓవర్‌డ్రాఫ్ట్ (12700400000316) | 07.11.2024 | 24.01.2025 | 29.01.2025 |
| **తేది 31.10.2024 నాటికి చెల్లించవలసిన మొత్తం మరియు మొత్తం చెల్లించేంతవరకు వడ్డీ మరియు ఛార్జీలు ఏమైనా ఉంటే** అవి: 31-10-2024 నాటికి రూ.**48,63,316.26** పై + వసూలు చేయని వడ్డీ రూ. **1,92,924.80** పై + వర్తించని వడ్డీ రూ. **2,01,041.05** + 01-11-2024 నుండి వర్తించని వడ్డీ + చట్టపరమైన మరియు ఇతర చార్జీలతో కలిపి చెల్లించవలెను. | | | |

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్ఆర్ఒ, భీమునిపట్నం తాలూక మరియు మున్సిపాలిటీ, సంగివలస రెవెన్యూ గ్రామం, మామిడిపాలెం రోడ్డు, ఎమ్ ఇ స్కూల్ దగ్గర, వార్డు నెం.15, బ్లాక్ నెం. 39, దగ్గరలో గల డోర్ నెం.10-39-1, అసెస్‌మెంట్ నెం.1089008241, జిరాయితీ మెట్ట ఖాళీ భూమి పట్టా నెం. 27, సర్వే నెం. 125/13 ప్రకారం విస్తీర్ణం 0.35 సెంట్లు లేదా 1694 చ॥గలు లేదా 1422.96 చ॥ మీ॥లు లోని మొత్తం షెడ్యూల్డ్ ఖాళీ రెసిడెన్షియల్ స్థలం. **మొత్తం స్థలం హద్దులు : తూర్పు** : ఉడికల రఘు బాబు గారికి చెందిన ఆస్తి యొక్క భాగం మరియు గెడ్డ యొక్క భాగం, **దక్షిణం** : నీటి గెడ్డ, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం** : ఉడికల గురువులు గారికి చెందిన ఖాళీ జిరాయితీ మెట్టు. **అమ్మకం డీడ్ దస్తావేజు నెం. 1545/2014, తేది. 16.04.2014** ప్రకారం ఆస్తి శ్రీ వాసుపల్లి ధర్మతేజ, తండ్రి: వాసుపల్లి యల్లాజీరావు గారి పేరున కలదు.

తేది : **05.11.2025**
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీల్‌మెట్ట బ్రాంచ్

## తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కలిగించాలి



ఆనందపురం, నవంబర్ 7, ప్రభాతవార్త:

తడి, పొడి చెత్త సేకరణ శాస్త్రీయ పద్ధతిలో జరిగే విధానం పై ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కలిగించాలని మండల ప్రత్యేక అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ డీడి కె.రామారావు చెప్పారు. ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద శుక్రవారం భీమిలి డిఎల్ డివో నిర్మలదేవి అధ్యక్షతన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆనందపురం మండలంలో ఉన్న డ్వాక్రా గ్రూపులో ఒక్కొక్క పంచాయతీ నుంచి ఇద్దరు డ్వాక్రా సభ్యులను గుర్తించి వారిని తడి, పొడి చెత్త సేకరణ విషయమై కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లగా నియమించి వారికి శాస్త్రీయ పద్దతిలో తడి, పొడి చెత్త సేకరణ పై ఒక రోజు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని వెల్లంకి కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కె. రామారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పై ప్రజలలో అవగాహన కల్పించాలని, వీధులు, కాలువలలో చెత్త వేయకుండా చూడాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ని పూర్తిగా నిర్మూలన చేయాలని చెప్పారు. తడి చెత్త ద్వారా వానపాము ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించి రీసోర్స్ పర్సన్స్ కు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఎంపీడీవో. వి.జానకి, డిప్యూటీ ఎంపీడివో బి.సత్యనారాయణ, మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

## తర్లువాడ హైస్కూల్లో వందేమాతరం వేడుక

ఆనందపురం, నవంబర్ 7, ప్రభాత వార్త



ఆనందపురం మండలం తర్లువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందేమాతరం గేయం 150 వసంతాల వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బంకిం చంద్ర ఛటర్జీ రాసిన వందేమాతర గేయం స్వాతంత్ర్య సమర యోధులలో ఐక్యత స్ఫూర్తిని నింపిందని ప్రధానోపాధ్యాయురాలు పి. జ్యోతి చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు మాధవరావు ఆధ్వర్యంలో విద్యార్థులు వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంకెల రూపంలో శారీరక విన్యాస ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వందేమాతరం ఉద్యమంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించారు.

## మంత్రి అచ్చం నాయుడుతో భీమిలి ఏఎంసీ చైర్మన్ భేటీ

ఆనందపురం, నవంబర్ 7, ప్రభాతవార్త:



భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చం నాయుడును విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామస్వామి నాయుడు, భీమునిపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న మార్కెట్ల అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే ఆనందపురంలో మార్కెట్ యార్డుని ఉపయోగంలోకి తేవాలని, భీమిలి మార్కెట్ యార్డ్ భవనం పూర్తి చేయడానికి సహకరించాలని, పద్మనాభం గోడౌన్ ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి మార్కెట్ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ కమిషనర్ ను చైర్మన్ ను కలిసి మార్కెట్లు సమస్యలను వివరించారు. చైర్మన్ తో పాటు వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉపాధ్యాయుడకు ఘన సన్మానం

ఆనందపురం, నవంబర్ 7, ప్రభాతవార్త:



ఆనందపురం జెడ్పీ హైస్కూల్‌లో పదవీ విరమణ చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కూర్మాన ప్రేమానందరావునిసహ ఉపాధ్యాయులు, నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రేమానంద రావు తన వృత్తిపట్ల అత్యంత నిబద్ధతతో పనిచేసి, విద్యార్థులు, తల్లిదండ్రుల ఆదరాభిమానాలను చూరగొన్నారని చెప్పారు. తోటి ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా మెలిగి, కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తిత్వం ఆయనదని ప్రశంసించారు. పద్మనాభం ఎంఈఓ బాబూలాల్ మాట్లాడుతూ, విద్యాశాఖలో ఎంఆర్పీల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రేమానందరావు ఆ బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించారని గుర్తుచేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయునిగా అనేక మందికి శిక్షణ ఇస్తూ ఉత్తమ బిరుదులు పొందారని, ఉపాధ్యాయులకి ఉద్యోగానికి మాత్రమే విరమణ ఉంటుందని, సమాజ సేవకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి ప్రధానోపాధ్యాయులు రమేష్‌కుమార్, కె.ఆర్.కె. పట్నాయక్, మురళి మోహన్, అడవివరం ప్రధానోపాధ్యాయులు ఏం.పైడిరాజు,ఉపాధ్యాయులు భాస్కర్‌రావు, శంకరరావు, మహేష్, వ్యాయామ ఉపాధ్యాయులు మూర్తి, ప్రసాద్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ విద్యార్థి వంశీ

సింహాచలం,నవంబర్ 7, ప్రభాతవార్త:



అడివివరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ఎన్ వంశీ జాతీయస్థాయి తైక్వాండో పోటీలో ఏలూరులో జరిగిన రాష్ట్ర స్థాయి 64వ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా అరుణాచల్ ప్రదేశ్ లో జరగబోవు జాతీయ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు ఇమంది పైడిరాజు తెలిపారు. విద్యతోపాటు క్రీడల లో కూడా రాణిస్తున్న వంశీకి అభినందించి శాలువాతో సత్కరించారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు సత్యకల, సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సింహాద్రి నాథ శాశ్వత నిత్యఅన్నప్రసాద నిధికి లక్ష విరాళం

సింహాచలం,నవంబర్ 7, ప్రభాతవార్త:



శ్రీ సింహాద్రి నాథ స్వామివారి కృపతో భక్తి పూర్వకంగా సేవలో నిమగ్నమైన భక్తులు, నిత్యాన్నదానం వంటి మహా పుణ్యకార్యాలలో భాగస్వాములవుతున్నారు. ఈ క్రమంలో, ఒంగోలుకు చెందిన చంద్ర శేఖర్ రెడ్డి సంధ్యారాణి దంపతులు, రూ.1,00,009 (ఒక లక్ష తొమ్మిది రూపాయలు)ను శ్రీ సింహాద్రి నాథ శాశ్వత నిత్యఅన్నప్రసాద పథకం నిధికి ఉదారంగా విరాళంగా సమర్పించారు.దేవస్థానం ప్రోటోకాల్ ఆఫీస్ నందు ఉన్న విరాళ కౌంటర్లో సీనియర్ సహాయకులు వి.సూర్యనారాయణ చెక్కు చెల్లించి, అనంతరం, దాత కు దర్శనం అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసారు. అనంతరం దేవస్థానం తరఫున స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రసాదాలను భక్తునికి అందజేశారు.

## సమరయోధుల నర నరాల్లో వందేమాతరమే ప్రభాత గీతం

### రూపాకుల రవికుమార్, కన్వీనర్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం ఆంధ్రప్రదేశ్


విశాఖపట్నం నవంబర్ 7, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ, శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ సంయుక్త నిర్వహణలో ఆవిడి హైస్కూల్, దండుబజార్ మహారాణిపేట, ఆవరణ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారము వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వెయ్యి మంది విద్యార్థులతో సామూహికంగా వందేమాతరం గీతం ఆలాపన చేశారు. రూపాకుల రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు ముందుగా బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1875 నవంబర్ 7 తేదీన వందేమాతరం గీతం రచన ప్రజల స్ఫూర్తినిచ్చినదని నిద్రాణ స్థితిలో ఉన్న జాతిని చైతన్యవంతులు చేసిందని జాతీయ స్వాతంత్ర ఉద్యమంలో సమరయోధుల కంఠములో అగ్ని రగిలించినదని అన్నారు. ఉద్యమానికి ఊపిరి పోసినదని అన్నారు. ప్రపంచంలోనే బహుళ ప్రజా ఆదరణ పొందిన గీతముగా ఉన్నదని అన్నారు. ప్రధాని మోడీ అక్టోబర్ 26వ తేదీ మన్ కి బాత్ కార్యక్రమంలో వందేమాతరం ఆవశ్యకతను చెప్పారు. వందేమాతరం కోట్లాది దేశ ప్రజల నర నరాల్లో వినిపించే స్వరాజ్య ఉద్యమానికి స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి ఉపాధ్యక్షులు చొక్కాకుల రాంబాబు, టి.గిరిజ, మహారాణిపేట మండల అధ్యక్షుడు దేవర చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పల్ల చలపతి, ఉపాధ్యాయులు కే స్వర్ణలత, ఎన్ వి ఎల్ రవి కుమార్, ఓ శ్రీను, బి సునీత, మహిళా నేతలు సుశీల, రమాదేవి, రాజు, శ్రీను, మొదలవారు పాల్గొని సామూహికంగా వందేమాతరం గీతం ఆలాపన చేశారు.

## అనంతుని కోటి దీపోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన ప్రత్యేక అధికారిణి

పద్మనాభం,నవంబరు 7, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో 19న జరగనున్న అనంత పద్మనాభస్వామి కొండ మెట్ల కోటి దీపోత్సవ ఏర్పాట్లను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి జ్యోతిశ్రీ పరిశీలించారు. ఆమె ఆలయ ఈఓ పి.ఎల్.ఎన్.రాజు, సిబ్బందితో మాట్లాడుతూ దీపోత్సవం ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ఉత్సవానికి రానున్న లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ కె.రూపేష్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన 11వ ఏపీ పురుషులు, మహిళల అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ పోటీలు



ఆరిలోవ, నవంబర్ 7, ప్రభాతవార్త

విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 11వ ఆంధ్రప్రదేశ్ పురుషులు, మహిళల అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు శుక్రవారం విశాఖ నగరంలో విశాలాక్షినగర్ లోని బి.వి.కె. హై స్కూల్ లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 7వ తేదీ శుక్రవారం నుంచి 10వ తేదీ సోమవారం వరకు నాలుగు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ విద్యా కేంద్రం ఛైర్మన్, మాజీ వైస్ ఛాన్సలర్ (ఏయూ) ప్రొ.జి. నాగేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవలు ఛైర్మన్ సీతమరాజు సుధాకర్, భారతీయ విద్యా కేంద్రం కార్యదర్శి వి.సత్యనారాయణ, హాజరయ్యారు. వీరితో పాటు విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఛైర్మన్ టి.ఎస్.ఆర్. ప్రసాద్, ఏపీ.బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి. చెంగలరాయుడు,జి. చక్రవర్తి కూడా పాల్గొన్నారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్నేహ భావాన్ని పెంపొందించేవి, మానసిక ఉల్లాసాన్ని, మనోధైర్యాన్ని ఇచ్చేవి క్రీడలేనని ఉద్ఘాటించారు. బాస్కెట్‌బాల్ క్రీడ వలన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త,విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, సునీల్ మహంతి మాట్లాడుతూ యువ క్రీడాకారులు మైదానంలో చూపించే ప్రతిభ,ఉత్సాహం మన రాష్ట్ర క్రీడా భవిష్యత్తుకు పునాదులు అని, గెలుపు ఓటములు అనేవి ఆటలో సహజం ఆట ముగిసిన తర్వాత కూడా నిలిచేది ఉత్తమ క్రీడా స్ఫూర్తి అని కొనియాడారు. జిల్లాలు, రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఈపోటీలలో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు. ఈటోర్నమెంట్ విజేతలకు సర్టిఫికెట్లతో పాటు బహుమతులు అందించనున్నారు. విశాఖ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి భూషణరావు, ట్రెజరర్ మూర్తి, పరశురాములు, సహాయ కార్యదర్శి సునీల్ రెడ్డి,కోచ్ పి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డు నూతన కమిటీ ఎన్నిక : వార్డు అధ్యక్షుడిగా ఏడువాక సన్యాసిరావు



ఆరిలోవ, నవంబర్ 7, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగ పూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు 13వ వార్డు నూతన అధ్యక్షుడిగా ఏడువాక సన్యాసిరావు ను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ప్రధాన కార్యదర్శిగా తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులుగా మారిక జగన్నాథరావు, కిల్లం శెట్టి శ్రీని వాసరావు, సహాయ కార్యదర్శులుగా సోనా పురం సుధాకర్, గుంజ శ్రీనివాసరావు కార్యనిర్వ హణ కార్యదర్శులుగా మంగరాజు గణపతిరావు, గలాల రమణమూర్తి కోశాధికారిగా నెల్లి అప్పారావు, ప్రచార కార్యదర్శిగా వారణాసి అప్పారావు, అధికార ప్రతినిధిగా పంగా రాధమ్మ కార్యవర్గ సభ్యులుగా ఓసెట్టి పైడ్రాజు, నేతల



త్రినాధరావు, వై.సూరిబాబు, ఆర్ వెంకట్రావు,కే వెంకటేష్,చింతలపూడి నాగేశ్వరరావు, ప్రశాంత్, నరేష్ దేవర శ్రీనివాసరావు, ఎస్.కె సేద్‌లను వార్డు నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ వార్డులో పలు కార్యక్రమాల్లో పాల్గొని పార్టీకి మంచి పేరు తేవాలని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని చెప్పటం జరిగింది. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనటువంటి ఏడువాక సన్యాసిరావు మాట్లాడుతూ ఈ పదవి ఇచ్చినటువంటి విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, పాత్ర కండ ధర్మారావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ పార్టీ అప్పజెప్పినటు వంటి కార్యక్రమంలో కమిటీ సభ్యులందరినీ కలుపుకుంటూ పార్టీకి సేవలందిస్తానని తెలిపారు.



## జోరుగా కోటి సంతకాల సేకరణ

ఆరిలోవ, నవంబర్ 7, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు 46వ బూత్ తోటగరువు కృష్ణుడి గుడి వద్ద నుండి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జోరుగా వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరయ్యారు. తూర్పు నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షులు మొల్లి వెంకట రమణ తో కలిసి ఇంటి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు కట్టబెట్టుతూ పేద ప్రజలకు వైద్యం ,అలాగే పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్రలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ సంతకాల సేకరణ నిరర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకట లక్ష్మి, వార్డు మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్ రావుఫ్, సోషల్ మీడియా ఇంచార్జీ రవీంద్ర చౌదరి,మొల్లి తనూజ, సారిపల్లి రామాయమ్మ, పాల్గొన్నారు.

## భీమిలి మార్కెట్ కమిటీ యార్డుల అభివృద్ధికి కృషి చేయాలి..

పద్మనాభం, నవంబరు 7, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పలు మండలాలలో ఉన్న మార్కెట్ లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని అమరావతిలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చంనాయుడును కలిసిన భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.రామస్వామి నాయుడు వినతిపత్రం అందజేసారు. పద్మనాభం, భీమిలి మార్కెట్ గోడౌన్లు అభివృద్ధికి, ఆనందపురం మండల మార్కెట్ కమిటీ భవనంను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు రామస్వామినాయుడు చెప్పారు. దీనిపై అచ్చంనాయుడు స్పందించి తప్పకుండా భీమిలి మార్కెట్ యార్డులను అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవలస పిఎసిఎస్ అధ్యక్షుడు రౌతు నాగరాజు, జనసేన నాయకులు బంగారునాయుడు, గోవర్ధన పాల్గొన్నారు.

## ఇందిర ఆరోగ్య సేవా సమితి పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, తక్కువ ఖర్చుతోనే డాక్టర్ కన్సల్టెన్సీ, వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ జి.ఇంద్రాణి మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'ఇందిర ఆరోగ్య సేవా సమితి' అనే సంస్థను తాజాగా ఆమె ప్రారంభించారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అమరావతిలో ఆవిష్కరించారు. శ్రీసాయి విఘ్నేష్ అండ్ పాలీ క్లినిక్ ద్వారా డాక్టర్ జి.ఇంద్రాణి 2018నుంచి ఎన్నో సేవలందిస్తూ వచ్చారు. 150వరకు వైద్య శిబిరాలు నిర్వహించారు. తక్కువ ఖర్చుకే డాక్టర్ కన్సల్టెన్సీ, వైద్య పరీక్షలు, వైద్య సేవలూ అందిస్తూ వచ్చారు.

## పాండ్రంగి పాఠశాలలో ఘనంగా వందేమాతరం 150సంవత్సరాల వేడుకలు

పద్మనాభం, నవంబరు 7, ప్రభాతవార్త



మండలంలో పాండ్రంగి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిజెపి నాయకులు మచ్చ సోమేష ఆధ్వర్యంలో భారత జాతీయ గీతం వందే మాతరం 150సంవత్సరాల వేడుకలను శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. 1875 వ సంవత్సరం కార్తీక నవమి రోజున బంకింగ్ చంద్ చటోపాధ్యాయ ఈ వందేమాతరం గీతంను రాసారని, ఈ గీతం ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి :ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక,నవంబర్ 7,ప్రభాతవార్త

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని తద్వారా ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్రానికి దేశానికి పేరు తేవాలని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గాజువాక జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో డిస్ట్రిక్ట్ కబాడీ అండర్ 14 సెలక్షన్స్ జరిగాయి. శుక్రవారం జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ప్రతీ విషయంలో రాణించాలని,పట్టు సాధిస్తే విజయం వారిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులను ఈ నెల 22,23,24 మచిలీపట్నంలో జరిగే ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటిల్లో పాల్గగోవడం జరుగుతుందని అన్నారు. 67వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు,స్కూల్ హెచ్ఎం విజయ ప్రశాంతి, మరియు ఎం ఇ ఓ 1, ఎం ఇ ఓ 2 అనకాపల్లి, ఏఎస్ ఆర్, విశాఖపట్నం జిల్లాల పి డి లు, ఉపాధ్యాయులు ఏపీఐఐసీ డైరెక్టర్ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సామూహికంగా సుందరకాండ పారాయణం



విశాఖపట్నం నవంబర్ 7 ప్రభాతవార్త

ఎంవిపి కాలనీ ఇసుకతోట సెక్టార్ 4 నందు గల శ్రీ మాత చండికాదేవి ఆలయ సన్నిధానంలో ఆలయ కమిటీ సారథ్యంలో కార్తీక మాసం సందర్భం గా భక్తులచే సుందరకాండ పారాయణం హనుమాన్ చాలీసా పారాయణం సామూహికంగా నిర్వహింప చేశారు. ముందుగా చండికాదేవి అమ్మవారికి ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించగా విచ్చేసిన భక్తులు దీపాలు వెలిగించి ఉసిరి చెట్టుకు ప్రదక్షిణలు చేసి పూజలు గావించారు.

## పోర్టు క్యాజువల్ వర్కర్స్ కు ఈపీఎఫ్ చెల్లించండి

### కార్యదర్శి పి వేణుగోపాల్‌కు కార్మికులు ఘనసత్కారం

విశాఖపట్నం. నవంబర్ 8, ప్రభాతవార్త



విశాఖ పోర్ట్ ట్రస్ట్ లో ఏళ్ల తరబడి క్యాజువల్ వర్కర్స్ గా విధులు నిర్వహిస్తున్న తమకు పెండింగ్ ఈపీఎఫ్ (న్యూ పెన్షన్ స్కీమ్)చెల్లించాలని పలువురు కార్మికులు పోర్టు కార్యదర్శి టి వేణు గోపాల్ కు విజ్ఞప్తి చేశారు.. శుక్రవారం పోర్టు ట్రస్ట్ సలహా మండలి మాజీ సభ్యులు ..జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో పలువురు కార్మికులు కార్యదర్శి వేణు గోపాల్ ను కలిసి తమ వినతిని తెలియజేశారు. డి ఎల్ బి నుంచి విలీనమైన తమకు చైర్మన్ అంగముత్తు.. కార్యదర్శి వేణు గోపాల్ తదితరులు ఎంతగానో తమకు సహకరించారన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రస్తుతం తమకు నిరంతరం ఉపాధి కల్పిస్తున్నారన్నారు.. తమ తల్లిదండ్రుల నుంచి తమకి ఉద్యోగాలు వారసత్వంగా లభించాయని.. ప్రస్తుతం జీవనోపాధికి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతున్నామన్నారు.. ఈపీఎఫ్ సమస్యను పరిష్కరించాలని కోరగా అందుకు కార్యదర్శి వేణు గోపాల్ సానుకూలంగా స్పందించారు.. వెంటనే సంబంధిత సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం కార్యదర్శి వేణుగోపాల్ ను పోర్టు క్యాజువల్ కార్మికులు తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపిక బహుకరించారు.. డిప్యూటీ చైర్మన్ గా పదోన్నతి లభించడం అభినందనీయం అని వీరంతా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్యాజువల్ కార్మికుల అసోసియేషన్ ప్రతినిధులు కేవిస్ వర్మ, ముక్క గోపి, కే కృష్ణ.. కర్రి వెంకటరమణ.. శ్రీను తదితర కార్మికులంతా పాల్గొన్నారు

## వందేమాతర గేయం గానంలో కాదు గుండెల్లో ఉండాలి : ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ



విశాఖపట్నం, ప్రభాతవార్త

అవంతి ఇంజినీరింగ్ కళాశాల (తగరపు వలస)లో శుక్రవారం వందేమాతర గేయం రచించి నేటికి 150 సం పూర్తి అయిన సందర్భంగా దేశ ప్రధాని పిలుపు తో అవంతి సంస్థల అదినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ ముఖ్య అతిథిగా కోలా చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో "వందేమా తర గేయంకి వందేళ్ళు" అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ జాతీయ జెండాను ఎగరవేయగా విద్యార్థులు భారత్ మాతా కి జై అంటూ నినాదాలు తో హొరెత్తించారు అనంతరం విద్యార్థులు 1000 ( వేయి అడుగుల) జాతీయ జెండాను చేతబట్టి ర్యాలీ తీసారు. కార్యక్రమం ను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ వందే మాతర గేయం స్వాతంత్ర్య పోరాటంలో ఉద్యమ కారులకు మనోధైర్యాన్ని ఇచ్చి, సామాన్య ప్రజలు నూ సైతం స్వాతంత్ర్య సమర యోధులుగా మార్చిందని,వందేమాతర గేయం ఒక శక్తి గా దేశ భక్తి గా నిలిచిన ఘట్టం "బెంగాల్ సాయుధ పోరాట దళం నుంచి ఉరిశిక్ష కి గురైన తొలి యోధుడు కుదిరామ్ బోస్ 1908 ఆగస్టు 11 న ఉరిశిక్ష ఖరారైనప్పుడు, న్యాయమూర్తి చివరి కోరిక ఏమిటని అడుగగా అతను చిరునవ్వుతో " వందేమాతరం" అంటూ ఉరికొయ్య వైపు నడిచారని,ఆ వీరుడి భౌతికకాయాన్ని తీసుకుని వెళుతున్నప్పుడు కొలకత్తా వీది ప్రజలు వందేమాతరం అంటూ నినాదాలతో హొరెత్తించారు అప్పటి నుంచి వందేమాతరం జాతీయ గీతం ప్రతీ ఒక్కరి గుండేల్లో భక్తి గీతం గా మారిందని, అంతటి జాతీయ గీతం 150 సం పూర్తి చేసుకున్నందుకు గాను దేశ ప్రదాని మోది పీలుపుతో ఈరోజు అవంతి కాళాశాలలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కళాశాల హెచ్.ఓ.డి రాము మాట్లాడుతూ దేశంలో కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా ఏకం చేసేది కేవలం దేశభక్తి ఒకటే అదే దేశభక్తి అనేది ఆగస్టు 15 రోజునో సెప్టెంబర్ 26 రోజునో కాకూండా ప్రతీరోజు మన గుండేల్లో ఉండాలని, ఆనాడు బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గేయం బీబీసి వరల్ సర్వీస్ నిర్వహించిన అంతర్జాతీయ పోల్ లో ప్రపంచ ప్రసిద్ధ జాతీయ గేయాలలో రెండో స్థానంలో దక్కించుకోవడం మనకు గొప్ప గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల డా ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ, డైరెక్టర్ కే.చంద్ర శేఖర్,బియస్ ఎచ్ (హెచ్ ఓ.ఢి) పట్నాయక్, యం.బి.ఎ (హెచ్ఓ.డి) రాము, ఇంగ్లిష్ ప్రోపెషర్ వేణు గోపాల్,పిడి లు కోలా చంద్ర శేఖర్, చంద్రరావు, యోగా టీచర్ గాయిత్రి, అసిస్టెంట్ పిడి లు మద్దిల శంకర్,ప్రకాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న నూతన వాహనాల రిజిస్ట్రేషన్లు వేగవంతం

మాధవధార, నవంబర్ 7, ప్రభాతవార్త



దసరా, దీపావళి సందర్భంగా, జిఎస్టి సంస్కరణలో భాగంగా వాహనాలను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేశారు.ఎక్కువ సంఖ్యలో వాహనాలు కొనుగోలు జరగడంతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు పెండింగ్ లో ఉండడం వలన జిల్లా రవాణా శాఖ కార్యాలయములో అదనపు సిబ్బందిని వినియోగించి నవంబర్ 5,6 తేదీలలో వాహనాలకు పేర్మినెంట్ పెర్మనెంట్ రిజిస్ట్రేషన్ నెంబర్ కేటాయించారు. ప్రత్యేక నెంబర్లు కొనుగోలు చేసిన అప్లికేషన్లకు నెంబర్లు కేటాయించిన వెంటనే వాటిని అప్రూవ్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.ఫైనాన్స్ పద్ధతిలో వాహనములకు రుణాలు మంజూరు చేసే ఫైనాన్షియస్ నుండి అనుమతులు రాగానే ఆ పెండింగ్ కూడా అనుమతులు మంజూరు చేసి వెంటనే అప్రూవల్స్ చేయడం జరుగుతుందని రవాణా శాఖ అధికారులు తెలిపారు.కావున ప్రజలు పెండింగ్ లో ఉన్న అప్లికేషన్లు ఫైనాన్షియల్ యొక్క అనుమతులు తీసుకోని జిల్లా రవాణా శాఖ అధికారులు దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటిని అప్రూవల్స్ చేసి రిజిస్ట్రేషన్ చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.



## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఆనందపురం, నవంబర్ 7, ప్రభాతవార్త:

ఆనందపురంలో ఓ వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందడంతో పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని లొడగలవానిపాలెం పంచాయితీ నేలతేరు గ్రామానికి చెందిన కడియం కనకరాజు (52) కార్పెంటర్ వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిచుకుంటున్నాడు. గురువారం ఉదయం స్థానికంగా గల కోళ్ల ఫారం షెడ్డులో పనికోసం వెళ్ళాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చి భోజనం చేసి మరలా పనిలోకి వెళ్ళాడు. కాగా సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కనకరాజు పనిచేస్తున్న ప్రాంతంలోనే స్పృహ కోల్పోయి ఉండడాన్ని అతని కుమారుడు అజయ్ గమనించి తల్లి రమణమ్మకు తెలిపాడు. ఆ మేరకు అంబులెన్సుకు సమాచారం అందించగా వచ్చిన సిబ్బంది తనిఖీ చేసి కనకరాజు అప్పటికే మృతి చెందినట్టు వెల్లడించారు. ఈ మేరకు మృతుడు భార్య రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సంతోష్ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ అస్పత్రికి తరలించి కేసుని దర్యాప్తు చేస్తున్నారు.

## రమేష్ పోరాటం స్ఫూర్తిదాయకం

ఆనందపురం, నవంబర్ 7 ప్రభాతవార్త:




ప్రజా సమస్యలపై కామ్రేడ్ రమేష్ పోరాటం స్ఫూర్తిదాయకమని పలువురు సీపిఎం నాయకులు కొనియాడారు. సీపిఎం నాయకుడు ఎస్. రమేష్ 8వ వర్ధంతి కార్యక్రమాన్ని వెల్లంకి పంచాయితీ బొడ్డపాలెంలో శుక్రవారం నిర్వహించారు. నాయకులు నాగరాణి, ద్రాక్షాయిని మాట్లాడుతూ కామ్రేడ్ రమేష్ మహిళల అభ్యున్నతికి, ప్రజా సమస్యలు పరిష్కారానికి చేసిన కృషి అపారమని తెలిపారు. కార్మికులు కర్షకుల కోసం నిరంతరం శ్రమించారాని చెప్పారు. అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు ముత్యాలమ్మ, జి. దుర్గారావు, రామలక్ష్మి, నర్సీయమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అసంఘిటిత కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు భోగవిల్లి నాగభూషణం

గాజువాక,నవంబర్ 7,ప్రభాతవార్త :



అసంఘిటిత కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జి ఓ ప్రకారం వేతనం పెంచాలని హెచ్ పి సి ఎల్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు భోగవిల్లి నాగభూషణం డిమాండ్ చేసారు. హెచ్ పి సి ఎల్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఐఎన్‌టియుసి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హెచ్ పి సి ఎల్ లేబర్ గేట్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. నాగభూషణం మాట్లాడుతూ అక్టోబర్ 1, 2025వ తేదీ నుంచి పెరగవలసిన కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెరగకుపోవడము అన్యాయమని, వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకుని వెళ్లి వారికి జీతాలు పెంచే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేసారు. హెచ్పిసిఎల్‌లో పనిచేస్తున్న ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి "జీవో "రేటు ఇంప్లిమెంట్ చేయాలని,సకాలంలో కార్మికులకు జీతాలు ఇవ్వాలని,పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న అసంఘటిత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ ధర్నా చేసినట్లు భూషణం తెలిపారు. సమస్యలు పరిస్కారం కాకపోతే పోరాటం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఐ ఎన్ టి యు సి నాయకులు ఎస్ తాతబాబు, ఎం సోమనాథ్, పెద్దాడ కుంచారావ్, రాజేష్, బి నాని తదితరులు పాల్గొన్నారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/7/2025 11:49 PM Page 1






## వందేమాతరం స్ఫూర్తితో భారతమాతకు సేవలు అందించాలి..

**- అసిస్టెంట్ కలెక్టర్ కే సాహిత్**

**పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త**



వందేమాతరం గీతం స్ఫూర్తితో భారతమాతకు సేవలు అందించాలని అసిస్టెంట్ కలెక్టర్ కే సాహిత్ పేర్కొన్నారు. వందేమాతరం గీతం 150 ఏళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరం లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంకిం చంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతరం గీతాన్ని దేశవ్యాప్తంగా ఆలపించుకుంటున్నామని గుర్తుచేశారు. ఈ గీతం ఇచ్చిన శక్తితో ప్రతి పౌరునిలో ఉద్యమ స్ఫూర్తి పెరిగిందని, దాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి ఎం వెంకటేశ్వర్లు, ఐటీడీఏ ఏవో హేమలత, జిల్లా అధికారులు, ఐటీడీఏ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా రెవెన్యూ అధికారి కే. పద్మలత ఆధ్వర్యంలో వందేమాతరం గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వందేమాతర గేయాన్ని ఆలపించిన డిఎస్పీ, సిఐ,విద్యార్థులు

**పాడేరు, నవంబర్ 7, ప్రభాతవార్త**



వందేమాతరం గీతాన్ని ఆలపించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పాడేరు పట్టణంలో పోలీసులు విద్యార్థులు ప్రజలతో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాడేరు డిఎస్పీ షహబాజ్ అహమ్మద్ పాడేరు సిఐ దీనబంధు,పాడేరు ఎస్సై సురేష్ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు

## అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన

**పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు పాడేరు మండలం రాయిగెడ్డ పాఠశాల సిబ్బంది వారి ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు నాయుడు పేర్కొన్నారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి సుదీర్ఘ ప్రాంతం నుంచి అధిక శాతం భక్తుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కిల్లు రాధాకృష్ణన్ నాయుడు బలంగి శంకర్రావు. కొణతాల సతీష్ లకె రత్నాభాయి. ఆలయ కమిటీ గిడ్డి లక్ష్మమ్మ, మోద స్వరూప, మరియు ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ ఏ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిషన్‌లో డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం.కృష్ణమూర్తి నాయక్**

**పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త**



జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నియమ నిబంధనలకు లోబడి, జిల్లాలో "డెంటల్ అసిస్టెంట్ సర్జన్" ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదలైంది. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం.కృష్ణమూర్తి నాయక్ ఒక ప్రకటనలో కోరారు. డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిపై భర్తీ చేయనున్నట్లు ఈ ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం మరియు చివరి తేదీ వంటి సమాచారాన్ని తెలుసుకోవడానికి అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించవచ్చు. ఆసక్తి ఉన్న మరియు అర్హత కలిగిన అభ్యర్థులు త్వరితగతిన వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్‌ను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## మండల పరిషత్ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభం

**గూడెం కొత్తవీధి నవంబర్ 7, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ గేటు నుంచి ఎంపీయూపీ పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మిస్తున్నామని ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. శంకుస్థాపన అనంతరం ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ రాబోయే కాలంలో మండల పరిషత్ నిధులతో మరి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జనసేన ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోర్లే వీర వెంకట్, స్థానిక ప్రెసిడెంట్ కోర్ర సుభద్ర, జీకే వీధి ఎంపిటిసిలు. నాగమణి,రాజులమ్మ,టిడిపి మాజీ మండల అధ్యక్షులు ముక్కలీ రమేష్,టిఎన్ఎస్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, టిడిపి మాజీ జెడ్పిటిసి గంట నలిని,జనసేన నాయకులు సురకత్తి నాగేష్,గబులంగి శివ, వైసీపీ నాయకుడు వంతల అరుణ్,బిజెపి నాయకుడు రిమల పాల్, గడుతూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో టిడిపి నేతల వివక్ష..!

**- అధికారపార్టీ శ్రేణుల ఇళ్లకే సిసిరోడ్లు వైసిపి మండల ఉపాధ్యక్షుడు నర్సికృష్ణ**

**కొయ్యూరు నవంబర్ 7 ప్రభాతవార్త**



గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో టిడిపి నేతలు వివక్ష చూపుతున్నారని, కూటమి శ్రేణులు ఉన్న వీధుల్లోనే అవసరం లేకపోయినా సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని మండల వైసీపీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ ఆరోపించారు. మండల కేంద్రమైన రాజేంద్రపాలెం పంచాయతీలో ఈ వివక్ష మరింత తారస్థాయికి చేరుకుందన్నారు. ఇటీవల రాజేంద్రపాలెం గ్రామంలో ఎక్కువమంది గ్రామస్తుల అవసరాలను పక్కనపెట్టి, టిడిపి అభిమానులు, నేతలు గల వీధులకు అంత అవసరం లేకున్నా సిసి రోడ్లు నిర్మించారని, ఎక్కువగా జనసంచారం, బడి ఈడు పిల్లలు సంచరించే వీధుల్లో మాత్రం సిసి రోడ్లు నిర్మించలేదని విమర్శించారు. అధికార నేతల ఇళ్లకే సిసి రోడ్లు నిర్మించుకోవడానికి ఆ నిధులు ఎవరి సొంతం కాదని, ప్రభుత్వానివని గుర్తించాలన్నారు. ఈ విషయమై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు, కార్యకర్తలు కాకర బాలరాజు, దిబ్బా కుమారి, దిబ్బా నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

- సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి
- పిజిఆర్ఎస్‌కు 146 అర్జీలు
- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, నవంబర్ 7, ప్రభాతవార్త**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 146 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత , పాడేరు ఇంచార్జ్ ఆర్ డి వో ఎస్. వి.ఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని: జి. మాడుగుల మండలం సింగర్బ పంచాయతీ సింగర్బ గ్రామం వి. ప్రభాస్ నాయుడు వికలాంగుల పెన్షన్ మంజూరు కొరకు దరఖాస్తు సమర్పించారు.. కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ గోధుమలంక గ్రామం టి. సీతమ్మ, జి.శ్రీను,జి. సుబ్బారావు, ఎస్. చిన్నమ్మ పీఎం జన్ మన్ గృహాల బిల్లుల మంజూరు చేయాలని కోరారు. పాడేరు మండలం పాడేరు పంచాయతీ గుడివాడ గ్రామం జి. నాగభూషణం మానసిక వికలాంగుల పెన్షన్ మంజూరు కొరకు విన్నవించారు.. పెదబయలు మండలం గంపరాయి పంచాయతీ సుంద్రు పుట్టు గ్రామం బి. చిట్టి బాబు, ఎ.రామయ్య, వి.హరీష్ బాబు గ్రామంలో త్రాగునీటి సమస్య గురించి దరఖాస్తు సమర్పించారు.. హుకుంపేట మండలం చీకు మద్దుల పంచాయతీ గుమ్మడి గుంట గ్రామం జి. రత్నకుమారి గృహం మంజూరు కొరకు విన్నవించారు.. ముంచింగిపుట్టు మండలం బరడ పంచాయతీ పిలగండ్వ గ్రామం ఎస్. పార్వతి సర్పంచ్, బ్రిడ్జి నిర్మాణం కొరకు దరఖాస్తు సమర్పించారు.. జి.మాడుగుల మండలం కోరాపల్లి పంచాయతీ లోకిటుముల్ల గ్రామం జి. సత్తిబాబు గ్రామంలో బి.టి రోడ్డు నిర్మాణం కొరకు విన్నవించారు.. డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ గొడసారు గ్రామం టి. నాగేశ్వరరావు, బి మల్లేశ్వరరావు, కె. దామోదర్ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం కొరకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి కృష్ణమూర్తి నాయక్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్.వి. రమణా రావు, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా ప్రణాళిక అధికారి పి. ప్రసాద్ పలువురు తాహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## తరతరాలకు స్ఫూర్తి వందేమాతరం..!

**- మండలంలో పలుచోట్ల 150 వసంతాల పూర్తి వేడుకలు**

**కొయ్యూరు, నవంబర్ 7, ప్రభాతవార్త**



వందేమాతరం గీతం ప్రతి భారతీయుడు హృదయాలలో ఎప్పుడూ స్థిర స్థాయిగా నిలిచి ఉంటుందని ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు అభిప్రాయంవ ద్దారం. మండలంలో పలుచోట్ల శుక్రవారం వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో సిబ్బంది తో కలిసి ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ దేశభక్తిని, ఐక్యతను, ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, భారత స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతర గీతం స్ఫూర్తి నింపిందని అన్నారు. అలాగే మర్రిపాలెం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలోను, బిజెపి నేత అరిమెల రాజు ముఖ్యఅతిథిగా రత్నంపేట ఎంపిపి పాఠశాలలోను, అలాగే హెచ్ఎం దర్శి సత్యనారాయణ నేతృత్వం లో కొమ్మిక గి. సం. బాలికల ఆశ్రమ పాఠశాలలోనూ, అలాగే మండలంలోని పలు ప్రభుత్వ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోను ఈ వేడుకలను వేర్వేరుగా నిర్వహించారు.

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి విలువిద్య క్రీడా పోటీలు ప్రారంభం

**- హాజరైన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,సహాయ కలెక్టర్ సాహిత్**

**పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త**



69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి విలువిద్య క్రీడా పోటీలు అండర్ 14 ,17 మరియు 19 సంవత్సరాల, బాల బాలికలకు అల్లూరి సీతారామరాజు జిల్లా వేదికగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని కలెక్టర్,అసిస్టెంట్ కలెక్టర్ స్వీకరించారు. అలాగే విలువిద్య పోటీలను కలెక్టర్ దినేష్ కుమార్,సహాయ కలెక్టర్ సాహిత్ ప్రారంభించారు. ఈ పోటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,ఎంపిపి సొనారి రత్నకుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి పి బ్రహ్మాజీరావు, స్టేట్ అబ్జర్వర్ రమణ నారాయణరావు, డిఎస్డిఓ జగన్మోహన్రావు, ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఛైర్మన్ చెరుకూరు సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ రమణ, టెక్నికల్ ఛైర్మన్ శ్రావణ్ కుమార్, ట్రెజరరీ కృష్ణకుమారి, పాల్గొన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రంలో ఉన్న మొత్తం 13 ఉమ్మడి జిల్లాల ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు, అనంతపురం54, చిత్తూర్32 తూర్పుగోదావరి70 పశ్చిమగోదావరి57 కృష్ణా 28, నెల్లూరు 43, కడప 61 కర్నూలు 70, విజయనగరం 67 శ్రీకాకుళం 53, విశాఖపట్నం 16, ప్రకాశం 21మరియు కోచ్ మరియు మేనేజర్లు 26, ఆఫీసియల్స్ 40 మొత్తం ప్లేయర్స్,571 కోచ్ మరియు మేనేజర్లు,26 లోకల్ ఆఫీసియల్స్,40 మొత్తం=637మంది పాల్గొనడం జరిగిందని, విలువిద్య పోటీలు 9వ తేదీతో ముగియ నున్నాయని ఎస్ జి ఎఫ్ సెక్రటరీలు పాంగి సూరిబాబు,భవాని తెలియజేశారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**చింతూరు, నవంబర్ 7, ప్రభాతవార్త**



చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.202526 విద్యా సంవత్సరంలో వివిధ డిగ్రీ కోర్సుల్లో చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. అతిథులు,అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చింతూరు ఎఎస్పీ బి.హేమంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాకారం కోసం కృషి చేయాలన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జె.కే.సి ట్రస్ట్ ఛైర్మన్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు,అధ్యాపకులు సూచనలు సలహాలను పాటిస్తూ ఉన్నత శిఖరాలను చేరాలన్నారు. కళాశాల అభివృద్ధికి తమ ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని, అధ్యాపకులు,విద్యార్థులు ఎప్పుడు ఏమీ అవసరమైన సంప్రదించవచ్చునన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు, అధ్యాపకులను గౌరవిస్తూ,ఆకర్షణలకు లోనుకాకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో ప్రవేశించిన విద్యార్థులకు ఆదర్శంగా మెలగాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఎం.శేఖర్ మాట్లాడుతూ ఆధునిక అవసరాలకు తగినట్లు ఏ.ఐ లాంటి కోర్సులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అందిస్తుందన్నారు. అతిథులను ఘనంగా సత్కరించారు. కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ జి.హారతి వందన సమర్పణ చేసారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు కె.శైలజ,జి. సాయికుమార్, డాక్టర్ కె.శకుంతల,డాక్టర్ వై. పద్మ, ఆర్.మోనిక, ఎన్.ఆనంద్, బి.శ్రీనివాసరావు, కేఎల్.ప్రసన్నకుమారి, కె.కీర్తి, ఆర్.రేణుక, బి.సంఘం నాయుడు, కన్నయ్య పాల్గొన్నారు.



## కూటమి సర్కార్ ప్రజలకు తీరని ద్రోహం చేస్తుంది

*- ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ తీరుపై కోటి సంతకాలు విశేష స్పందన*

*- పాడేరు ఎమ్మెల్యే, వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు*

**పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త**



గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి ఎంతో మహోన్నత ఆశయంతో నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమి సర్కార్ ప్రైవేటుపరం చేసి ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. శుక్రవారం పాడేరు జిల్లా కేంద్రంలో మండల నాయకులు ఏర్పాటు చేసిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు,ఎంపీ ..డా"గుమ్మ తనూజ రాణి,అరకు మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మరియు నాయకులు పాల్గొని సంతకాలు సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు విధ్య, వైద్యం దగ్గర్లో 24 గంటలు అందుబాటులో ఉండాలని అత్యవసర సేవలు అందుబాటులో ఉండి ప్రాణాలు కాపాడాలని ఒక మంచి ఆలోచనతో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేస్తే ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రజల పట్ల కక్ష చూపిస్తూ జగన్మోహన్ రెడ్డికి ఎక్కడ మంచి పేరు వస్తుందని భయంతో ఈ రకంగా వ్యవహరిస్తున్నారని అయన అన్నారు, చేతనైతే రాష్ట్రానికి మంచి అభివృద్ధి, సంక్షేమం చెయ్యండి తప్ప ఇలాంటి దౌర్భాగ్యం రాజకీయాలు చేయొద్దని మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొర,రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు,జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, మాజీ పీఏసిఎస్ ఛైర్మన్ లకే రామసత్యవతి, మండల మహిళా నాయకురాలు కోడా సుశీల,లకే రత్నబాయి,సర్పంచులు గొల్లోరి నీలకంఠం, సోమెలి లక్ష్మణ రావు, వనుగు బసవన్న దొర, ఎంపీటీసీ దూసురు సన్యాసి రావు,మండల యువజన విభాగం అధ్యక్షుడు గల్లెలి లింగమూర్తి, నాయకులు ముధిలి సత్యనారాయణ, మోద బాబూరావు, ముదిలి సుదర్శన్, మాజీ సర్పంచ్ లు పాంగి నాగరాజు, మినుముల కన్నపాత్రుడు, సీనియర్ నాయకులు డి.పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతర గీతానికి 150 ఏళ్లు

**హుకుంపేట, నవంబరు 7,ప్రభాతవార్త**



మండల కేంద్రంలో వందేమాతరం గీతానికి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా విద్యార్థులు భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల నుండి ప్రారంభమైన ర్యాలీ కార్యక్రమం నాలుగు రోడ్ల కూడలి వరకు నిర్వహించి మానవహారాన్ని ఏర్పాడి వందేమాతరం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎస్ చెల్లయ్య మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో అత్యంత కీలకమైన మరియు భావో ద్వేగా ప్రాధాన్యత కలిగిన జాతీయ గీతం బెంగాల్ ఉద్యమంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ



గీతాన్ని బంకిం చంద్ర చటర్జీ 1875లో రచించాగా1950జనవరి24న భారత రాజ్యాంగ సభ వందేమాతర గీతాన్ని భారత జాతీయ గీతంగా స్వీకరించారని తెలిపారు. ఈ జాతీయ గీతానికి2025 నవంబర్7న 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ,మరియు ఎస్సై సూర్యనారాయణ. సర్పంచ్ వెంకట పూర్ణిమ. వైసిపి మండల అధ్యక్షులు పాంగి అనిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ కార్మికులు డిమాండ్లు పరిష్కరించాలి

*జీకే వీధి మండలం ఆర్.వి నాగర్ డీవిజన్ ఆఫీస్ ముందు నిరసన తెలుపుతున్న కార్మికులు*

**గూడెం కొత్తవీధి నవంబర్ 7, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం ఆర్మీ నగర్ కాఫీ డివిజన్ ఆఫీస్ నందు నిరసన చేపట్టిన కాఫీ కార్మికులు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న కాఫీ కార్మిక సంఘం జిల్లా మాజీ కార్యదర్శి అంపురంగి బుజ్జి బాబు మాటాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయటంలో యాజమాన్యం తీవ్రమైన నిర్లక్ష్యనికి గురి చేస్తుందనీ అన్నారు. సంస్థ నే నమ్ముకుని జీవిస్తున్న కాఫీ కార్మికులు తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నరాని, యాజమాన్యం కార్మిక నాయకులతో, కార్మికులతో చర్చలు జరిపి వారి నాయమైన డిమాండ్స్ తీర్చాలని కోరారు. కార్మికులు కోరిన డిమాండ్లు ఏమనగా 26 రోజుల పని దినాలు కల్పించాలనీ,కాఫీ పండ్లకు కేజీ కీ 10రుపాయిలు ఇవ్వాలని, అలాగే ప్లాంటేషన్ వర్కర్స్ కీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అలాగే పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాఫీ వర్కర్స్ జీల్లా ఉపాధ్యక్షులు కె.రాజు, మరియు ప్లాంటేషన్ వర్కర్స్ రాజారావు,రామ్నద్, బాలక్రీష్ణ, ఎంపీసీలు మోహన్,జేడ్జీ పాడల్,బుజ్జి బాబు,సత్తిబాబు, గనేష్, రామకృష్ణ మరియు వివిధ ఎస్టేట్ కార్మికులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/7/2025 11:48 PM Page 1






## ఎక్సైజ్ శాఖ మంత్రిని కలిసిన మద్యం దుకాణాల యాజమానులు

**నర్సీపట్నం,నవంబర్ 07,ప్రభాతవార్త**



జిల్లాలో ఉన్న మద్యం దుకాణాలు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని అనకాపల్లి జిల్లా మద్యం దుకాణాల యాజమానుల సంఘం నాయకులు శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను అమరావతిలో కలిశారు. అనంతరం సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత ఉన్న పరిస్థితుల్లో మద్యం దుకాణాలు నడపటం చాలా భారంగా ఉందని చెప్పారు. ఖర్చులు విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వం ఇస్తానన్న పర్సంటేజ్ సరిపోవటం లేదని, ఎమ్మార్పీ మీద 20 శాతం మార్జిన్ ఇవ్వాలని కోరగా దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మద్యం దుకాణాల సంఘం కార్యదర్శి కమల్ కొయిలాడ, ఉపాధ్యక్షులు రవివర్మ, సభ్యులు కొండబాబు, విజయ్ పాల్గొన్నారు.

## పొగ తాగడం క్యాన్సర్‌కు కారణం
## స్క్రీనింగ్ తోనే నిర్ధారణ... డాక్టర్ శ్యామ్ కుమార్

**గొలుగొండ నవంబర్ 7, ప్రభాతవార్త**



క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని డాక్టర్ శ్యాం కుమార్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు స్క్రీనింగ్ టెస్ట్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వమే ప్రతి స్క్రీనింగ్ టెస్ట్ ఉచితంగా చేస్తుందని అది కూడా ఇంటి వద్దనే నిర్వహిస్తారు అన్నారు. క్యాన్సర్ ను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. పొగాకు క్యాన్సర్ కు కారణమని పొగాకు వినియోగించుకోవడం ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. అవగాహన ర్యాలీలో క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం, సమయానికి స్క్రీనింగ్ చేయించుకోండి క్యాన్సర్ ను జయించండి, స్క్రీనింగ్ చేయించుకుని ఆరోగ్యం జీవించండి, క్యాన్సర్ పై ఆందోళన వద్దు అవగాహనతోటే ముందుకు సాగాలి. నివారణకు లేదు మంత్రం స్క్రీనింగ్ మనకు రక్షణ తంత్రం, చిన్న పరీక్ష పెద్ద రక్షణ, సంవత్సరం ఇంకొకసారి పరీక్ష ఆరోగ్యానికి రక్ష, భయపడితే భవిష్యత్తు అంధకారం, పరీక్షించుకుంటే జీవితం ఆనందమయం సమయానికి పరీక్ష ఆరోగ్యానికి రక్ష నినాదాలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ కీర్తి,సూపర్వైజర్ ఫకీర్ నాయుడు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఏ ఎల్ పురం హైస్కూల్లో ల్యాబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**గొలుగొండ నవంబర్ 7, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి శ్రీ పథకంగా ఏ ఎల్ పురం హైస్కూల్ కు మంజూరైన ల్యాబ్ నిర్మాణ పనులకు సర్పంచ్ లోచల సుజాత శంకుస్థాపన చేశారు. హై స్కూల్ కు పీఎం శ్రీ పథకం ద్వారా 23 లక్షల పదివేల రూపాయలతో ఈ నిర్మాణ పనులు జరుగుతాయని అన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల అందుబాటులోకి వస్తుందని ఆమె అన్నారు. పాఠశాలలో అన్ని మౌలిక వసతులు విజ్ఞాన వస్తువులు సంపూర్ణంగా ఉంటే విద్యార్థులు మరింత మరికొన్ని పాఠ పోషిస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా విధానంలో తాము చదివే పాఠశాలలో అన్ని విధాల సౌకర్యాలు ఉండాలని విద్యార్థులు కోరుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ లగుడు వెంకట రాజుల నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులతో పాఠశాలకు మరో అదనపు విజ్ఞాన కేంద్రం అందుబాటులోకి రానుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్, ఎంపీటీసీ రుత్తుల రామకృష్ణ స్థానిక నాయకులు చింతల స్వామి నాయుడు, కర్రీ ప్రకాష్ రావు, ఉపాధ్యాయులు లోతుల రమేష్,దేవుడు రాజేశ్వరమ్మ, మాధవి తోపాటు తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చోద్యంలో కోటి సంతకాల సేకరణ

**గొలుగొండ నవంబర్ 7, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు యత్నిస్తున్న సమయంలో వైసీపీ వాటిని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణతో గవర్నర్ కు నివేదించేందుకు పూనుకుందని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా చోద్యంలో నిర్వహించిన సంతకాల సేకరణలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటు పరానికి తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ విధానాన్ని విరమించుకోవాలని ప్రభుత్వం నిధులతోనే మెడికల్ కాలేజీలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, వైసిపి జిల్లా ఎస్సీ విభాగ మహిళ అధ్యక్షురాలు లోచల సుజాత, మండల పార్టీ అధ్యక్షులు కొరుప్రోలు ఫణి శాంతారామ్, లింగంపేట ఎంపీటీసీ నాని, పరవాడ కపిలేశ్వర రావు, స్థానిక వైసీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

**గొలుగొండ నవంబర్ 7, ప్రభాతవార్త**



ముంద తుఫాన్ లో నిరాశ్రయులైన బాధితులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను గొలుగొండ నాగాపురంలో నాయకులు బాధితులకు అందజేశారు. తుఫాన్లో నిరశ్రయులుగా గుర్తించిన కుటుంబాలకు ప్రభుత్వం 25 కేజీల బియ్యం తో పాటు పంచదార, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, కందిపప్పు, నూనె ఒక్కొక్క కేజీ చొప్పున లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం ఈ విపత్తునైనా ఎదుర్కొని ప్రజలకు ఇబ్బంది లేకుండా వసతి సౌకర్యాలు కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. తుఫాన్ సమయంలో పని బాట్లు లేక ఇబ్బందులకు గురయ్యే కుటుంబాలను గుర్తించి వారికి అండగా నిలిచిందని ఈ సందర్భంగా బాధితుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, కోలగాన రామారావు, పిఎసిఎస్ డైరెక్టర్ రేగుబళ్ళ సాంబశివ, కూటమి నాయకులు బీసీ సెల్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు గండేపల్లి రాము, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతిన లావరాజు, జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోయిన చిరంజీవి, స్థానిక కోట డీలర్ సూర్యప్రభ, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గృహ నిర్బంధంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర నాయకులు "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ ను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. తుఫాన్ సహాయ చర్యల్లో అక్కడ పనిచేస్తున్న గ్రామ కార్యదర్శి తో పాటు సచివాలయ సిబ్బందిపై అనుచితంగా వ్యవహరించిన తీరుపై ఇరువురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయడానికి సిద్ధమవుతున్న సందర్భంగా ముందస్తుగా రామకృష్ణ ను శుక్రవారం రాత్రి నుంచి గృహ నిర్బంధంలో ఉంచినట్లు తెలిసింది.

# నిరంతర స్ఫూర్తి మంత్రం వందేమాతరం..

- మున్సిపల్ కార్యాలయంలో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వందేమాతరం గీతం కార్యక్రమం...
- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి.







**ఎలమంచిలి, నవంబర్ 7, ప్రభాతవార్త**

పట్టణములోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ఆవరణలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరు వందేమాతర గీతాన్ని ఆలపించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లారమాకుమారి పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరిలోనూ నిరంతరం స్ఫూర్తి మంత్రంగా వందేమాతర గీతం అనే గర్జన ఒక స్ఫూర్తివంతమైన రణ నినాదం అని, అది నాటినుండి నేటి పరిస్థితుల వరకు నిరంతరం ఉత్తేజాన్ని అందిస్తూ భవిష్యత్తు భారత సమ గ్రామీణ అభివృద్ధి పథకానికి అవసరమైన ప్రేరణదారికమైన మంత్రం 150 ఏళ్ల క్రితం బంకిం చంద్ర చటర్జీ భారతదేశ ఔన్నత్యాన్ని, సామాజిక చైతన్యాన్ని, ఆధ్యాత్మిక వారసత్వాన్ని, భౌగోళిక వైవిధ్యాన్ని వివరిస్తూ భారతమాత శక్తి, సామర్థ్యాలన్నీ వివరిస్తూ ఈ ప్రేరణతో దేశ స్వతంత్రం కోసం ప్రతి ఒక్కరు శక్తిమంతా కూడా తీసుకుని ఎదురు తిరగాల్సిన బాధ్యతను గుర్తుచేస్తూ అద్భుతమైన పదజాలంతో వందేమాతర గీతాన్ని రాశారని అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వరహాలు వందేమాతర గీతాన్ని రెవెన్యూ ఉద్యోగస్తులు పాడారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేట ప్రధానోపాధ్యాయులు వైవి రమణ అధ్యక్షతన గేయాన్ని అందరూ ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, ఏఈలు గణపతి సుబ్బారావు, నానాజీ, సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఎస్.రమేష్ వర్ధంతి

**నర్సీపట్నం,నవంబర్ 7,ప్రభాతవార్త**



ధన్యజీవి కామ్రేడ్ ఎస్.రమేష్ అని సీఐటీయూ రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు ఎ.అజశర్మ అన్నారు. ఎస్.రమేష్ వర్ధంతిని శుక్రవారం నర్సీపట్నంలో నిర్వహించారు. ఈ సందర్భంటగా రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అజశర్మ మాట్లాడుతూ కామ్రేడ్ రమేష్ చిన్నతనంలో బాలకళాకారుడుగా, అనంతరం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా, సీఐటీయూ నేతగా చివరి వరకు పని చేశారని చెప్పారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షకులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. మరో పక్క నిరుద్యోగం పెరిగి దేశం అత్యంత పేదరికంలోకి కూరుకుపోతుందని అన్నారు. మరో పక్క కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్ను అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా పది పని గంటలు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, సాపిరెడ్డి నారాయణమూర్తి, ఐద్వా నాయకులు ఎల్.గౌరి, కేవి. సూర్యప్రభ, ఈరెల్లి చిరంజీవి, కే.రామకృష్ణ, శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటా స్వదేశీ కార్యక్రమం

**నర్సీపట్నం,నవంబర్ 07,ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నర్సీపట్నం మున్సిపాలిటీ 1875 నవంబర్ 7న మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా పాఠశాలలు కళాశాలలో సామూహిక వందేమాతర గేయాన్ని విద్యార్థిని, విద్యార్థులు, యువతీ, యువకులతో ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంరెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతర గీతం స్వాతంత్ర సమరయోధులకు ఉత్సాహాన్నిస్తూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి ఈ గీతం ఎంతో తోడ్పడిందన్నారు. దీనిని రచించిన బంకించంద్ర ఛటర్జీకి ధన్యవాదాలు తెలిపారు. వందేమాతర గీతంలో ఉన్న అర్థాన్ని ఆయన యువతి యువకులకు వివరించి ప్రతిరోజు ప్రతి ఒక్కరూ కూడా తమ పాఠశాలలు, కళాశాలలో ఈ గీతాన్ని ఆలపించాలని తెలిపారు. తరువాత స్వదేశీ ఉద్యమంలో భాగంగా భారత ప్రభుత్వం తీసుకున్న విదేశీ వస్తువులు వద్దు స్వదేశీ వస్తువులు ముద్దు అనే కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో గల శారదానగర్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కిల్లాడ సత్యనారాయణ మాట్లాడుతూ స్వదేశీ వస్తువులు వాడడం వలన మన దేశం అగ్రదేశాలైన అమెరికా, రష్యా, చైనా తదితర దేశాలతో పాటు ఆర్థికంగా పోటీ పడవచ్చని, అంతేగాక స్వదేశీ వస్తువులు మనదేశంలోనే తయారు అవుతాయి కాబట్టి తద్వారా మన దేశంలో ఉన్న నిరుద్యోగాన్ని కూడా వెళ్లగొట్టొచ్చని, తద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు బాసటగా నిలుస్తుందని, కావున ప్రతి ఒక్కరూ కూడా స్వదేశీ వస్తువుల్ని వాడాలని విదేశీ వద్దు స్వదేశీ ముద్దు అని ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ రెండు కార్యక్రమాలు భారతీయ జనతా పార్టీ నర్సీపట్నం అర్బన్ కన్వీనర్ బోళెం అప్పన్నదొర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ నిద్ర శ్రీను, సీనియర్ నాయకులు బోలెం శివ, యువ మోర్చా నాయకులు గవిరెడ్డి త్రినాథ్, మాకవరపాలెం మండలం అధ్యక్షులు మర్రి నాయుడు, అరవింద రాజు, ఆంజనేయ మూర్తి, సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో సత్తాచాటిన ఉన్నత పాఠశాల విద్యార్థులు.!

### - రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా సబ్బ వరం కేంద్రంగా జిఎస్ లో జరిగిన జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్ పోటీల్లో మండ లంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రిటైల్ మార్కెటింగ్ విభాగం లో సుష్మ నాగవిజయ,రమ్య ,భవిత, దుర్గాప్రసాద్, శివ దత్త సత్తా చాటారు. తయారు చేసిన సూపర్ మార్కెట్ మోడల్ నమూనాకు జిల్లాస్థాయిలో మొదటి స్థానం దక్కించుకున్నారు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఈశ్వర్ లోహిత్, ఫణి కుమార్ తయారుచేసిన స్మార్ట్ హోం మోడల్‌కు ఆటోమోటివ్ విద్యార్థులు అభిషేక్, నాగకృష్ణ, చరణ్ తేజ తయారు చేసిన కార్ పెడల్ మెకానిజం మోడళ్ళు జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు.జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న రిటైల్ మార్కెటింగ్ మోడల్ అయిన సూపర్ మార్కెట్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందున పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల్ని ఒకేషనల్ ఉపాధ్యాయులైన మహేశ్వరి ,గంగాధర్,విజయ్ కృపలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు. వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులుఅందించారు. రాష్ట్రస్థాయిపోటీలు ఈనెల 14న జరగనున్నాయి.




## 55వ రోజు కొనసాగుతున్న మత్స్యకారుల నిరసన

**నక్కపల్లి, ప్రభాతవార్త**

బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసేంతవరకు పోరాడుతాం ప్రాణాలైనా అర్పిస్తాం కానీ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చెయ్యనివ్వం అంటూ నినదించిన మత్స్యకారులు బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేక ఉద్యమం లో భాగంగా శుక్రవారం నాటికి 55 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు సిపిఐ జిల్లా సభ్యులు బి. బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వాలు మత్స్యకారుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధానం సరైనది కాదని రాజయ్యపేట మత్స్యకారులు గత 55 రోజులుగా చేపల వేటలకు పోకుండా శాంతియుత ధర్నా నిర్వహిస్తున్నారని ఆకలి కడుపులతో ప్రాణాలైనా అర్పిస్తాం కానీ బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేక ఉద్యమం రద్దు చేసేంతవరకు కొనసాగుతుందన్నారు. ధర్నా శిబిరం వద్దనే వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు గోశల సోము, మాజీ ఎంపీటీసీ తాతీలు,స్వామి, కాశి, పైడితల్లమ్మ, నూకమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన గుమ్మల్లమ్మ పండుగ మహోత్సవములు..

### - అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు,..

**ఎలమంచిలి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**





నియోజకవర్గం రాంబిల్లి మండలం, కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఇంటి వెలవేల్పు అమ్మలు గుమ్మల్లమ్మ వారి పండుగ మహోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా ముగిసాయి. అమ్మవారిని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, సుందరపు సత్యనారాయణ, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ కుమార్, సుందరపు రవి కుటుంబ సభ్యులతో పాటు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యేలు కూటమి నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో పాటు సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపులను ఎంతో ఆకట్టుకున్నాయి. కొత్తూరు గ్రామంలో అమ్మవారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ ఊరేగింపులో కోలాట బృందాలు, తప్పెటగుళ్ళు, చిడతలు, భజన బృందాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు గెలుపొంది విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాందాసు, జనపరెడ్డి శ్రీను, కరణం రవికుమార్, బోద్ధపు శ్రీనివాసరావు, ఊట కూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఘనంగా హాకీ ఇండియా ఫెడరేషన్ శత వసంతాల వేడుకలు..

### - హాకీ క్రీడా అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుంది మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి..

**ఎలమంచిలి,నవంబర్ 7,ప్రభాతవార్త**



పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఇండియన్ హాకీ ఫెడరేషన్ సంఘం ఏర్పడి ఏడో తారీఖు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా స్థాయి హాకీ పోటీలను మునిసిపల్ చైర్ పర్సన్ ఎల్లా రమాకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లారా మా కుమారి మాట్లాడుతూ ఎలమంచిలి హాకీ క్రీడకు ఎంతో చరిత్ర ఉందని ఇక్కడ నుండి జాతీయ ఆ కీ పోటీల్లో ఎంతోమంది క్రీడాకారులు పాల్గొన్నారు, వారు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు కూడా నిర్వహిస్తున్నారని రానున్న రోజుల్లో ఎలమంచిలి హాకీ తేడా అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ తో మాట్లాడి ఎలమంచిలిలో హాకీ క్రీడ అభివృద్ధికి తగు ప్రణాళిక సిద్ధం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సీనియర్ హాకీ క్రీడాకారులు సత్యనారాయణ (84) సాలువతో సత్కరించి గౌరవించారు. సీనియర్ హాకీ క్రిరాకారుడు బోద్ధపు సత్యనారాయణ (ఇండియన్ ఆర్మీ) ఎలమంచిలి నుండి మొదట వ్యక్తిగా సబ్ జూనియర్ ఇండియన్ క్యాంపుకు ఎంపికైనందున శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన నాయకురాలు కర్రీ ఝాన్సీ క్రీడాకారులకు హాకీ క్రీడకు తన వంతు సహకారం గా హాకీ స్టిక్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ మోటూరు గోపీనాథ్, అనకాపల్లి జిల్లా సభ్యులు జీవీ రెడ్డి, మహేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటుతున్న అయ్యప్ప స్వామి పూజలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కోటవురట్ల మండల కేంద్రంలో నక్కపల్లి మండల పరిషత్ ఏవో దెందుకూరు సీతారామరాజు (గురు స్వామి) సారథ్యం లో అయ్యప్ప స్వామి పూజలు ప్రతిరోజు మాలధారంలో ఉన్న భక్తులను ఆకట్టుకునే విధంగా పూజలు నిర్వహిస్తున్నారు. కోటవురట్ల గ్రామంలో గురుస్వామిగా పిలవబడుతున్న దెందుకూరు సీతారామరాజు 1986 సంవత్సరం నుంచి కన్య స్వామిగా మాల ధారణ ధరించి ఈనాటికి 27 సంవత్సరాలుగా ఏ ఒక్క సంవత్సరం కూడా విడిచి పెట్టకుండా మాల ధారణ చేపట్టడం అయ్యప్ప స్వామికి ఇష్టమైన కన్యస్వాములను ప్రతి ఏడాది తీసుకువెళ్లడం జరుగుతూ వస్తుంది. ఈ ఏడాది కూడా 16 మంది కన్యస్వాములను శబరిమలకు తీసుకువెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న కొంతమందిని ఏర్పాటు చేసుకున్న పీఠంలో ప్రతిరోజు రకరకాల పూల అలంకరణతో పూజలు ప్రారంభం జరుగుతుందని, దీక్ష ముగిసిన తర్వాత ప్రత్యేకమైన బస్సులో దక్షిణాది రాష్ట్రాలను కలుపుకొని అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం జరుగుతుందని, 12 రోజులు పాటు ఈ యాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఈ 27 సంవత్సరాల్లో ఏనాడు కూడా ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని, చిన్నచిన్న ఇబ్బందులు ఎదురైనప్పటికీ స్వామి అనుగ్రహంతో ఏదో విధంగా ఆ టైముకు కొంతమందిని ఏర్పాటు చేసి మా యాత్రకు ఏనాడు ఆటకం కలగకుండా ముందుకు సాగడం జరుగుతూ వస్తుందని చెప్పారు. ప్రతిరోజు పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్న పీఠంలో నిర్వహించడం జరుగుతుందని, 27 సంవత్సరాలు అదే పీఠం వద్ద పూజలు కొనసాగుతూ వస్తున్నాయని, ఈ మాల ధారణ వల్ల ఎన్నో దైవకమైన అనుభవాలు పొందగలుగుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు.



## సంబరాల్లో క్రీడాభిమానులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



భారత దేశంలో హాకీ క్రీడకు 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా క్రీడాకారులు నక్కపల్లి పట్టణంలో శుక్రవారం క్రీడ మైదానం లో సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రం హై స్కూల్ ప్రాంగణం లో ఉన్న స్పోర్ట్స్ ఆధారటీ అనకాపల్లి జిల్లా అధికారి పి. శైలజ ఆధ్వర్యంలో హాకీ టర్ఫ్ క్రీడా మైదానంలో హెచ్ ఎం విజయ, కోచ్ రాంబాబు సమక్షంలో ముందుగా కేక్ కట్ చేసి క్రీడాకారులు కు స్వీట్ పంచారు. అనంతరం గ్రామం పుర వీదుల్లో జాతీయ జెండా చేతబట్టి భారత్ మాతాకీ జై అని నినాదాలు తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, హాకీ క్లబ్ కార్యదర్శి కొల్నాటి తాతాజీ,రామచంద్ర రావు రంజిత్, నానాజీ,పిడి నీరజ, ధనలక్ష్మి, తదితరులు క్రీడాకారులు కు శుభాకాంక్షలు తెలిపారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/7/2025 11:49 PM Page 1



# కార్తీక వన సమారాధన వారోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలి

- జిల్లాలో అటవీశాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, నవంబర్ 7, ప్రభాతవార్త**

కార్తీక వన సమారాధన వారోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. జిల్లాలో అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమంగా వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శుక్రవారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం, ప్రకృతిని కాపాడటం మరియు ప్రకృతి పాత్ర గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లా పరిధిలో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని, విద్యార్థులు, డ్వాక్రా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పెద్ద యెత్తున పాల్గొనాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించాలని, పెద్ద యెత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం. విద్యార్థులకు, డ్వాక్రా సంఘ సభ్యులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వన సమావేశాలు పండగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.



**జిల్లాస్థాయిలో జిల్లా అధికారుల పర్యవేక్షణలో..**

మండల, గ్రామ స్థాయిలో మండల అధికారుల పర్యవేక్షణలో ప్రకృతిని కాపాడటం, ప్రకృతిలో మమేకమవడం, మానవ జాతి మనుగడకు ప్రకృతి ఉపయోగం, దైనందిన జీవితంలో ప్రకృతి పాత్ర వంటి అంశాలను ఈ కార్యక్రమం ద్వారా తప్పక తెలియజేయాలన్నారుస్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రజలను ఈ కార్యక్రమములో భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమములో డిఆర్డిఏ పిడి వి. మురళి, డ్వామా పిడి వి. విద్య సాగర్, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె. బాల కర్ణ, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి బాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్.వి. రమణా రావు, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. ప్రసాద్, మూడు ఐటిడిఏ పరిధిలోని ఫారెస్ట్ అధికారులు, ఐటిడిఏ ఎపివో వేంకటేశ్వర్లు, ఎమ్ పిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## లోతేరు గ్రామంలో పోలీసులు అవగాహన సదస్సు

**అరకులోయ, నవంబర్ 7, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని లోతేరు పంచాయతీ కేంద్రంలో అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి నేతృత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు ఆధ్వర్యంలో గంజాయి, సారా వంటి వాటిపై గురువారం సాయంత్రం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సిఐ హిమగిరి మాట్లాడుతూ గంజాయి, సారా వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా, క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. గంజాయి పండించిన, రవాణా చేసిన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవగాహన పరిచారు. అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. కొత్త వారెవరైనా గ్రామంలో కలియ తిరిగితే వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు .

## రాజవొమ్మంగి శివాలయ రహదారికి లబ్బర్తి ఎంపిటిసి నిధులు

**రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమారామలింగేశ్వర స్వామి ఆలయానికి వాహనాలు ద్వారా వెళ్ళడానికి వేస్తున్న సీసీ రహదారి నిర్మాణానికి ఎంపిపి గోము వెంకటలక్ష్మి లబ్బర్తి ఎంపిటిసికి కేటాయించిన రూ 6 లక్షలు నిధులు తో బాటు రాజవొమ్మంగి పంచాయితీ నుండి రూ. 4 లక్షలుతో పనులు జరుగుతున్నట్లు లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం రోడ్డు నిర్మాణ కాంక్రీట్ పనుల ప్రారంబానికి ముందు పురోహితులు మిరియాల శ్రీనివాస్ ఎంపిటిసి పెద్దిరాజుతో శాస్త్రోక్తంగా పూజలను చేసి ప్రారంభించారు. దైవ కార్యక్రమానికి చేసెందుకు అయ్యే ఖర్చును తెలియజేయడం ప్రజాప్రతినిధిగా తనకర్తవ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, పెదిరెడ్ల సత్తిబాబు, ముప్పన మోహన్ కుమార్, నక్కా రాజు, మరిచిర్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో 300 మంది చేరిక

**రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త**



వై. రామవరం మండలంలో శుక్రవారం వై. రామవరం మండల జనసేన పార్టీ ఇన్ ఛార్జి పుష్పరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 300 మంది జనసేన పార్టీ లో చేరారు. వై. రామవరం, పాతకోట ప్రాంతాలకు చెందిన వీరందరికీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జి కుర్ల రాజశేఖర్ రెడ్డి పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. ప్రజా సమస్యలు ఉంటే మండల పార్టీ ఇన్ ఛార్జికు కాని, నా దృష్టికి తేవాలని రాజశేఖర్ రెడ్డి నూతనంగా చేరిన వారికి సూచించారు. గిరిజన ప్రాంతానికి ఉప ముఖ్యమంత్రి చేసిన రహదా రులు, విద్యుత్ సౌకర్యాలు, అనేక పనులను ప్రచారంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలని రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం జనసేన పార్టీ ఇన్ చార్జ్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, రాజవొమ్మంగి మండల ప్రెసిడెంట్ బొద్దిరెడ్డి త్రిమూర్తులు, యువజన అధ్యక్షుడు కొచ్చా లోకేష్, మారేడుమిల్లి దుర్గాప్రసాద్, వై రామవరం అధ్యక్షులు పుష్పరాజ్, అడ్డతీగల అధ్యక్షులు కుప్పల జయరాం పొడుగు సాయి, రంపచోడవరం అధ్యక్షులు శ్రీనివాస్, మారేడుమిల్లి యువజన అధ్యక్షులు సత్య పాల్గొన్నారు

## రింతాడలో జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

**గూడెం కొత్తవీధి నవంబర్ 7 ప్రభాతవార్త**



మండలంలో జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం లో భాగంగా, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జి.కే వీధి పి.హెచ్.సి పరిధిలో గల రింతాడ 1 ఉప కేంద్రం లో కేన్సర్ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పిస్తు, ప్రతి ఒక్కరూ కేన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ, వైద్య సిబ్బంది ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలనీ సూచించారు. పరీక్షలు చేసుకోవడం వలన కేన్సర్ యొక్క లక్షణాలు ముందుగానే తెలుసుకొని, జాగ్రత్త పడటానికి దోహద పడుతుందనీ ఏ దశలు ఉందో తెలుస్తోందనీ తెలిపారు. కేన్సర్ మూడు రకాలు గర్భాశయం కేన్సర్, నోటి కేన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయం కేన్సర్ కడుపులో ఎక్కువ నొప్పి రావటం, గర్భ సంచి నుంచి ఎక్కువగా రక్త స్రావం అవ్వటం దీని లక్షణమణి అలాగే నోటి కేన్సర్ నాలుక పై తెల్లని మచ్చలు, ఎర్రటి మచ్చలు, నోటిలో పండ్లు, నోటి నుండి రక్తం పడుతుందనీ. బ్రెస్ట్ క్యాన్సర్ రొమ్ము భాగంలో కనతలు, రొమ్ము భాగంలో చిన్నగా పెద్దగా మార్పులు రావటం వంటివి కేన్సర్ యొక్క లక్షణాలనీ తెలియజేశారు. ఈ వ్యాధిని 1,2 దశలలో గుర్తించ గలిగితే ట్రీట్మెంట్ చేసుకోవటానికి అవకాశం ఉంటుందని కనుక ప్రజలు అందరూ హెల్త్ సిబ్బంది మీ ఇంటికి వచ్చినప్పుడు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలనీ మరియు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఈ ఓ కె.పోతురాజు, ఎం.టి.ఎస్ శ్రావణి, ఎం.ఎల్.హెచ్.పి నిర్మల, హెల్త్ అసిస్టెంట్ ఎం.సత్యనారాయణ, ఏ.ఎన్.ఎం యోగిత, సచివాలయం ఏ.ఎన్.ఎం పద్మ, ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కార్మిక పోరాట యోధులు కామ్రేడ్ రమేష్ 9 వ వర్ధంతి

**అరకులోయ, నవంబర్ 7, ప్రభాతవార్త**



అరకులోయ గిరిజన సంఘం కార్యాలయం లో శుక్రవారం కార్మిక పోరాట యోధులు కామ్రేడ్ రమేష్ 9 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతం లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిశితంగా గమనించి, కార్మికుల హక్కులు,చట్టాలును పటిష్టంగా అమలు చేయాలని, తన జీవితాన్ని త్యాగం చేసి గిరిజన ప్రాంతంలో కార్మికులు సమస్యల పట్ల నిరంతరం పోరాటం నిర్వహించి కార్మికులకు అండగా నిలబడ్డారని చెప్పారు. గిరిజన ప్రాంతంలో సంత ల్లో మోసాలు పైన, రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధర కల్పించాలని, ఐటీడీఏ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఇలా అనేక పోరాటాలు చేసిన కామ్రేడ్ రమేష్ కి గిరిజన ప్రాంత కార్మికులంతా జోహార్లు అర్పిస్తున్నారన్నారు. ఆయన లేని లోటు కార్మికులకు కనిపిస్తుందని, కామ్రేడ్ రమేష్ చూపిన బాటలో కార్మికులంతా ఏకతాటిపై పోరాడి తమ హక్కులను సాధించుకుంటున్నారన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల కర్కసంగా వ్యవహరిస్తున్నాయని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా పని గంటలు పెంచి వత్తిడి పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాంగి రామన్న, కొర్రా మార్కండ్, జియో,పాంగి బాలకృష్ణ పాల్గొన్నారు.

## జడ్డంగి పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ కమాండెంట్ తనిఖీలు

**రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త**



జడ్డంగి పోలీస్ స్టేషన్ లో ఏ. పి. ఎస్. పి. క్యాంపు కార్యాలయాన్ని శుక్రవారం కాకినాడ ఎ. పి. ఎస్. పి అసిస్టెంట్ కమాండెంట్ డి. డి. గంగరాజు తనిఖీలను చేశారు. తుపాన్ తరువాత నివాస భవనాలు, ఇతర సమస్యలు ఉంటే తెలుపాలని ఎ. పి. ఎస్. పి పోలీసులను అడగటం జరిగింది. శాంతి భద్రతల విధుల్లోకి నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, పోలీసులు పిజికల్ పిట్ నెస్ ను పరిశీలించారు. ఎపిఎస్పీ అర్మర్స్ చేస్తున్న ఆయుధాల శుభ్రతను చూసారు. ఆర్ ఐ రవికుమార్, ఎ. ఎస్. ఐ లు మోహన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్డంగి పోలీస్ స్టేషన్ లో వందేమాతరం కార్యక్రమం



వందేమాతరం 150వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం జడ్డంగి పోలీస్ స్టేషన్ లో కార్యక్రమం జరిగింది. ఏ. పి. ఎస్. పి. మూడో బేటాలియేన్ ఆఫీస్ కమాండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసు గౌరవ వందనంతో గీతాలాపన చేశారు. అడిషినల్ ఎస్. ఐ విజయ్ కుమార్ సివిల్, ఏ.పి. ఎస్. పి పోలీసులు పాల్గొన్నారు.

## జర్రెల పి.హెచ్.సి డాక్టర్ మజీద్ సేవలు ఎనలేనివి..

**గూడెం కొత్తవీధి నవంబర్ 7 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం, జర్రెల పంచాయతీ పి.హెచ్.సి డాక్టర్ మజీద్ చేస్తున్న సేవలకు అనూహ్య స్పందన లభిస్తోంది. ఈ తరుణంలో వైద్య అధికారులు అయానకు సీలేరు ఆసుపత్రికి డిప్యూటీగా వైద్య సేవాలు అందించాలని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఆ సమాచారం తెలుసుకున్న పంచాయతీ కూటమి నాయకులు డాక్టర్ మజీద్ నీ జర్రెల ఆసుపత్రిలోనే వైద్య సేవాలు అందించాలంటూ శుక్రవారం పాడేరు ఐ.టీ.డీ.ఏ లో గ్రీవెన్స్ కార్యక్ర మంలో కూటమి నాయకులు ఆర్జీ వెయ్యటం జరిగింది. పలువురు మాట్లాడుతూ జర్రెల ఆసుపత్రిలో డాక్టర్ మజీద్ రాత్రి పగలు అని తేడా లేకుండా రోగులకు ఎనాలేని సేవాలు అందిస్తున్నారని, అయాన అందిస్తున్న సేవాల వలన ఆసుపత్రిలో ఒపిలు పెరిగయాని అన్నారు. జర్రెల పంచాయతీలో కొన్ని కీలోమీటర్ల దూరం కలిగిన గ్రామలకు రహదారి సౌకర్యం సరిగ్గా లేని సందర్భంలో కూడా గ్రామాలకు వెళ్లి మెరుగైన వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఎటువంటి రోగానికి అయిన చికిత్స చేసే ధైర్యం అతనిలో ఉందని కూటమి నాయకులు పెర్కోన్నారు. అలాంటి వైద్య అధికారి జర్రెల పంచాయితీ ఆసుపత్రిలో సేవాలు అందించటం అవసరమని పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్ళటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జర్రెల పంచాయితీ కటమి నాయకులు జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి, చిక్కుడు ఆశోక్,అడపా విష్ణుమూర్తి,రీమల బుజ్జిబాబు, అడపా సత్తిబాబు సాగిన అనిల్,ముర్ల సంతోష్, లువ్వబు మత్యరాజు, కరణం రామచంద్రరావు,పాసెల బాబురావు,మనుగురు చిన్నరావు,కొంతులంగి బోంజ్జిబాబు,మనుగురు చిరంజీవి, ఊలం నరేంద్ర, మనుగురు కాంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై బైఠాయించిన కాఫీ రైతులు..

**గూడెం కొత్తవీధి నవంబర్ 7 ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం, పెదవలస పంచాయతీ, కాఫీ రైతులు నష్టపరిహారాన్ని చెల్లించాలంటూ రోడ్డుపై బైఠాయించి ఎన్ హెచ్ 516 ఈ నిర్మాణం చేపడుతున్న వాహనాలను ఆపడం జరిగింది. రైతులకు ఏ.పీ.ఎఫ్.డి.సి అంచనా వేసిన నష్టపరిహారాన్ని చెల్లించాలని ఇప్పటికే పలుమార్లు జిల్లా కలెక్టర్ కు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కలిశామని, అధికారుల పర్మిషన్ తీసుకొని శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష కూడా చేయడం జరుగుతుందని, కానీ నేషనల్ హైవే అథారిటీ వారు కాఫీ రైతుల ఇబ్బందులను లెక్కచేయక అతి తక్కువ నష్టపరిహారాన్ని చెల్లించి హైవే నిర్మాణ పనులు చేపడుతున్నారని అందువలన వాహనాలు ఆపడం జరిగిందని వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కాఫీ తోటలు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని పెదవలస గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో లంబసింగి రమేష్ మరియు కాఫీ తోటలు కోల్పోతున్న మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి సమస్య పరిస్కారానికి ధర్నా..

- ఎంపిపితో కలిపి 11మందికి నోటీసులు
- ఇప్పటికే నోటీసులను అందుకొన్న 18 మంది

**రాజవొమ్మంగి, నవంబరు 07, ప్రభాత వార్త**





అల్లూరి.. కాకినాడ జిల్లాలను కలిపే అత్యవసర ఆర్. అండ్ బి. రహదారి గోతులుమయంగా మారడం పై 300 గ్రామాలకు ఉపయోగపడే రహదారి సమస్యను పరిష్కరించాలంటూ గత నెల 8 తేదీన గొంటువానిపాలెం గ్రామశివారున జరిగిన రాస్తారోకో, వంటా వార్పుపై అడ్డతీగల పోలీస్ స్టేషన్ లో బి. ఎన్. ఎస్ సెక్షన్ లు 126, 265, 292, 190 క్రింద కేసు కేసు నమోదు అయ్యింది శుక్రవారం రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్ లో అడ్డతీగల ఎస్. ఐ వినోద్ రాజవొమ్మంగి ఎంపిపి వెంకటలక్ష్మి, సర్పంచ్ లు చీడి శివ, కె. మురళీకృష్ణ, వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, ఆదివాసీ నేత తాము సూరిబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, రాజవొమ్మంగి పంచాయతీ వైస్సార్సీపీ ఇన్ ఛార్జి కనిగిరి దుర్గాప్రసాద్, వైస్సార్సీపీ మంతెన ముసలయ్య, సింగిరెడ్డి రవి, కనిగిరి వీరబాబు, మండల వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులు వజ్రపు అప్పారావులు నోటీసులను అందుకొన్నారు. ఈనెల 4 తేదీన ఇదే కేసులో జడ్డంగి పోలీస్ స్టేషన్ వద్ద చికిలింత సర్పంచ్ కె. సూరిబాబు తో బాటు 18 మందికి అడ్డతీగల పోలీసులు నోటీసులను ఇచ్చారు.

## స్కూటీ అదుపు తప్పి ప్రమాదం.. రంపచోడవరం తరలింపు

**రాజవొమ్మంగి, నవంబరు 07, ప్రభాత వార్త**



జడ్డంగి గ్రామ శివారున శుక్రవారం రాత్రి 7.30 సమయంలో జరిగిన స్కూటీ అదుపు తప్పి జరిగిన ప్రమాదంలో రాజమండ్రి హుకుం పేట కు చెందిన రెహమాన్ గాయాలు అయ్యాయి. జడ్డంగి పి. హెచ్. సి లో స్టాఫ్ నర్స్ సత్యవేణి, ఎ. ఎన్ యం కుమారి ప్రాధమిక చికిత్స చేశారు. చింతపల్లి నుండి రాజమండ్రి వెళుతుండగా జడ్డంగి వద్ద ఈ ప్రమాదం జరిగింది. రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి రెహమాన్ ను రిఫర్ చేశారు. ఇతని భార్య సతర్ బీబీ రాజమండ్రి హుకుంపేట ఈనాడు రిపోర్టర్ గా పని చేస్తున్నారు.

## బివికెలో దేశ జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు

**అరకులోయ నవంబర్ 7 ప్రభాతవార్త**



అరకులోయ విజ్ఞాన భారతి (ఈ ఏం) పాఠశాలలో శుక్రవారం భారతదేశం జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు కె వెంకటరావు ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ కాపుగంటి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశం జాతీయ గేయం వందేమాతరం దేశ ప్రజల భావోద్వేగా చైతన్యానికి, సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుంది అని చెప్పారు. ఈ పాట స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరు మాతృభూమిని సుజల, సుఫల, సుఖద గా ఉంచడానికి గట్టి సంకల్పం తీసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాడేరు లో డిస్టిక్ లెవెల్ స్కిల్ కాంపిటీషన్ పోటీలు

**పాడేరు, నవంబర్ 7, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఒకేషనల్ ఎడ్యుకేషన్ కి సంబంధించి డిస్టిక్ లెవెల్ స్కిల్ కాంపిటీషన్ పాడేరు తలారిసింగి స్కూల్ స్కూల్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ స్కిల్ కాంపిటీషన్ అల్లూరి జిల్లాలో ఉన్న పది ట్రేడ్ కి గాను 146 టీములు 300 మంది పిల్లలు, ఒకేషనల్ ట్రైనర్స్ ఈ కార్యక్రమానికి వివిధ రకాల ప్రాజెక్ట్ వర్కింగ్ మోడల్స్ ఎగ్జిబిట్స్ రకరకాలు ప్రదర్శించారు. ఒక్కొక్క ట్రేడ్ కి రెండు టీములు చొప్పున మొత్తం 300 మంది విద్యార్డులు పిల్లలు ఒక్కో ట్రేడ్ కి వచ్చారు అందులో ఈనెల 14వ తారీఖున స్టేట్ లెవెల్ జరగబోయే కాంపిటీషన్ కి ట్రేడ్ కి ఒక టీం చొప్పున మొత్తం 10 టీం లను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వి.ఏ స్వామి నాయుడు పాల్గొన్నారు. అనంతరం అన్ని స్టాల్స్ లను పరిశీలిస్తూ విద్యార్డులు తయారు చేసిన ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శన తర్వాత అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ చేతుల మీదుగా బహుమతి విద్యార్డులకు . మెమొంటో మరియు సర్టిఫికెట్ ప్రతి విద్యార్థికి అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఒకేషనల్ ఎడ్యుకేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి అసిస్టెంట్ కలెక్టర్ వివరించినారు ఏపీసి డాక్టర్ వి ఏ స్వామి నాయుడు విద్యార్థులను ఒకేషనల్ ఐడి క్రియేషన్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. జిసిడిఓ ఎం.కవిత ఆధ్వర్యంలో డిస్టిక్ లెవెల్ స్కిల్ కాంపిటీషన్ నిర్వహించారు.

## వందేమాతర గీతం

**పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వందేమాతర గీతము రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సుమారు వెయ్యి మంది విద్యార్థినీ విద్యార్థులు 50 మంది అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని సామూహిక ఉందేమాతర గీతాలాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎన్ రసూల్ మాట్లాడుతూ ఉందేమాతరం యొక్క విశిష్టతను మరియు యువతి యువకులు దేశభక్తిని కలిగి ఉండాలని సూచించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వి రమేష్ బాబు మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో వందేమాతర గీతము ప్రజల్లో రగిలించిన ఉద్యమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావుఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ, ఇద్దరికి తీవ్ర గాయాలు

**హుకుంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన హుకుంపేటలో శుక్రవారం స్థానిక పాత పోస్ట్ ఆఫీస్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు కు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరికి కుడి కాలు విరిగిపోయి చితికిపోయింది. ఈ సంఘటనవివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాంగి.డోంబు స్వగ్రామం నుంచి హుకుంపేట వైపు వస్తుండగా,అదే క్రమంలో, జి.తాడేపుట్టు గ్రామానికి చెందిన బోండా ధనుంజయ్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం తొ పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలోకి చేరుకోగానే, ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. అతి వేగం మరియు అజాగ్రత్త కారణంగా ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నారని సంఘటన చూసిన గ్రామస్తులు తెలిపారు. ప్రమాద తీవ్రతకు రెండు వాహనాలు నుజ్జునుజ్జు కాగా, ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై పడిపోయారు. ఈ ఘటనలో పాంగి.డోంబుకు కుడి కాలు విరిగిపోయింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఇరువురిని గమనించిన స్థానికులు, హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలియాల్సి ఉంది. తాగి వాహనం నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు వాపోయారు. ఈ దుర్ఘటనపై హుకుంపేట పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, వాహనదారుల నిర్లక్ష్యంపై దర్యాప్తు చేస్తున్నారు.

## 10న పాడేరులో అయ్యప్ప సన్నిధానం పూజ కార్యక్రమం

- శబరిమలై అయ్యప్ప స్వామి వారి దేవాలయ నమూనాతో భారీ మండపం ఏర్పాటు

**పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త**



కార్తీక మాసం మూడవ సోమవారం ఈనెల 10వ తేదీ సోమవారం లోక కల్యాణార్థం పాడేరు శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న అయ్యప్ప పీఠం ఈశ్వరరావు, వంతినిభ రాజుబాబు గురుస్వాముల అద్వర్యంలో పట్టణ గురుస్వాములు వెయ్యకుల సత్యనారాయణ, ఏడుకొండలు గురుస్వాములు మరియు పట్టణంలో ఉన్న అందరూ అయ్యప్ప స్వాముల సహాయ సహకారాలతో హరి హర సుతుడు శ్రీదర్మ శాస్త్ర శబరిమలై అయ్యప్ప స్వామి వారి మహా సన్నిధానం పూజ నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల అయ్యప్ప స్వాములు, శివ మాలాదారులు, భవాని మాలాదారులు, భక్తులు పాల్గొని స్వామివారి తీర్ద ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గురు స్వాములు ఈశ్వరరావు, వంతినిభ రాజుబాబు కోరారు.

## ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డైరెక్టర్ సన్మానం

**రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త**



ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా రాజవొమ్మంగికి చెందిన గొల్లపూడి పెద్దిరాజును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే రోజున పలువురు పెద్దిరాజును సన్మానించారు..పెద్దిరాజు ఇప్పటికే ఎంపీటీసీగా, రాజవొమ్మంగి టిడిపి మండల అధ్యక్షుడిగా ఉన్నారు. ఏపీఐఐసి డైరెక్టర్ గా గతంలోనే టిడిపి ప్రకటించగా శుక్రవారం ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. తనకు ఈ పదవి రావడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, మఠం విజయ్ భాస్కర్, సీనియర్ నాయకులు డి. శివరామచంద్రరాజు, పార్టీ శ్రేణులకు పెద్దిరాజు కృతజ్ఞతలను తెలిపారు

## జాతీయ గీతానికి అందరం కట్టుబడి ఉండాలి.. డి.ఎస్.పి రాఘవులు



చీపురుపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త

జాతీయ గేయం అయినా వందేమాతరం గీతానికి 150 ఏళ్లు గడిచినప్పటికీ ప్రతి భారతీయ పౌరుడు కట్టుబడి ఉండాలని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు అన్నారు. చీపురుపల్లి సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు సిఐతో పాటు పోలీసు సిబ్బందితో 150 ఏళ్ళ గడిచిన జాతీయ గీతాన్ని పురస్కరించుకొని స్థానిక మూడు రోడ్ల కూడలిలో కళాశాల విద్యార్థులు స్థానికులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ రాఘవులుతో పాటు సర్కిల్ పరిధిలోని ఇన్స్పెక్టర్ జి శంకర్రావు. చీపురుపల్లి సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటికి తప్పని తిప్పలు..

### అస్తవ్యస్తంగా నీటి సరఫరా.. పట్టించుకోని సంకిలి ప్రాజెక్ట్ అధికారులు.. పాలకులను దుమ్మెత్తి పోస్తున్న ప్రజలు..

చీపురుపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త



చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో రోజు తప్పించి రోజు నిత్యం సరఫరా జరుగుతున్న త్రాగునీటి సరఫరా కూటమి పాలకులు అధికారంలోకి వచ్చిన తర్వాత హస్తవ్యస్తంగా మారడంతో స్థానికులు పాలకుల పనితీరును దుయ్య బడుతున్నారు. ప్రత్యేకించి సుజల స్రవంతి పథకం కొరకు కోట్ల ఐదు రూపాయలు ఖర్చు చేసి అప్పటికి నీతి సరఫరా సక్రమంగా జరగకపోవడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో సుమారుగా 4055 వేల కొళాయి కనెక్షన్లు ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరుగుతుండేది. సంకిలి నుండి రావలసిన నీటి సరఫరాకి సంబంధించి సంకిలి ప్రాజెక్ట్ అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాల పైన కనీసం దృష్టి సారించకపోవడంతో స్థానికంగా త్రాగునీటి అవస్థలు ఎదుర్కొంటున్నారు. సంకిలి నుండి చీపురుపల్లికి రావలసిన త్రాగునీరు వారంలో కనీసం మూడు రోజులు పాటు మరమ్మత్తుల పేరుతో నిలుపుదల చేయడంతో స్థానికంగా నీటి సరఫరా నిలిచి పలువురు నీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. స్థానిక నీతి సరఫరా సిబ్బంది పంచాయతీ సిబ్బంది మండల పాలకులు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ సంకిలి ప్రాజెక్ట్ అధికారులకు చీమకుట్టినట్లయినా లేకపోవడం విశేషం. ఈ సమస్యకు సంబంధించి తోటపల్లి ప్రాజెక్ట్ డి బంగార్రాజుని వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు. జి ఇ యుగంధర్ ను యుగంధర్ ను వివరణ కోరగా సంకిలి నుండి రాజాం వరకు ఏర్పాటు చేసిన పాత పైపులైనులు మరమ్మత్తులు కారణంగా నీటి సరఫరాకు ఆటంకం జరుగుతుందన్నారు. ప్రస్తుతానికి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## కాసులు కురిపిస్తున్న కాలువ మట్టి.. చోద్యం చూస్తున్న అధికారులు..



చీపురుపల్లి నవంబర్ 7, ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలోని కనకమాలక్ష్మి ఆలయానికి సమీపంలో గల తోటపల్లి కాలువ మట్టి కొంతమంది వ్యాపారులకు కాసులు కురిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చోద్యం చేస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇళ్ల నిర్మాణమునకు, లోతట్టు ప్రాంతాల కప్పుటకు, అవసరమైన మట్టిని కొంతమంది మట్టి వ్యాపారులు లక్షల ఐదు రూపాయలు కాంట్రాక్టు కుదుర్చుకొని యదేచుగా తవ్వుతూ అమ్ముకుంటున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. తాజాగా చీపురుపల్లి పట్టణ శివార్లలోని ఈ ఏడాది బాణాసంచా అమ్మకాలు జరిపిన ప్రదేశం లోతట్టు కావడంతో సంబంధిత యజమాని లక్షల రూపాయలకు మట్టిని కప్పే కాంట్రాక్టును ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పారు సదరు వ్యక్తి కనకమాలక్ష్మి ఆలయసమీపంలో గల తోటపల్లి కాలువ మట్టి యదేచుగా తవ్వుతూ ఆ ప్రాంతాన్ని మట్టి దెబ్బలతో కూర్చుండడం పట్ల పలువురు అధికారుల పనితీరును దుయ్యబడుతున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన కాలు మట్టిని ప్రైవేటు వ్యక్తులు ఏవిధంగా అమ్ముకుంటున్నారు అంటూ పలువు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత తోటపల్లి లేదా రెవెన్యూ అధికారులు జరుగుతున్న అక్రమ తవ్వకాల పైన దృష్టి సారించి వారి పైన చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. వివరణ... ఈ సంఘటనకు సంబంధించి స్థానిక తాసిల్దార్ డి ధర్మరాజును వివరణ కోరగా అక్రమంగా తరలిస్తున్న మట్టిపైన దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

## వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి

గరుగుబిల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామంలో వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులతో పాటు వందేమాతర గేయాన్ని ఆలపించిన గరుగుబిల్లి మండల కన్వీనర్, మరడాన నారాయణస్వామి, ఉల్లి భద్ర నీటి సంఘం అధ్యక్షులు మరడాన వెంకట నాయుడు వైస్ సర్పంచ్ పేకేటి జగన్నాథం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మన డబ్బులు మన లెక్కలు యాప్‌తో డ్వాక్రా మహిళలకు బహుళ ప్రయోజనాలు



గరివిడి నవంబర్,7 ప్రభాతవార్త

డ్వాక్రా సంఘాలు సభ్యులకు మన డబ్బులు.. మన లెక్కలు యాప్‌తో బహుళ ప్రయోజనాలు సమకూరుతాయని వెలుగు ఏపిఎం వై.ధనలక్ష్మి పేర్కొన్నారు. డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు పొదుపు,అప్పులు,లెక్కలు కోసమే మన డబ్బులు.. మన లెక్కలు యాప్ రూపొందించారని,యాప్ వలన కలిగే ప్రయోజనాలు గ్రామాల్లో గల అన్ని గ్రూపు సభ్యులకు వివరించాలని ఆమె కోరారు. పది సంఘాల ల నుండి ఒక్కో సంఘ సభ్యురాలికి "ఈ నారి" కార్యక్రమం పేరిట శిక్షణా కార్యక్రమం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. శిక్షణ లో ఏ పి ఎమ్ ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో గల అన్ని సంఘాల సభ్యులకు మన డబ్బు..మన లెక్కలు యాప్ కోసం వివరించాలని సూచించారు. అలాగే యాప్ వలన కలిగే ప్రయోజనాలు వివరించాలని పేర్కొన్నారు. సమావేశంలో. సి సి లు, వి.ఓ ఏ లు పాల్గొన్నారు.

## ప్రతీ భారతీయునిలో దేశ భక్తి పొంపొందించే గీతం వందే మాతరం

గరివిడి నవంబర్,7 ప్రభాతవార్త



ప్రతీ భారతీయునిలో దేశ భక్తి పొంపొందించే గొప్ప గీతం వందేమాతరం అని,స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని చీపురుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కో-కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అభ్యాస్ పాఠశాలలో జరిగిన 150 ఏళ్ల వందే మాతర గీతం ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి దేశ భక్తి కలిగి ఉండాలన్నారు. దేశాన్ని ప్రగతి పదంలో నడిపించే చైతన్య గీతం వందేమాతరం మన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధీర్ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## వందేమాతరం గీతాలాపన పాల్గొన్న విప్ జగదీశ్వరి

కురుపాం, నవంబర్7ప్రభాతవార్త

కురుపాం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందేమాతరం గీతాలపన కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీశ్వరి పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాఠశాల విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాలపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతు వందేమాతరం గీతాలాపన దేశమాత ఆరాధనతో సమానమని, వందేమాతరం గీతంలోని శబ్దం ప్రజల్లో ఆత్మవిశ్వాసం, ప్రేరణను నింపుతుందన్నారు, భవిష్యత్తుకు భరోసాను కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ ఎంపీపీ రమణమూర్తి, ఎంపీడీవో ఉమామహేశ్వరి, ఎంఈఓసత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరరావు, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడు మద్యం సీసాలతో ఒకరి అరెస్ట్..

గజపతినగరం, నవంబర్ 7 (ప్రభాతవార్త)



స్థానిక ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో జరిపిన దాడిలో ఒక వ్యక్తిని ఏడు మద్యం సీసాలతో ఎక్సైజ్ సిబ్బంది శుక్రవారం పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. దత్తిరాజేరు మండలంలోనీ వివిధ గ్రామాల లో ఎక్సైజ్ సిబ్బంది ధాడులు నిర్వహించగా, దత్తి గ్రామంలో 7 మద్యం సీసాలతో పి.అప్పన్న అను వ్యక్తిపట్టుబడ్డాడు. ఈ మేరకు అప్పన్న పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఎస్.ఐలు పి.నరేంద్ర కుమార్, పి.శాంతి లక్ష్మి, హెచ్.సి.లు ఎం.డి.జె భాషా, పి.బి.ఎస్.వి.ఆర్.రాజు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



వేపాడ, నవంబర్ 7 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కోరారు. శుక్రవారం వేపాడ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు – పరిష్కారాల వ్యవస్థ(ప్రజా దర్బార్) కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. భూ సమస్యలు, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, హౌసింగ్, ఆర్ అండ్ బి రోడ్లు, హెల్త్, పెన్షన్స్, ఎన్ఆర్జిఎస్ నిధులు, వ్యవసాయ సంబంధిత 160 ఆర్జీలను ప్రజల నుంచి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకుని, పరిష్కారం జరిగే వరకు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ జె.రాముల మ్మ, ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకట రమణ, ఎంపీపీ డి సత్యవంతుడు, జడ్పిటిసి ఎస్ అప్పారావు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, ఏపీఎం సూర్యనారాయణ, జేఈ దేవి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా" వందేమాతరం గేయం 150"వ వేడుక..

గజపతినగరం, నవంబర్ 7 (ప్రభాతవార్త)

వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనముగా వందేమాతరం గేయం 150 వసంతాల పండగ జరుపుకున్నారు. ఉదయం 10 గంటల సమయంలో విద్యార్థులందరినీ అసెంబ్లీ చేసి వలయాకారంలో నిలబెట్టి వందేమాతరం గేయం సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా మధ్యలో 150 సంఖ్య ఆకృతిలో విద్యార్థులను కూర్చుని పెట్టడం మరింతగా ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థినీలకు వ్యాచరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభోత్సవ ఉపన్యాసాన్ని ప్రొజెక్టర్ ద్వారా లైవ్ ప్రోగ్రాం విద్యార్థులకు చూపించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలులో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లో వందేమాతరం గీతాలాపన

మెరకముడిదాం,నవంబర్ 7 (ప్రభాతవార్త)



వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను ప్రభుత్వ పాఠశాలలను గురువారం వందేమాతరం గీతాలాపన చేశారు. మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన చేశారు. మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ దేశభక్తిని జాతీయ భావాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు వందేమాతర గీతం దోహదపడిందని అన్నారు. అదేవిధంగా బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని విద్యార్థులు లైవ్ లో వీక్షించారు. లక్షలాదిమంది భారతీయులను స్వాతంత్రోద్యమం వైపు నడిపించేందుకు ఈ గీతాన్ని గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ సంగీతం సమకూర్చి 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా ఆలపించడం జరిగింది.

## అండర్ 19 రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు గర్భాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు

మెరకముడిదాం,నవంబర్ 7 (ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండర్ 19 రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొనేందుకు గర్భాం ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రౌతు జాహ్నవి, 10వ తరగతి చదువుతున్న మగవాపు చరణ్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ కుమారి తెలిపారు. డివిజన్ మరియు జిల్లాస్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## ఎం.ఆర్. పి.ఎస్. జిల్లా అధ్యక్షుడిగా "కిల్లాడ సురేంద్రబాబు"

మెరకముడిదాం,నవంబర్ 7 (ప్రభాతవార్త)



విజయనగరం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉత్తరావిల్లి గ్రామానికి చెందిన ఉన్నత విద్యావంతుడు కిల్లాడ సురేంద్రబాబు మాదిగను జిల్లా కార్యవర్గ సమావేశం లో ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు ప్రకటించారు. ఈ సందర్భంగా సురేంద్రబాబును ఎమ్మార్పీస్ నాయకులు అభినందించారు.

## సర్కార్ కళ్ళు తెరిపించేందుకే కోటి సంతకాలు : మాజీ డి.సీఎం



### ప్రజల సంతకాలు సేకరిస్తున్న పీడిక రాజన్నదొర

సాలూరు నవంబర్ 7 ప్రభాతవార్త

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో బాగంగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ప్రజల సంతకాలు సేకరించారు. గురువారం ఉదయం పట్టణ బోసుబొమ్మ సెంటర్‌లో ఈ కార్యక్రమంలో నిర్వ హించగా ప్రజానీకం స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేయడం హైలట్ గా చెప్పుకోవచ్చు. రాజన్నదొర మాట్లాడుతు భారతదేశం గత వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చి చరిత్ర సృష్టించారని ఏ రాష్ట్రంలో కూడా 5 ఏళ్లలో ఇన్ని మెడికల్ కళాశాలలో తీసుకురాలేదని క్లారటీ ఇచ్చారు. అలాగే ఇప్పుడు కూటమి సర్కార్ ప్రైవేట్ పరం చేయ డానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. అందుకే కోటి సంతకాల ప్రజాఉద్యమం పవర్ ఏమిటో బాబు ప్రభుత్వానికి చూపెట్టాలని కోరారు. అంతే కాకుండా ఈ నెల 11తేదీన నియోజకవర్గం వైసీపీ లీడర్లు కార్య కర్తలు,అభిమానులు,శ్రేయోభి లాషులతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా బారీర్యాలీ చేపడతామని ప్రజలు సహకరించాలని పిలుపు నిచ్చారు.వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, గిరిరఘు,గొర్లె రమణ,గొర్లె జగన్,పిరిడి రామకృష్ణ,మజ్జి అప్పారావ,కొల్లి రమణ,ఎంఎస్ఎన్ పాల్గొన్నారు.

## దేవస్థానం భూముల రైతులకు ఎరువులు ఇవ్వకుంటే ఎలా?

నెల్లిమర్ల, నవంబర్ 7, ప్రభాతవార్త



రామతీర్థం దేవస్థానం భూములకు ప్రభుత్వం ఎరువులు ఇవ్వకుంటే రైతులు ఎలా వ్యవసాయం చేస్తారని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు ప్రశ్నించారు. ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన నెల్లిమర్ల మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయశాఖపై చర్చజరుగున్న సందర్భంలో సురేష్ బాబు మాట్లాడారు. యూరియా ఎక్కువ వాడితే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని సాక్షాత్తు సిఎం చంద్రబాబు చెప్పడం తగదన్నారు. రైతులకు సరిపడు యూరియా ప్రభుత్వం అందించడంలో విఫలమైందని చెప్పారు. మొంథా తుఫాన్ వల్ల జరిగిన పంటనష్టం అంచనా వేసి, రైతులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. జెసితో మాట్లాడి దేవస్థానం భూములకు ఎరువులు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అర ఎకరం ఉన్నా, పది ఎకరాలు ఉన్నా ఒక యూరియా బస్తా ఇవ్వడం ఏమిటని పారసాం సర్పంచి గొలజాన నారాయణరావు ప్రశ్నించారు. గొర్లిపేటలో దేవస్థానం భూములకు ఈ క్రాప్ చేయాలని సర్పంచి పరిశినాయుడు కోరారు. విద్యాశాఖపై చర్చ జరుగుతున్న సందర్భంలో ఎల్ ఎన్ పేటలో అంగన్వాడీ కేంద్రాన్ని ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ప్రాథమిక పాఠశాలలోకి తరలించారని చంద్రంపేట సర్పంచి కర్రోతు వెంకటరమణ ప్రశ్నించారు. ఎంపీపీ సుధారాణి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా అంగన్వాడీ కేంద్రాన్ని ఎందుకు తరలించారని ఐసిడిఎస్ సూపరువైజర్ శారదని ప్రశ్నించారు. సతివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మాట్లాడుతూ సీజనల్ జ్వరాలకు తగిన వైద్య సేవలు అందించామని చెప్పారు. అలాగే యాంటీ స్నేక్ , యాంటీ రాబిస్ వ్యాక్షన్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సమావేశంలో ఎఎంసి చైర్ పర్సన్, గేదెల గాయిత్రి, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, డిప్యూటీ తహసిల్దార్ వివిఆర్ జగన్నాధ రావు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు సాఫ్ట్ వాల్ జిల్లా

బొబ్బిలి నవంబరు 7 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా సాఫ్ట్బాల్ పోటీలు జిల్లా జట్లు ఎంపిక చేసామని సాఫ్ట్బాల్ జిల్లా అధ్యక్షులు బేబీ నాయన ఎమ్మెల్యే తెలియజేశారు. పోటీలకు వారం రోజులు పాటు కోచింగ్ ఇచ్చి తెర్లాం నుంచి పంపిస్తామని వైస్ ప్రెసిడెంట్ సాయి రమేష్ ట్రెజరర్ ఎన్ వి నాయుడు పిడి సత్యనారాయణ తెలియజేశారు సీనియర్ మెన్ జట్లు పిడుగురాళ్లలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలకు బయలుదేరుతున్నారు.

## పారసాం ఉన్నత పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డిఈఓ రమణ

నెల్లిమర్ల, నవంబర్ 7, ప్రభాతవార్త



ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల కేంద్రాల పరిశీలనలో భాగంగా మండ లంలోని పారసాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని విజయనగరం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె.వెంకటరమణ, ఏ సి ఓ టి.సన్యాసి రాజు శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో గదులను, బెంచీలను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించ డానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పన జరగాలని, ఈ అంశంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి సారించాలని రమణ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాధరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వాట్సాప్ గవర్నెన్స్‌తో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి..

వేపాడ, నవంబర్ 7, ప్రభాతవార్త

వాట్సాప్ గవర్నెన్స్ తో సమస్యలు పరిష్కారానికి కార్యదర్శులు అంతా కృషి చేయాలని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం వేపాడ ఎంపీడీవో ఛాంబర్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ విధానంపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానవలన కలిగే ప్రయోజనాలపై వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానంపై ప్రత్యేక దృష్టి సారించినందున కార్యదర్శులు అంతా శక్తివంచన లేకుండా పనిచేసినప్పుడే ప్రజల నుండి మంచి గుర్తింపు వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 150 ఏళ్ళ వందేమాతర దినోత్సవం నిర్వహించిన రామభద్రపురం ఉన్నత పాఠశాల

రామభద్రపురం, నవంబర్ 7, ప్రభాతవార్త



రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో 250ఏళ్ళ వందేమాతర దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు అందరి చేత సామూహిక వందేమాతర పఠనం ఉదయం సరిగ్గా 10.00గం చేయించారు. ఈ సందర్భంలో వందేమాతర గీతం యొక్క చరిత్రను పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కె. దాలినాయుడు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం స్కౌట్స్ ఫ్లాగ్ డే కూడా ఈరోజే కావడం చేత డ్రిల్ టీచర్ శ్రీదేవి స్కౌట్స్ పతాక ఆవిష్కరణ, స్కౌట్స్ ప్రార్ధన గీతం జండా గీతాన్ని కూడా స్కౌట్స్ విద్యార్థుల చేత ప్రత్యేకంగా ఆలపింపజేసారు. విద్యార్థుల్లో దేశభక్తులు ఇబ్బందులు చేయడమే ప్రధాన లక్ష్యమని హెచ్ఎం గోపాల్ నాయుడు స్కౌట్ విద్యార్థుల ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## బంగారమ్మ ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి పూజలు

దత్తిరాజేరు అక్టోబరు 7 ప్రభాతవార్త



మండలంలోని గడసాం గ్రామంలో శ్రీ బంగారమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు అర్చకులు వేదమంత్రాలతో అభిషేకాలు చేశారు. ఆయన మాట్లాడుతూ గడసాం గ్రామములో బంగారమ్మ ఆలయం నిర్మించడం వల్ల గ్రామ ప్రజలకు మంచి జరుగుతుందన్నారు బంగారమ్మ తల్లి ఆశీస్సులు మనందరిపై ఉండాలని పూజ చేశారు ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ మజ్జి మహేష్ అప్పలనాయుడు వెంకటరమణ గణపతి శివ పాల్గొన్నారు.



## రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి..

నెల్లిమర్ల, నవంబర్ 7, ప్రభాతవార్త

నెల్లిమర్ల మండలం మొయిద నారాయణపట్నం గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి పి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. అదేవిదంగా రైతులు నవంబర్ 10వ తారీకు వరకూ ఈక్రాఫ్ నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున మండలంలో వున్న ప్రతివక్క రైతు తమ పంట వివరాలపై ఈ క్రాప్ నమోదు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా వరి పంటలో పురుగుమందులు ఎరువులు తక్కువ మోతాదులో వాడాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేవిధంగా రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వక్కృత పోటీలలో జరజాపుపేట విద్యార్థిని లాస్య ప్రథమం

నెల్లిమర్ల, నవంబర్ 7, ప్రభాతవార్త



మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా విజయనగరంలో గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలలో నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపుపేట ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. లాస్య ప్రథమ స్థానం సాధించింది. తెలుగు సాహిత్యంలో సంస్కరణాత్మక భావజాలానికి మార్గదర్శకుడైన మహాకవి గురజాడ అప్పారావు స్ఫూర్తితో ఈ పోటీలు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థిని లాస్య ప్రథమ బహుమతి సాధించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుని సుసర్ల కామేశ్వరి, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. రిటైర్డ్ మండల విద్యాశాఖాధికారి ఈపు విజయ్‌కుమార్, గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధులు విజేతను అభినందించారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం..గజపతినగరంలో ఆధ్యాత్మిక శోభ



గజపతినగరం, నవంబర్ 7 (ప్రభాతవార్త)

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో గురువారం రాత్రి చేపట్టిన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దంపతులు, కుటుంబ సభ్యులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనగా తాటిపాక కృష్ణ గురుస్వామి భక్తిశ్రద్ధలతో పూజలు చేయించారు. దీంతో గజపతి నగరంలో గురువారం రాత్రి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. నియోజకవర్గంలోని గల అయ్యప్ప స్వాములు, భవానీలు, శివ స్వాములు అధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ రామసుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, సమగ్ర శిక్ష ఏపీసి ఏ. రామారావు, ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, లోకం మాధవి, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, మాజీ మంత్రి పడాల అరుణ, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాన అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా అన్నారు.

## పాడిచెత్త ఎంతో లాభం - మున్సిపల్ ఖజానాకు రొక్కం

సాలూరు నవంబర్ 7 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ప్రతీరోజు పారిశుధ్య కార్మికులు సేకరించిన చెత్తలో గ్రేడ్ చేసిన పొడిచెత్త ద్వారా మున్సిపల్ ఖజానాకు లాభమని శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.అదులో భాగంగా టౌన్‌లో సేకరించిన వేస్ట్‌ను డంపింగ్ యార్డ్‌కి తరలించి గ్రేడ్ చేయడం జరుగుతుంది.అలాగే పొడిచెత్త ద్వారా సేకరించిన పేపర్ గ్లాసులు స్క్రాప్ షాపు(విజెడ్ఎం)లో విక్రయించగా 6 వేలు క్యాష్ వచ్చిందని దానిని ఆఫీస్ ఖజానాకి జమ చేసామన్నారు.ఇదిఇలా ఉంచితే మరి ఇన్నాళ్లు సేకరించిన పొడిచెత్త ద్వారా వచ్చిన క్యాష్ ఏమైందని ఖజానాకు చేరిందా మజాలకు వెళ్లిందా అని అది మాత్రం మిలియన్ డాలర్ ప్రశ్నగా టౌన్‌లో టాక్ నడుస్తుంది.

## భాషా ఆధారిత పరిశోధనలకు "సాయి గౌతమి" విద్యార్థులు




గజపతినగరం, నవంబర్ 7 (ప్రభాతవార్త)

మండలంలోని మధుపాడ గ్రామంలో గల సాయి గౌతమి హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు భాష ఆధారిత పరిశోధనలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎస్.ఎస్. నాయుడు శుక్రవారం తెలిపారు. వరంగల్ ఎన్ఐటి కి చెందిన అమృత ఆధ్వర్యంలో ఒక భాషా ఆధారిత పరిశోధన కార్యక్రమం తమ విద్యార్థులు విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు.ఈ పరిశోధన విద్యార్థులు భాషా నేర్చుకునే విధానాలను అధ్యయనం చేయడమే లక్ష్యం కాగా, ఇది విద్యా రంగానికి విలువైన సూచనలను అందిస్తుందన్నారు. ఈ పరిశోధనలకు సాయి గౌతమ్ స్కూల్ ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు కోలా మహేష్ సంపూర్ణ సహకారం అందించి, పరిశోధనను సమర్థవంతంగా ముందుకు నడిపించారన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనకు తమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆనందంగా ఉందని, మా విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి ప్రేరణగా నిలుస్తుందన్నారు.

## స్కూటీని ఢీకొన్న ఆర్టీసి బస్సు.. భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు

గరివిడి నవంబర్,7 ప్రభాతవార్త



మండలంలోని బొండపల్లికి సమీపం గదబవలస పంచాయతీ చిన ఐతంవలస ప్రాంతంలో స్కూటీని ఆర్టీసీ బస్ ఢీ కొన్న ప్రమాదంలో స్కూటీ పై వెళుతున్న దంపతుల్లో తెర్లాము మండలం పెరుమాళ్ గ్రామానికి చెందిన వరగంజి శ్రీలత (55)అనే మహిళ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. స్కూటీ ని నడుపుతున్న శ్రీలత భర్త సంఘం నాయుడుకి తీవ్ర గాయాలయ్యాయి. తమ స్వగ్రామం పెరుమాళ్ గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై చీపురుపల్లి మండలం పుర్రెయవలస లోగల మానసాదేవి అమ్మవారి గుడికి వెళుతున్న భార్యాభర్తలను చీపురుపల్లి నుండి గాతాడ మీదుగా మేరకముడిదాం వెళ్లే ఆర్టీసీ బస్ చిన ఐతంవలస మలుపు వద్ద ఢీ కొంది. బస్ ఢీ కొన్న వెంటనే స్కూటీ వెనుక కూర్చున్న శ్రీలత బస్సు చక్రాలు కింద పడి మృతి చెందారు. స్కూటీ నడుపుతున్న మృతురాలు భర్త సంఘం నాయుడుకి తీవ్ర గాయాలయ్యాయి. కాగా కేసుని గరివిడి ఎస్ ఐ బి.లోకేశ్వర రావు దర్యాప్తు చేస్తున్నారు.

## అమ్మవారి చెంతకు చేరక ముందే కబళించిన మృత్యువు

తెర్లము మండలం పెరుమాళ్ గ్రామానికి చెందిన శ్రీలత, సంఘం నాయుడు లు చీపురుపల్లి మండలం పుర్రెయవలస లోగల మానసాదేవి అమ్మవారి ని దర్శించుకునేందుకు స్కూటీ పై వెళుతున్న సందర్భంలో బస్ రూపంలో శ్రీలతను మృత్యువుకాటేసింది. అమ్మవారి చెంతకు చేరకు ముందే మృత్యు ఒడిలోకి ఆమె చేరడంతో ఆ కుటుంభంలో విషాదం చోటుచేసుకుంది. పెరుమాళ్‌లో విషాదచాయలు అలుముకున్నాయి. తన కళ్లెదుటే భార్య మృత్యువాత పడటంతో భర్త సంఘం నాయుడు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు అక్కడి వారిని కంట తడి పెట్టిస్తుంది.బస్ రూపంలో శ్రీలతను మృత్యువు కాటేయడంతో ఆ కుటుంభంలో రోదనలు మిన్నునంటాయి.

## బంగారమ్మ తల్లి గుడి ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొత్స పూజలు

దత్తిరాజేరు నవంబర్ 7 ప్రభాతవార్త



మండల పరిధిలో గల గడసాం గ్రామంలో నూతనంగా నిర్మించిన బంగారమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి వైయస్సార్ పార్టీ మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్యకు ఆలయంలో పురోహితులు పూజలు చేసి గోత్ర నామాలతో చదివి అభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారు ఆలయాలు నిర్మించడం సంతోషంగా ఉందన్నారు బంగారమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలందరూ పై ఉండాలని గ్రామ ప్రజలకు సిరిసంపదలు కలగాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారికి పూజలు చేశారు ఆయన వెంట ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు మాజీ జడ్పిటిసి మంత్ర అప్పలనాయుడు వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు గ్రామ పెద్దలు నేతటి వెంకటరమణ పూడి గణపతి అప్పలనాయుడు శివ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## విజేతలుగా తిరిగి రావాలి : డాక్టర్ సూర శ్రీనివాసరావు



**శ్రీకాకుళం, నవంబర్ 7 ప్రభాతవార్త:**

నవంబర్‌లో గుంటూరు సత్తెనపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని విజేతలుగా తిరిగి రావాలని సాఫ్ట్ బాల్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం క్రీడాకారులకు క్రీడా సామగ్రిని, దుస్తులను అందజేశారు. పట్టుదలతో కృషి చేసి పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర నలుమూలల తెలపాలని ఆయన తెలిపారు. స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలకు అవకాశాలు అధికంగా ఉన్నాయని, క్రీడాకారులు చిత్తశుద్ధితో కృషి చేసి పతకాలు సాధించాలని ఆయన చెప్పారు. రాష్ట్రాల్లో సాఫ్ట్ బాల్ క్రీడకు ఆదరణ అధికంగా ఉందని క్రీడాకారులు ఈ ఆట పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి తోడ్పడతాయని చెప్పారు. క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండాలని ప్రభుత్వాలు క్రీడలకు పెద్దపీట వేస్తున్నాయని సూర శ్రీనివాస రావు వివరించారు. జిల్లాలో కాసింఖాన్, కరణం మల్లేశ్వరి, నీలంశెట్టి లక్ష్మి వంటి ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, దేశ స్థాయిలో తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చారని చెప్పారు. అదే కోవలో నేటితరం క్రీడాకారులు కూడా రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పేర్కొన్నారు.

## అర్హులైన వారందరికి ఉచిత న్యాయ సహాయం : టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల

**టెక్కలి, నవంబర్ 7 ప్రభాతవార్త**



న్యాయం దృష్టిలో అందరూ సమానులే అని, న్యాయానికి గొప్ప, బీద అన్న తేడా లేదని అర్హులైన వారందరికి ఉచిత న్యాయ సహాయము అందించబడుతుందని సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ బి.నిర్మల తెలియజేసారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీకాకుళం వారి ఆదేశానుసారం శుక్రవారం టెక్కలి పట్టణంలోని గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థులతో ఆమె న్యాయ సేవల లభ్యత, ప్రాథమిక హక్కులు మరియు విధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ అందరికి సమాన అవకాశాలు కల్పించడానికి ముఖ్యంగా ఏ పౌరుడు ఆర్థిక కారణాలు మూలంగా న్యాయాన్ని పొందే అవకాశాలను కోల్పోకుండా ఉండడం కోసం ఉచిత న్యాయ సహాయం అందించాలని ప్రభుత్వం భావించి, 1976 వ సంవత్సరంలో భారత రాజ్యాంగానికి అధికరణ 39ఎ జతచేసి 'న్యాయసేవల అధికారికుల చట్టం 1987' రూపొందించారని ఆమె తెలియజేసారు. ఈ చట్టం ప్రకారం అర్హులైన వారందరికి ఉచిత న్యాయ సహాయము అందించబడుతుందని ఆమె తెలియజేసారు. సదరు వసతి గృహంలోని విద్యార్థులకు ప్రాథమిక హక్కులు, విధులు, ఆదేశ సూత్రాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పిల్లలకు అందజేశారు. ఈ సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, టెక్కలి కోర్టు ఏజీపీ డి.వి.వివేకానంద, న్యాయవాది ఎ.రాజేష్, సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారి ఎస్.సుదర్శనరావు మరియు టెక్కలి టౌన్ ఎస్.ఐ. కె.రాము తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట

**కంచిలి, నవంబర్ 7 ప్రభాతవార్త:**

ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్‌లో మా నాన్న కీర్తిశేషులు కొనపల లింగరాజు గణేష్ జ్ఞాపకార్థం సరస్వతి దేవి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ విగ్రహం తయారీకి తన సొంత నిధులు 30వేలు వినిగించినట్లు తెలిపారు. సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ బుడ్డెపు విశ్వనాథం, వైస్ సర్పంచ్ బుడ్డెపు ఆనంద్, కొనపుల తారకేశ్వరరావు, బొండాడ మోహన్‌రావు, రత్నాల దండాసి, బతకల ధర్మారావు, అద్దాల అశ్వినీ, బతకల ఉమాపతి, బొండాడ నూకయ్య, విశ్వనాథ్ గౌడ్, బుడ్డపు గోపాల్ పాల్గొన్నారు.

## మన ఆత్మ గర్వ గేయం 150 ఏళ్ల 'వందేమాతరం'



**సరుబుజ్జిలి, నవంబర్ 7 ప్రభాతవార్త**

నేటికీ వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం, ఆర్టీసీ బస్ స్టేషన్‌లో 'వందేమాతరం' గేయం 150 ఏళ్ల సంబరాలు జరుపుకున్నారు. వందేమాతరం గేయంను పలువురు అధికారులు, నాయకులు ఆలపించారు. వందేమాతర గేయాన్ని బెంగాలీ రచయిత బంకిం చంద్ర చటోపాధ్యాయ్ 07 నవంబర్ 1875వ సంవత్సరంలో సంస్కృతంలో రచించడం జరిగింది. ఈ 'వందేమాతరం' గేయాన్ని మొట్టమొదటిసారిగా 1882వ సంవత్సరంలో ఆనందమఠం నవలలో ప్రచురించడం జరిగింది. ఈ గేయాన్ని మొట్టమొదటిసారిగా 1896వ సంవత్సరంలో కలకత్తాలో జరిగిన ఐ.ఎన్.సి సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ వందేమాతరం గేయాన్ని పాడడం జరిగింది. వందేమాతరం గేయాన్ని భారత ప్రభుత్వం 1950 జనవరి 24వ తేదీన భారత రాజ్యాంగ పరిషత్ జాతీయ గేయంగా ఆమోదించింది. నేటికీ 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒక భారతీయ పౌరుడుగా చాలా గర్వంగా ఉంది. జై వందేమాతరం జైహింద్ జై భారత్. ఎంపీడీఓ పావని, మండల తెలుగు యువత అధ్యక్షుడు ధవళ సింహాచలం, సరుబుజ్జిలి పంచాయతీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బెజ్జిపల్లి రవి కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇళ్లకుల ప్రభాకర్, యండ దొరబాబు, జయరాం, పంచాయతీ సెక్రటరీ రాంబాబు, ఎన్.రమణబాబు, వీఆర్వో జీ.విశ్వనాథం, సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.



## డీజీపురంలో 'వందేమాతరం' గేయం ఉత్సవం

**సంతబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త**

వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు అనుగుణంగా శుక్రవారం మండలంలోని దండు గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వందేమాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ వందేమాతర గీతాన్ని బృందంగా ఆలపించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు అందరినీ ఆకట్టుకునే విధంగా వందేమాతరం 150 అనే ఆకృతిలో కూర్చుని వందేమాతరం గేయం పట్ల తమ మక్కువను తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న మాట్లాడుతూ వందేమాతరం అనగా తల్లికి ప్రణామం అని అర్థమని, ఈ గేయాన్ని బంకించంద్ర చటర్జీ 1875న రచించారని దీనిని 1950న జాతీయ గేయంగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, శారదాంబ, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, బి.శ్రీనివాస్, అన్నాజీ, మురళీధరరాజు, రాము, పి.శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మునాయుడు, కె.శ్రీనివాసరావు, లక్ష్మణమూర్తి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సి.ఆర్.పి గిరి పాల్గొన్నారు.

## వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తి

**సీతంపేట, నవంబర్ 07 ప్రభాతవార్త:**



వందేమాతరం గీతాలాపనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సీతంపేట తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ శ్రీకృష్ణ వందేమాతరం గీత రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందేమాతరం గీతం రాసి 150 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకరరావు వందేమాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రెసిడెన్షియల్ కళాశాలలో ఈ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ గణేష్, వీఆర్వో బాలు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపులలో పకడ్బందీగా సరుకులు పంపిణీ

**వీరఘట్టం, నవంబర్ 7 ప్రభాతవార్త:**

మండలంలోని 56 రేషన్ డిపోల ద్వారా తహశీల్దారు ఆదేశాల మేరకు ప్రతి నెల నిత్యవసర సరుకులను పక్కదారిన పడకుండా డీలర్ల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు సిఎస్‌డిటి జి.ప్రసాదరావు తెలిపారు. మండలంలో 19,585 రేషన్‌కార్డులు ఉన్నాయని ఆయన చెబుతూ వీరి కోసం ప్రతి నెల 300 మెట్రిక్ టన్నుల బియ్యం, పది మెట్రిక్ టన్నుల పంచదారను కార్డుదారులకు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నెల 15వ తేదీ నాటికి సరుకుల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. 65 సంవత్సరాలు దాటిన వయోవృద్ధుల కార్డుదారులు 2,765 మంది ఉన్నారని వీరికి ప్రతి నెల 26 నుండి ఒకటో తేదీ లోపు సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గురువారం నాటికి మండలంలో 71.32% రేషన్ సరుకులను పంపిణీ చేయడం పూర్తయ్యిందన్నారు.

## నీటి నిల్వలు లేకుండా చూడండి

**వీరఘట్టం, నవంబర్ 7 ప్రభాతవార్త**



ఇళ్ళ ముందు నీటి నిల్వలు లేకుండా చూడాలని తద్వారా వ్యాధుల్ని నిర్మూలించాలని ఎంపీడీవో బి.వెంకటరమణ పిలుపునిచ్చారు. డ్రై డే సందర్భంగా మండలంలోని వండువ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి నీటి నిల్వ వలన అనేక అనర్ధాలు ఉన్నాయని ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యవంతులని చేశారు. టైర్లు యందు, కొబ్బరిబొండాలు నందు, ఇతర సామాగ్రిలోను నీటిని నిల్వ లేకుండా చర్యలు చేపట్టారు. అలాగే విధులలో ప్రతి రోజు జరుగు చెత్త సేకరణపై అవగాహన కల్పించడం, బహిరంగ మాలవిసర్జన నిర్మూలనపై చర్యలు కొరకు సమీక్షించి ప్రజల ఆరోగ్యాలని కాపాడాలని ఆయన సూచించారు. అలాగే వండువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ ఉండే సమస్యలపై చర్చించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టత్మకం నిర్వహిస్తున్న వాట్సాప్ గవర్నన్స్‌పై ప్రజలలో ప్రతి ఇంటింటికి వెళ్లి వాటిలో ఉండే ఆన్లైన్ సేవల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిగతా కళ్యాణి, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన కలిగి వుండాలి

**కోటబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త:**

చట్టాలపై అవగాహన కలిగి వుండాలని కోటబొమ్మాళి ఫుల్ అడిషనల్ చార్జి సివిల్ జడ్జి ఎం.రోషిణి అన్నారు. కోటబొమ్మాళి కోర్టు నందు ఈ నెల 9న జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా పిల్లలకు 'ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మరియు భారత రాజ్యాంగ ఆదేశిక సూత్రాలు' మీద వ్యాసరచన పోటీలను నిర్వహించి పిల్లలకు బహుమతులను అందించారు. విద్యార్థులలో పోటీతత్వం వుండాలని తెలియజేసారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మరియు భారత రాజ్యాంగ ఆదేశిక సూత్రాలు, విద్యా హక్కు మొదలైన చట్టాలు గురించి వివరించారు. ఈ సదస్సులో కోటబొమ్మాళి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు ఎల్.శ్రీనివాసులు మరియు ఇతర న్యాయవాదులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వరిలో సుడిదోమ మీద రైతులు అప్రమత్తంగా ఉండాలి..

**కంచిలి, నవంబర్ 7 ప్రభాతవార్త:**



బూరగాం, భోగాబెణి పుడాభద్ర గ్రామాలలో వరి పంట పొలాలను మండల వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఇందులో సుడిదోమ ఆశించిన వరి పంట పొలాలలో దోమలు దుబ్బు అడుగు భాగంలో రసాన్ని పీల్చడం వలన పైరు పసుపు నుంచి ఎరుపు రంగుకు మారి సుడులు సుడులుగా ఎండిపోతుంది. దీనికి గల ముఖ్య కారణాల్లో అధికంగా ఉష్ణోగ్రత ఉండటం వలన దోమకు అనుకూలం. దీని నివారణకు గాను రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించవలసిన అవసరం ఉంది. దీనిలో ముఖ్యంగా విత్తనాన్ని సరైన మోతాదు వేసుకోవాలి. ఎక్కువ మోతాదులో నత్రజని ఎరువులు వేయకుండా సరైన మోతాదులోనే వేసుకోవాలి. పొలంలో ప్రతి రెండు మీటర్లకి కాలిబాటలు తీసినట్లయితే గాలి, వెలుతురు తగినంత మొక్కకు అందుతుంది. దోమ నివారణకు మూడు నాలుగు రకాలు పురుగుమందుల్ని విచక్షణా రహితంగా పిచికారి చేయకూడదు. పొలంలో మందు ద్రావణం పిచికారి చేసినప్పుడు పాయలుగా వరి చేనును కొద్దిగా వంచినట్లయితే మొక్క మొదలులో ఎక్కడైతే దోమ ఉంటుందో అక్కడికి మందు ద్రావణం చేరి దోమ నివారించడానికి వీలవుతుంది. అలాగే నీటిని కూడా పొలం నుంచి తీసివేయాలి. ప్రారంభ దశలో ఎసిఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున వరి మొదల్లో తడిచేటట్లు పిచికారి చేయాలి. దోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే రెండు మూడు దఫాలుగా ఒకే మందు కాకుండా మందులు మార్చి పిచికారి చేయాలి. పైమెట్రోజైన్ 120 గ్రాములు 200 లీటర్ల నీటికి కలిపి ఒక ఎకరానికి మందు ద్రావణం తయారు చేసి పిచికారి చేయాలి. డెనిటోఫురాన్ 100 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేసుకోవచ్చు. థయో మిథాగ్జామ్ 40 జిఎం లేదా ట్రిఫ్లుమేజోపైరిం 94 ఎంఎల్ చొప్పున పిచికారీ చేయాలి.



## గోవిందపురంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

**సంతబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలంలోని గోవిందపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం, రెయ్యమ్మా తల్లి సంబరాలలో భాగంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్యం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికులతో మురికి కాలువలు, రహదారులు శుభ్రం చేయించారు. అలాగే కాలువల్లో పేరుకు పోయిన పూడికలు తొలగించి బ్లీచింగ్ చల్లించారు. వీధులలో, కాలువల్లో చెత్త వేయరాదని కార్యదర్శి గ్రామస్తులకు సూచించారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పెద్ద పల్లంకివలసలో కొనసాగించాలి

**సీతంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త:**



సీతంపేట మండలం పెద్ద పల్లంకివలసలో ఉన్న అంగన్వాడీ కేంద్రం అక్కడే నిర్వహించాలని దీనిని వేరే గ్రామానికి తరలించవద్దని గేదెల సుమలత ప్రజా గ్రీవెన్స్‌లో వినతిపత్రం శుక్రవారం ఐటిడిఏ పిఓ సూపర్ స్వప్నల్ జగన్నాథ్‌కు అందజేశారు. సీతంపేట ఎస్ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో ప్రత్యేక గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రజా గ్రీవెన్స్‌లో ఆరు వినతలు వచ్చినట్లు పిఓ తెలిపారు. పులుపుటి గ్రామానికి చెందిన గొర్ల రమేష్ సీతంపేట ఏరియా ఆసుపత్రిలో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని అదేవిధంగా ఒప్పంద ఉపాధ్యాయులుగా పని చేస్తున్న తమను సర్వీస్ ప్రాప్తికి డి గ్రేట్ చేయకుండా తమను యధావిధిగా కొనసాగించాలని సిఆర్టి లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## వందేమాతరం గీతాన్ని భావితరాలకు తెల్పండి

**వీరఘట్టం, నవంబర్ 7 ప్రభాతవార్త:**

వందేమాతరం గీతాన్ని భావితరాలకు తెలియజేయాలని అలాంటప్పుడే దీనికి సార్థకత ఏర్పడుతుందని టిడిపి పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ జామి అనురాధ ప్రతినిధి జామి లక్ష్మీనారాయణ అన్నారు. భారతదేశ జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాల స్మరణోత్సవాన్ని గుర్తుచేస్తూ శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వందేమాతరం గేయాన్ని 1875 నవంబర్ 7న బంకిం చంద్ర ఛటర్జీ రచించారని ఆయన అన్నారు. 1950వ సంవత్సరంలో భారతదేశ జాతీయ గేయంగా స్వీకరించబడిందని ఆయన గుర్తు చేశారు. ఈ గీతం భారత స్వాతంత్ర్యోద్యమంలో ఒక ముఖ్యమైన నినాదంగా మారిందని, అనంతరం భారత జాతీయ గీతంగా స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అందరూ సంయుక్తంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో యువతతో పాటు మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు, కూటమి నాయకులు జంపు శేఖర్, చుక్క శ్రీను, సరిపల్లి అచ్యుతరావు, ఇసాక్ సింహాచలం, వెంకట్రావు, ఆనందరావుతో పాటు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య ఎన్జీరంగా 125 వార్షికోత్సవ వేడుకలు

**ఆమదాలవలస, నవంబర్ 7 ప్రభాతవార్త**



ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 125వ వార్షికోత్సవ వేడుకలు తొగరం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ సిపాన నీలవేణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అనకాపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చారుమతి విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత చదువులతో పాటు మంచి ఉద్యోగాలు వస్తాయని విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. ఇటీవల అగ్రిసెట్‌లో ఏజీలో అగ్రికల్చరల్ బీఎస్సీ సీటు సంపాదించిన జీవన్ కుమార్, ఎస్.లోకేష్ విద్యార్థులకు ఉత్సాహపరిచే విధంగా అభినందిస్తూ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వ్యవసాయ పాలిటెక్నిక్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన



**మెళియాపుట్టి, నవంబర్ 7 ప్రభాతవార్త:**

మండలం భందూపురం, కోసమాల గ్రామాలలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన మరియు ఆత్మ పథకం క్రింద రైతులకు అధిక దిగుబడులు సాధించడానికి మేలైన యాజమాన్య పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. వరిలో వరి రకాలు, కలుపు యాజమాన్యం, సమగ్ర సస్య రక్షణ, నీటి యాజమాన్యం, దోమపోటు నివారణ చర్యలు గురించి వివరించారు. మొక్కజొన్న పంటపై యాజమాన్య పద్దతులు, పెసర, మినుములు గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరులు కేంద్రం ఏడీఏ సిహెచ్.వెంకటరావు, కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలస శాస్త్రవేత డాక్టర్ కిరణ్, ఏఓ దానకర్ణుడు, ఏఈఓ సుమంత్, వీఏఏలు శివకుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## పేదవాడికి అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కూన

**ఆముదాలవలస, నవంబర్ 7 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో తెలుగుదేశం కార్యకర్తలకు అండగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం నియోజవర్గంలో ఏ.పుష్ప కుటుంబానికి ఒక లక్ష 25 వేల రూపాయలు, గుండుపల్లి లక్ష్మీ భవాని కుటుంబానికి మూడు లక్షల 90 వేల రూపాయలు, బొడ్డేపల్లి పట్టాభి కుటుంబానికి 65 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే రవికుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు, వైద్య అవసరాల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకు వలె కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సాయం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి మనకు దొరకడం రాష్ట్ర ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఇంత పెద్ద సహాయం చేసిన ముఖ్యమంత్రికి మరియు ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయండి : గేదల చైతన్య



**ఆముదాలవలస, నవంబర్ 7 ప్రభాతవార్త**

అటవీ శాఖ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారి శుక్రవారం జిల్లాకు రావడంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గేదల చైతన్యను ఆమదాలవలస జనసేన పార్టీ మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి ఘనంగా సన్మానించి, సత్కరించారు. గేదల చైతన్య మాట్లాడుతూ మండలలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మండల పార్టీ నాయకుడు వీరగొట్టపు బాల మురళి మండలంలో ఉన్న పలు సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో మురుపాక రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలియాత్ర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**జలుమూరు, నవంబర్ 7 ప్రభాతవార్త:**



దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో 9వ తేదీ ఆదివారం జరగనున్న బాలియాత్ర మహోత్సవ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల శాఖల అధికారులతో సమన్వయంతో పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశించారు. జిల్లా ఎస్పీ శుక్రవారం పోలీస్ అధికారులు, దేవస్థానం అధికారులు రెవెన్యూ, పంచాయతీరాజ్, అగ్నిమాపక, ఇరిగేషన్, స్థానిక నిర్వాహకులతో కలిసి బాలియాత్ర జరగనున్న ఆలయ పరిసరాల్లో నదీతీరం తీర్థ ఘాట్ ప్రాంతాలను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్న దృష్ట్యా ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తుతో పాటు, సీసీ కెమెరాలు ఏర్పాటుతో సహా పటిష్టమైన బారికేడ్లు, క్యూలైన్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోప్ పార్టీలు, మూవింగ్ పార్టీలు విధుల్లో ఉండాలని, భక్తులు వచ్చి వెళ్లే మార్గాలు వేరువేరుగా ఉండేలా సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు, నరసన్నపేట సీఐ శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మార్వో జె.రామారావు, ఎస్సై అశోక్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తత్ర బలరాం, స్థానిక సర్పంచ్ తమన్నగారి సతీష్, ఈవో టి.ఏడుకొండలు, రెవెన్యూ, ఇతర విభాగాలు అధికారులు, నిర్వాహకులు, ఆలయ అర్చక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వందేమాతరం 150 వసంతాల వేడుకలు

**ఇచ్ఛాపురం, నవంబర్ 7 ప్రభాతవార్త:**

వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వందేమాతరం గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఏఓ సయ్యద్ సల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్ పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ ప్రభాకరరావు, సిబ్బంది పాల్గొన్నారు. బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నవ్యశ్రీ మహంతి ఆధ్వర్యంలో వందేమాతరం 150వ వేడకలు నిర్వహించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ప్రమీల కుమారి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. బలరాంపురం పాఠశాలలో హెచ్ఎం యశోద ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

## భారతీయులను ఉద్యమం వైపు నడిపించడంలో వందేమాతరం కీలక పాత్ర పోషించింది

**కంచిలి, నవంబర్ 7 ప్రభాతవార్త**



భారత స్వాతంత్ర పోరాటంలో వందేమాతర గీతం రణ నినాదంగా మారి దేశభక్తిని జాతీయ భావాన్ని ప్రజలకు పెంపొందించింది. లక్షలాది మంది భారతీయులను ఉద్యమం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషించిందని ఎంఈఓ2 చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయుల సోమేశ్వరరావు పేర్కొన్నారు. వందేమాతరం గీతంకు 150 సంవత్సరంలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ నిబంధనల మేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రతి పాఠశాలలో వందేమాతరం గీతాలాపన చేయవలసి ఉంటుందని ప్రభుత్వం ప్రకటించడంతో బూరగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ గీతాన్ని ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర చటర్జీ 1875 నవంబర్ 7వ తేదీన మొదట సంస్కృతం మరియు కొంత బంగ్లా భాషలో రచించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గీతంలోని మొదటి రెండు పద్యాలను అధికారిక జాతీయ గేయంగా స్వీకరించింది. ఈ పాట ద్వారా బంకించంద్ర చటర్జీ తమ మాతృభూమిని ప్రేమించి గౌరవించమని భారతీయులకు సందేశం ఇచ్చారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తికి సంబంధించి వేషధారణతో పలువురి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రోజారాణి, కాంతారావు, నిరంజన్ ఖడంగా, చలపతి, ఎంవి రమణ, సోమేశ్ గణేష్, కుసరాజు కిరణ్, పుణ్యావతి పాల్గొన్నారు.



## దేపల్లివానిపేటలో 'వందేమాతరం' గేయం ఉత్సావాలు

**సంతబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం, దేపల్లివానిపేట గ్రామ పాఠశాలలో శుక్రవారం వందేమాతరం గేయం ఉత్సవం నిర్వహించారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా విద్యార్థులతో వందేమాతరం గేయం ఆలపించారు. ఊపాధ్యాయులు కొన్న లింగరాజు ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు దేపల్లి కామయ్య, విప్లవ గేయ రచయిత బంకిం చంద్ర ఛటర్జీకి పుష్ప మాలలు సమర్పించారు. యువత నాయకుడు దేపల్లి నాగరాజు, క్రియకీలక కార్యకర్తలు దేపల్లి పాపారావు, శివ, గ్రామ పెద్దలు దేపల్లి తాతయ్య, సురాడ ఆదినారాయణ, ఎరిపిల్లి ఎల్లయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయంకు 150 సంవత్సరాలు

**జలుమూరు, నవంబర్ 7 ప్రభాతవార్త:**



'వందేమాతరం' మొదటగా గేయాలాపన జరిగి 150 సంవత్సరాలు గడిచిన సందర్భముగా మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేటు పాఠశాలలలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహిక వందేమాతర గేయాలపన కేజీబీవీ పాఠశాలలో, జెడ్పీహెచ్ఎస్ లింగాలవలస, శ్రీముఖలింగం, మోడల్ స్కూల్‌లలో నిర్వహించారు.

ఇండియన్ బ్యాంక్
ఇండియన్ బ్యాంక్

నరసన్నపేట బ్రాంచ్
C/o. కామేశ్వరి కాంప్లెక్స్, LIC ఆఫీస్ క్రింద,
కాలేజ్ రోడ్డు ఎదురుగా, నరసన్నపేట, శ్రీకాకుళం-532421.

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ... OCC-TRADE FINANCE-MSE-REPO ... రూ.10,94,350/- ... 10.12.2025 ...

| ఆస్తి యొక్క పూర్తి వివరణ | రిజర్వు ధర | ఇ.ఎమ్.డి (ధరావత్తు) | ఇ-వేలం తేదీ మరియు సమయము | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
| --- | --- | --- | --- | --- |
| ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, ... ఫ్లాట్ నెం.181, 182, ... ఫ్లాట్ నెం.180, ... | రూ. 17.19 లక్షలు | రూ. 1.71 లక్షలు | తేది: 10.12.2025 ... బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- | [illegible] |

ఆస్తి ఐడి నెం.: IDIB3332550252
ఇ-వేలంలో పాల్గొనడానికి ... 09.12.2025 ...
... https://baanknet.com ... support.baanknet@psballiance.com ...
తేది: 06.11.2025, ప్రదేశం: నరసన్నపేట
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్